ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తిరుపతి fb.com/vaartha

PUBLISHED FROM TIRUPATHI, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 203, పేజీలు : 10+4 వెల : 6.50

## నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే కాంగ్రెస్ చీఫ్ ఎన్నిక

5లో

## హిమాచల్ కాంగ్రెస్ కమిటీకి ఆనంద్ శర్మ గుడ్‌బై

# ప్రజారోగ్య వ్యవస్థ పటిష్టం

● గ్రామాల్లో మంచినీటి పంపిణీ వ్యవస్థ సక్రమంగా ఉండాలి ● గ్రామీణ పారిశుధ్య వ్యవస్థపై పూర్తి దృష్టి పెట్టాలి ● జలకళ కింద రెండు లక్షల బోర్లు ఏర్పాటు కార్యక్రమం ముమ్మరం ● పల్లెవెలుగు కార్యక్రమం కింద నాలుగు లక్షల ఎల్ఇడి బల్బులు గ్రామాల్లో ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,ఆగస్టు21ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామాల్లో విద్య, వైద్యవ్యవస్థల్లో పరిపూర్ణ సంస్కరణలతో పాటుగా నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రజల ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చే దిశలో ఈ కార్యచరణను అమలు చేస్తోంది. గ్రామాల్లో సచివాలయ కేంద్రాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఇప్పటికే అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ క్రమంలో అమలు ఉన్న రైతుభరోసా, బహుళ ప్రయోజన కేంద్రాలతో పాటుగా, వివిధ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు అనుసంధానంచేస్తూ విలేజీ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తూ, కుటుంబ వైద్య వ్యవస్థకు శ్రీకారం చుట్టనున్నది. సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి అధికారులకు గ్రామీణాభివృద్ధిపై సిఎం జగన్ అధికారులకు అనేక కీలకాదేశాలు జారీ చేసారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలులో పూర్తి పారదర్శకత ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పల్లెలు పట్టణాలకు దీటుగా ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో మనం రూపొందించిన ప్రతి కార్యక్రమం ఒక నిర్దిష్టప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. గ్రామాలకు ఆధునీక వైద్యం, విద్య, సాంకేతిక పరిజ్ఞానంతోపాటు వృతివిద్యలను నమ్ముకున్నవారికి అండగా నిలుస్తున్నామన్నారు. మన పల్లెల్లో నిత్యనూతనత్వాన్ని నింపుతున్నామన్నారు. వ్యవసాయం, ఉద్యాన పంటలు, ఆక్వాసాగు, పాడి పరిశ్రమను అభివృద్ధి చేద్దామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలోను అధికారుల సమర్ధత, దక్షత కన్పించే దిశలో పనులు జరగాలన్నారు. ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్థగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు. ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు వేసామన్నారు.

ప్రతి గ్రామంలోను రైతులకు దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు. రైతులందరికి శాశ్వతంగా ఆర్డీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు, సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గర నుంచి పురుగు మందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. అందుకు అనుగుణంగా రైతుభరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ≫2



ఆదివారం తెలంగాణలోని మునుగోడులో జరిగిన సమరభేరి సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## తెలంగాణలో బిజెపి సర్కార్ ఖాయం

### మునుగోడు సమరభేరి సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

### కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా మారిన కాళేశ్వరం

### తెలంగాణ ప్రజల్లో విశ్వాసం నింపడమే లక్ష్యం

**నల్లగొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటిఎంగా మారిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా అన్నారు. ఆదివారం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంను కెసిఆర్ ఎంఐఎంకు భయపడి ఉత్సవాలు నిర్వహించడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి తీరుతామన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3వేలు అందుతుందా అని సభలో నిరుద్యోగులను అడిగారు. తెలంగాణలో జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తానన్నారు. నల్లగొండజిల్లాకు అయిందా అనిప్రశ్నించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తున్న కెసిఆర్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే బాత్‌రూంల స్కీం కూడా అందించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తాం, కెసిఆర్ వాగ్ధానాలను తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. కెసిఆర్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. తెలంగాణ ఏర్పడితే దళిత ≫2

## ◉ అవినీతిలో పోటీపడుతున్న తెలంగాణ, ఎపి రాష్ట్రాలు

### యువతను సిఎం జగన్ అన్ని విధాలుగా మోసం చేసారు

### చంద్రబాబుకు, జగన్‌కు తేడా లేదు: కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని విధాలుగా మోసం చేసారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. జాతీయ స్థాయిలో అత్యంత అవినీతి రాష్ట్రాల్లో తెలంగాణ రెండవ స్థానంలో, ఆంధ్రా నాలుగవ స్థానంలో ఉన్నాయన్నారు. జగన్, కెసిఆర్‌లు అవినీతిలో నెంబర్‌వన్ స్థానం కోసం పోటీ పడుతున్నారన్నారు. జగన్‌కు గట్టిగా బుద్ధి చెప్పడానికి ఎపి యువత సిద్ధంగా ఉందని ఆరోపించారు. విజయవాడ నగరంలో ఆదివారం ఠాకూర్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో అత్యంత అవినీతి రాష్ట్రాల్లో తెలంగాణా రెండవ స్థానంలో, ఆంధ్రా నాలుగవ స్థానంలో ఉన్నాయన్నారు. జగన్, కెసిఆర్‌లు అవినీతిలో నెంబర్‌వన్ స్థానం కోసం పోటీ పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉద్యోగాలు ఇస్తానని చంద్రబాబు యువతను మోసగించారన్నారు. ఆయన చేసిన ద్రోహంతో జగన్‌ను నమ్మి యువత ఓట్లు వేసారన్నారు. అయితే జగన్‌కుడా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసారన్నారు, మా జాబు ఏదీ అంటూ గతంలో చంద్రబాబును నిలదీసిన యువత, ఇప్పుడు సిఎంజగన్‌ను కుడా అదే విషయంపై ప్రశ్నిస్తోందన్నారు. చంద్రబాబుకు, జగన్‌కు తేడా లేదని యువత గుర్తించిందన్నారు. యువత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ మాత్రమే న్యాయం చేస్తోందని నమ్ముతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు విసిగి పారిశ్రామిక వేత్తలు ఎవ్వరు ఎపిలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కుడా తరలిపోయేలా జగన్ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. మూడేళ్ల అధికార వైకాంగ్రెస్ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి జగన్ చెప్పాలన్నారు. ఎపిలో మద్యం, ఇసుక, ల్యాండ్ మాఫియాలు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయన్నారు. ఎపిలో అధికారంలోకి రాబోయేది భారతీయ జనతాపార్టీ ప్రభుత్వమేనన్నారు. అధికారంలోకి వచ్చిన ≫2

## ప్రధానితో నేడు సిఎం జగన్ భేటీ

### పెండింగ్ అంశాలపై చర్చలు

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 22వ తేది ఉదయం ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ కానున్నారు. ఆ మేరకు సిఎంవో కార్యాలయ వర్గాలు సమాచారాన్ని వెల్లడించాయి. ఇందుకోసం సీఎం జగన్ ఆది వారం సాయంత్రం 7గంటల ప్రాంతంలో విజయవాడ విమానాశ్రయంనుంచి ఢిల్లీ వెళ్లారు. అక్కకి ఆయన రాత్రి 9.15గంటల ప్రాంతానికి చేరుకుంటారు. అటు నుంచి రాత్రికి ఢిల్లీలోని జనపథ్‌లోని నివాసంలో బస చేస్తారు. ఆదివారం ఉదయం 10.15గంటలకు ప్రధాని మోడీతో సిఎం జగన్మోహనరెడ్డి సమావేశమవుతారు. రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారంపై ఆయన ప్రధాని మోడీతో చర్చించనున్నారు. పోలవరం ప్రాజెక్టుకు చెల్లించాల్సిన రీఎంబర్సుమెంట్ నిధులు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీపై ప్రధానిమోడీతో సిఎం జగన్ చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు, దిశ చట్టానికి చట్టబద్ధత. పాలనా వికేంద్రీకరణలో భాగంగా హైకోర్టు కర్నూలుకు తరలింపు అంశాన్ని ప్రధాని మోడీతో ప్రస్తావిస్తారంటున్నారు. ప్రధాని మోడీతో బేటీఅనంతరం ఉపరాష్టపతులను కలుసుకునే అవకాశం ఉందంటున్నారు.

## మూడు రాజధానులపై ముందుకు!

### విజయసాయి ప్రైవేటు బిల్లుకు కేంద్రం సానుకూలం!




**ప్రభాతవార్త, న్యూఢిల్లీ:** రాజధానుల ఏర్పాటుపై ఆయా రాష్ట్రాలకే అధికారం ఉండాలన్న వైయస్సార్సీ విధానానికి కేంద్రం మద్దతు తెలపనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆదిశగా బిజెపి అధిష్టానం ఆలోచనలు చేస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర పరిధిలో రాజధానుల ఏర్పాటుపై ఆ రాష్ట్ర అసెంబ్లీకి స్పష్టమైన అధికారం ఉండేలా రాజ్యాంగ సవరణ కోరుతూ మొన్నటి పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో వైయస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజ్యసభలో ప్రైవేటు మెంబరు బిల్లును ప్రవేశపెట్టారు. రాజధానుల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చట్టబద్ధంగా తిరుగులేని అధికారం ఉందన్న పార్టీ విధానాన్ని విజయసాయిరెడ్డి పెద్దల సభలో స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్టికల్ 3కు రాజ్యాంగ సవరణ చేసి 3ఏను చేర్చాలని ఆ బిల్లులో ఆయన డిమాండ్ చేశారు.

ఈ బిల్లుపై పార్లమెంటు వచ్చే శీతాకాల సమావేశంలో చర్చలకు రానున్నట్టు తెలిసింది. దీనిపై కేంద్రం కూడా పూర్తి సానుకూలంగా ఉందంటూ జాతీయ మీడియా పేర్కొంది. ప్రైవేట్ బిల్లుకు బదులుగా అధికార పార్టీనే ఆర్టికల్ 3వ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని యోచి ≫2

## బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్

2లో



### కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 60.67 కోట్లు |
| మరణాలు-64.71 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 11,539 |
| మరణాలు - 43 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 252 |
| మృతులు -0 |

## దేశం, రాష్ట్రంలో మరో ప్రత్యామ్నాయం అవసరం

### సీమ ప్రజల్లో చైతన్యం రావాలి

### ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వం: పవన్



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేశంలో అలాగే మన రాష్ట్రంలో మూడవ ప్రత్యామ్నాయ పార్టీ రావాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక 150 బైపాస్ రోడ్డులోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్‌లో జనసేన ఆధ్వర్యంలో ప్రజలకు భరోసా కల్పించడానికి ప్రారంభించిన 'జనవాణి' 4వవిడత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి, తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో జనసేనాని పవన్‌కు అందచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల వద్దకు వెళ్లి ఆ సమస్యలను పరిష్కరించడానికే తాము 'జనవాణి' కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. పబ్లిక్ పాలసీలను ఎలా డిసైడ్ చేయాలి, సమస్యలకు పరిష్కార ≫2

## ఆరోగ్యశ్రీ పరిధిలో 'మిస్-సి'

**విజయవాడ, ఆగస్టు21, ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్న పిల్లల్లో ఎదురవుతున్న మిస్-సి (మల్టీ సిష్టం ఇన్‌ఫ్లమేటరీ సింద్రోమ్ ఇన్ చిల్డ్రన్) జబ్బును కూడా ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులన్నింటికి ఇప్పటికే సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సదుపాయాన్ని గురించి అన్ని స్థాయిల ఆరోగ్య సిబ్బంది. వైద్యాధికారులు ప్రజలు అవగాహన కలిగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వైద్యాధికారులు తెలిపిన సమాచారాన్ని అనుసరించి పీడియాట్రిక్ కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సూచనల మేరకు పేదలు, మధ్యతరగతి వర్గాలపై భారం పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. మిస్-సిలో నాలుగు రకాల జబ్బు లక్షణాలు కల్పిస్తాయన్నారు. ఈ రకమైన లక్షణాలతో వచ్చే మిస్-సి వ్యాధిగ్రస్తులందరిని ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చినట్లు వివరించారు. కోవిడ్ సమయంలో వచ్చే వ్యాధి. ఇది 18 ఏళ్ల లోపు వారికి ఎక్కువగా వస్తుందన్నారు.

### పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తున్న రుగ్మత

దీని లక్షణాలు ఇలా ఉంటాయని చెప్పారు. 24 గంటల పాటు, అంతకంటే ఎక్కువ సమయం బాగా జ్వరం రావడం చిన్నారుల్లో వాంతుల లక్షణాలు ఎక్కువగా ఉండటం. వాంతులతో పాటు కొంతమందిలో విరేచనాలు రావడం విపరీతమైన కడుపునొప్పి చర్మం మీద దద్దుర్లు వంటివి రావడంతో పాటు అలసట ఉండడం సాధారణంగా కంటే శ్వాస ఎక్కువగా తీసుకోవడం.. లేదా ఒక్కోసారి అందుకు తీవ్ర ఇబ్బందులు తలెత్తడం కళ్లు ఎర్రగా మారి, తలనొప్పి ఉంటుంది. పెదాలతో పాటు నాలుక కూడా ఎర్రగా మారి, కొద్దిగా వాపు వస్తుంది. శరీరం, పెదాలు, గోళ్లు నీలి రంగులోకి మారవచ్చు. మిస్-సిలో నాలుగు రకాల జబ్బులుంటాయి. వీటన్నింటిని ఇందులో చేర్చారు. మిస్-సి విత్ షాక్, లేదా వితవుట్ రెస్పరేటరి (సినియర్) రూ.77,533తో పాటు ఎన్ఐవి/వెంటిలేటర్‌కు అదనంగా రూ.25వేలు, దీంతోపాటు ఇమ్యునోగ్లోబులిన్ మందులకు అదనంగా ఉంటుంది.

ఐదు రోజులు ఐసియు, ఐదు రోజులు నాన్ ఐసియులో ఉండాలి. మిస్-సి వితవుట్ సాక్ (మోడరేట్) దీనికి రూ.42,233లు (మందులతో కలిపి). ఐదు రోజులు ఐసియు, ఐదు రోజులు నాన్ ఐసియులో ఉండాలి. మిస్-సి కవాసాకి లేదా సీనియర్ రూ.62,533లు (మందులతో కలిపి). ఐదు రోజులు ఐసియు, ఐదు రోజులు నాన్ క్రిటికల్ వార్డులో ఉండాలి. ఫిబ్రిల్ ఇన్‌ఫ్లమేటరీ సింద్రోమ్ (మైల్డ్) దీనికి రూ.42183గా నిర్ణయించారు. ఒక రోజు ఐసియులో ఏడు రోజులు నాస్ ఐసియులో ఉండాలి. అదనంగా ఐవి-ఐజి డ్రగ్స్ అవసరమైతే ప్రతి ఐదు గ్రాముల వయెల్‌కు రూ.8వేలు, 10 గ్రాముల వయెల్‌కు రూ.13,500 చెల్లిస్తారు ఇది చిన్నారి శరీర బరువును బట్టి ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన వయెల్ ఫొటోలు, బిల్లులు, బ్యాచ్ నెంబర్లు ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే కేస్‌షీట్‌ను చూపించాల్సి ఉంటుంది. అలా గరిష్టంగా 5రోజులకు రూ.25వేల వరకు చెల్లిస్తారు.

## క్రమంగా తగ్గుతున్న కరోనా కేసులు

2లో



ఆదివారం మునుగోడులో అమిత్‌షా సభకు హాజరైన అసంఖ్యాక జనం

# బిజెపి సర్కార్ ఖాయం

>>ముఖ్యమంత్రిని చేస్తానన్న కెసిఆర్ చేయకుండా తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నాడని, మళ్లీ ఎన్నికలు జరిగితే కెసిఆర్ స్థానంలో కెటిఆర్ వస్తాడు కాని తెలంగాణలో దళిత సిఎం కాలేదని పేర్కొన్నారు. హుజూరాబాద్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ ఓడించేందుకు దళితబంధు పేరుతో ప్రతి ఇంటికి 10లక్షలు ఇస్తానన్ని చెప్పాడు. ప్రజలకు అందుతున్నాయా అని అడిగారు. సిఎం మాటలను తెలంగాణ ప్రజలు నమ్మవద్దు అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్ని చెప్పి దళితులను మోసం చేశారన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తానని 8సంవత్సరాలు గడిచిన ఇంత వరకు యువతకు ఉపాధి కల్పించలేదు కాని కెసిఆర్ కుటుంబానికి ఉపాధి కలిగిందని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులను దగా చేస్తూ మోసం, మాయమాటలతో మోడిపై నిందలు వేయడం సబబు కాదన్నారు. మోడీ రైతులకు అమలు చేస్తున్న విధానాలను తెలంగాణలో అమలు పర్చకుండా, రైతులను దగా చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కేంద్రంపై నెట్టుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వీరికి మళ్లీ అధికారం ఇస్తే ప్రజలు నష్టపోతారు, బిజెపిని ఆదరించడి అభివృద్ధి చేస్తామన్నారు. దేశంలోనే తెలంగాణ పెట్రోల్ ధరలు అధికంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వానికి పెట్రోల్ తగ్గించమని రెండుసార్లు చెప్పిన కూడా తగ్గించలేదన్నారు. తెలంగాణలో అభివృద్ధి విషయంలో అభివృద్ధికి నోచుకుని పనులను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మోడీజీ ప్రజలు మరవద్దు, మరల అధికారంలోకి తీసుకవద్దాం. మీరందరూ రాజగోపాల్‌రెడ్డికి సహకరించాలన్నారు. తెలంగాణలో బిజెపిని బలోపేత చేయాలన్నారు. తెలంగాణలో కమలం వికసించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాతో పిడికిలి భిగించి నాతో కలిసి రాండి అన్నారు.

# ముందుకు!

>> స్తున్నట్టు రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోందని జాతీయ మీడియా పేర్కొంది. అంతేకాదు ప్రైవేటు బిల్లును ఉపసంహరించుకోవాలని విజయసాయిరెడ్డికి బిజెపి అధిష్టానం సూచించనున్నట్టు తెలిసింది. ఈ మధ్యకాలంలో జనతాదళ్ యునైటెడ్ లాంటి పార్టీ ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లడంతో బిజెపి బలం రాజ్యసభలో 108కి తగ్గింది. పెద్దల సభలో ప్రతిపక్షాలకు 129 మంది సభ్యులున్నారు. రాజ్యసభలో బిల్లులు ఆమోదం పొందాలంటే అధికారపార్టీకి మరో 79 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది.

# ప్రజారోగ్య వ్యవస్థ పటిష్టం

>> ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందు బాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.
ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. గ్రామీణ పారిశుధ్య వ్యవస్థను మెరుగుపర్చడం ద్వారా ప్రజారోగ్యం బాగుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత కూడిన పరిసరాలుండాలన్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో రహదారి వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. జలకళ కింద రెండు లక్షల బోర్లు, పల్లెవెలుగు కార్యక్రమం కింద నాలుగు లక్షల ఎల్ఈడీ బల్బులు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లీన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారుగ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థలో జల్‌జీవన్ మిషన్ (జెజెఎం) ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో కుడా మంచినీటి వసతి ముఖ్యం కావాలన్నారు. నీటి వనరు(సోర్సు),సరఫరా రెండు ముఖ్యమన్నారు. అందువలన నీటి వనరు,నిల్వ సరఫరా మూడింటిపైన దృష్టిపెట్టి పనిచేయాలన్నారు. జగనన్న కాలనీల్లో జల్‌జీవన్‌మిషన్‌కు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు, ప్రతి గ్రామంలో ట్యాంకులను ఎప్పటికప్పుడు పీరియాడికల్‌గా శుభ్రం చేయాలన్నారు. ఏటా వేసవికి ముందు అన్ని పక్కాగా ప్లాన్ చేసుకోవాలన్నారు. వీధిదీపాలుగా ఎల్ఈడీ బల్బులను వాడటం వలన ఏటా దాదాపు రూ.160కోట్లు మేర ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి వ్యవస్థ గతంలో అధ్వాన్నంగా ఉందన్నారు. ఈ వ్యవస్థను మెరుగు పర్చుకోవాలన్నారు.
30 ఏళ్ళగా 30వేల కిలో మీటర్లు మాత్రమే బీటీ రోడ్డు మాత్రమే ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఎపి రూరల్ రోడ్ కనెక్టివిటీ (ఏపీఆర్‌ఆర్‌పీ) కింద 10వేల కిలో మీటర్లు రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. 44119 అంగన్‌వాడీల్లో నాడు, నేడు కింద అభివృద్ధి నిర్మాణాలను చేపట్టాలన్నారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పనులు ఏకకాలంలో ప్రారంభించాలన్నారు. పీపీ-1 పిల్లలకు 4,17,508 పుస్తకాలు, అదే విధంగా పీపీ-2 పిల్లలకు 4.17,508 పుస్తకాలు ప్రభుత్వం అందిస్తోందన్నారు.
వైఎస్సాఆర్ జలకళ పథకం భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల బోర్లు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

# బిజెపిలో చేరిన రాజగోపాల్

**నల్లగొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఆదివారం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి ఆధ్వర్యంలో అమీత్‌షా ఆధ్వర్యంలో చేరారు. అమీత్‌షా బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నన్ను కొనే శక్తి ఇంకా పుట్టలేదని, నేను అమ్ముడుపోయే వ్యక్తిని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ఏ తప్పు చేయలేదు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవం కోసం రాజీనామా చేశాను తప్పా అమ్ముడు పోలేదన్నారు. నా ప్రాణం పోయిన మునుగోడు ప్రజల తలదించుకునే పని చేయను అన్నారు. అవినీతిపరుల తెలంగాణను రక్షిస్తానన్నారు. కెసిఆర్ కుటుంబపాలనకు వ్యతిరేకంగా మున్ముందు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ ఆత్మగౌరవం కోసమే పోటీ చేస్తాన్నారు. తెలంగాణలో కెసిఆర్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అంతమొందించాలన్నారు. మునుగోడు అభివృద్ధి నిధుల కొరకు ఎన్నోసార్లు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కొరకు వెళ్లితే ఏనాడు కలువలేదన్నారు. తనను నమ్ముకున్న ప్రజల కోసం రాజీనామా చేశాను. తన రాజీనామాతో ఫాంహౌస్‌లో పడుకున్న కెసిఆర్ మునుగోడుకు కదిలివచ్చాడన్నారు.
మునుగోడు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో జరిగే మలిదశ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ ధర్మయుద్ధంలో గెలుద్దాం, ఈ నియంత పాలనకు బుద్ధి చెప్పాలని కొనియాడారు. తెలంగాణలో అభివృద్ధి పేరు ప్రకటించే దమ్ము కెసిఆర్‌కు లేదన్నారు. మునుగోడు నుండే కెసిఆర్ పతనానికి బీజం పడిందని పేర్కొన్నారు.

## తెలంగాణలో కొత్తగా 252 కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు21:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 252కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,31,874పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



ఆదివారం మంగళగిరిలో నిర్మించిన శివుని విగ్రహాన్ని ప్రారంభిస్తున్న బండారు దత్తాత్రేయ

## మహిళలపై అత్యాచారాలు చేసేవారిని
# కఠినంగా శిక్షించాలి
## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**మంగళగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** మహిళలపై అత్యాచారాలు చేసేవారిని కఠినాతి కఠినంగా శిక్షించాలని తాను ప్రభుత్వాలను కోరుకుంటున్నట్లు హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. నగరంలోని శివాలయం వద్ద నిర్మించిన భారీ శివుని విగ్రహాన్ని ఆదివారం ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలను చిన్నచూపు చూస్తున్నారని మహిళలను గౌరవిస్తే ఆ దేశ కీర్తి పెరుగుతుందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో మహిళలు సత్తా చాటటం సంతోషించదగ్గ విషయం అన్నారు. మహిళలపై దాడులు అత్యాచారాలను నియంత్రించేందుకు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు అవలంభించాలన్నారు. ఆడపిల్లలను ఉన్నత చదువులు చదవించి కలెక్టర్ ఎస్పీలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇల్లు, బడి, గుడి పవిత్రంగా ఉంటే జీవితాలు బాగుంటాయని పేర్కొన్నారు.
మంగళగిరి చేనేత వస్త్రాలకు దేశంలోనే ఎంతో ప్రఖ్యాతి ఉందని బండారు దత్తాత్రేయ అన్నారు. తాను చేనేత వస్త్రాలను కొనుగోలు చేశానని వాటినే ఎక్కువగా వినియోగిస్తానని అన్నారు. చేనేత రంగం ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మంగళగిరిలోని చేనేత రంగాభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి హర్యానా రాష్ట్రం తరుపున నిధులు కేటాయించేలా చొరవ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

# క్రమంగా తగ్గుతున్న కరోనా కేసులు
## తాజాగా 11,539 కేసులు మాత్రమే
## 24 గంటల్లో వైరస్‌తో 43 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** దేశంలో కరోనా కొత్తకేసులు రోజురోజుకూ తగ్గుతున్నాయి. మరోపక్క రికవరీలుపెరుగుతుండటం ఊరటనిచ్చే అంశం. గడచిన 24 గంటల్లో 11,539 మందికి కరోనాసోకి 43 మంది చనిపోయారు. రికవరీలు అయితే కొత్తకేసులకంటే ఎక్కువ నమోదయ్యాయి. గత 24 గంటల్లో 12,783 మంది రికవరీ అయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. క్రియాశీల కేసుల్లో కూడా 1287 మంది వరకూ తగ్గారు. దీనితో ప్రస్తుతం దేశవ్యాప్తంగా 4,43,39,429 మందికి కరోనాసోకి 5,27,332 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.23శాతం మాత్రమే ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీ రేటు 98.59శాతంగా ఉంటే మరణాల రేటు 1.19శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 3.75శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 3.88 శాతంగా ఉంది. ఇక దేశంలో మహారాష్ట్రలో 1855 మందికికరోనాసోకి ఇద్దరుచని పోగా కేరళలో 1057 మందికిసోకి తొమ్మిది మంది చనిపోయారు .కర్ణాటకలో 1713 మందికిసోకి నలుగురు మృతిచెందినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖలు వెల్లడించాయి. ఢిల్లీలో 1109మందికి సోకి తొమ్మిది మంది చనిపోయారు. రాజస్థాన్‌లో 561 మందికిసోకి ముగ్గురుచనిపోగా హర్యానాలో 719 మందికిసోకింది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లోను కరోనా కొత్తకేసులు వందనుంచి ఐదు వందలలోపే నమోదయ్యాయి. ఇక దేశవ్యాప్తంగా 209.70 కోట్లకరోనా టీకాలు వేసినట్లు తేలింది. దేశం మొత్తంగా 88.25 కోట్లమందికిపరీక్షలునిర్వహిం చారు. దేశంలో మొత్తంగాచూస్తే దేశరాజధాని ఢిల్లీతోపాటు మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక రాష్ట్రాలపైనే ఇపుడు కేంద్ర ఆరోగ్యశాఖ ఎక్కువ ఫోకస్‌పెట్టింది.

# అవసరం

>> మెలా చేయాలి, అసలు ఏ సమస్యలు ఉన్నాయి అన్న విషయంపై అధ్యయనం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రోడ్లు, టిడ్కో ఇళ్ల సమస్యలు, ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యలు, వైసిపి దౌర్జన్యాలు, కబ్జాలు, మైనింగ్ దోపిడీ, శేషాచల అడవుల నిలువు దోపిడీ, దేవాలయాల నిధులను పక్కదారి మళ్లించడం లాంటి సమస్యలు ఈ వైఎస్సార్సీ పాలనలో కనిపించాయన్నారు. రాయలసీమ ప్రజల్లో మార్పు, చైతన్యం రావాలన్నారు. కోస్తా జిల్లాల్లో దళితులకు ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా బయటకు వచ్చి చెప్పుకుంటారు. కానీ రాయలసీమలో దళితుల గొంతు నొక్కేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది యువతకు ఎందుకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. ఇక్కడికి ఎందుకు ఈ ప్రభుత్వం పరిశ్రమలను తీసుకు రావడం లేదని ప్రశ్నించారు. రాయలసీమ వెనుకబాటుకు కారణం..రాయలసీమ నుండి ప్రాతినిధ్యం వహించిన నేతలే అని దుయ్యబట్టారు. రైతులు భారీగా నష్ట పోతున్నారని, కనీసం చెరువులు పూడిక తీయడంకూడా చేయలేదని, రైతులకు పొలాలకు నీరందివ్వని ఈ ప్రభుత్వానిది చేతగానితనం కాదా అని నిలదీ శారు. నెల్లూరు జిల్లాలోని ఓ రైతు గ్రామ పంచాయితీ నిధులు స్వాహా చేశారని అడిగిన పాపానికి అతని తోటలోని 95 మామిడి చెట్లను తెగనకడంతో పాటు 9 బోర్లను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. దళితులకు వైఎస్సార్సీ నేతల ద్వారా అన్యాయం జరిగి వారు ఎదురు తిరిగితే..వారిపైనే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తాను కులాల మధ్య చిచ్చు పెట్టడానికి రాలేదన్నారు. పదవీ వ్యామోహంతో, అధికార దాహంతో కొందరు నేతలు కులాలను వాడుకోవడం సిగ్గుచేటన్నారు. కులాల వైషమ్యం, మనుషుల్లో ఆలోచనా ధోరణి రెండూ మారాలన్నారు. ఈ ప్రభుత్వంలో ముస్లింల మసీదులను, స్మశాన స్థలాలను సైతం కబ్జా చేయడం చూస్తుంటే బాధేస్తుందన్నారు. తనకు తెలిసి రాయలసీమఅంటే చదువుల తల్లికి నిలయమని, అత్యధిక శాతం గ్రంథాలయాలు రాయలసీమలోనే ఉన్నాయన్నారు. పద్యం పాడాల్సిన సీమలో మద్యాన్ని ఏరులైపారిస్తున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అన్నమయ్య, కృష్ణశాస్త్రి, కట్టమంచి రామలింగారెడ్డి, తరిమెల నాగిరెడ్డి లాంటి మహానుభావులు పుట్టిన గడ్డ రాయలసీమ అని అన్నారు. భయపడితే మార్పు రాదన్నారు. తాము టిడిపికి తమ పార్టీని గంపగుత్తగా అమ్మేశామని వైఎస్సార్సీ ఆరోపిస్తోంది. తాము టిడిపి, వైఎస్సార్సీలకు కొమ్ము కాయమని వైఎస్సార్సీ నేతల వ్యాఖ్యలను ఖండించారు. తమ జనసైనికులను గౌరవించే పార్టీతో తాను కలిసి ముందుకు వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఆధిపత్య ధోరణి వైఎస్సార్సీ విడనాడా లని సూచించారు. ఒక్కసారి అధికారమిచ్చిన పాపానికి నరకం అనుభవిస్తున్నామని రాష్ట్ర ప్రజలకు హితవు పలికారు.

# తెలంగాణ, ఎపి రాష్ట్రాలు

>>తరువాత తమ పార్టీ ప్రభుత్వం ఈ మాఫియా ఆటలు కట్టిస్తోందన్నారు. లిక్కర్ మాఫియాతో ఎపి ప్రభుత్వానికి లింక్ ఉందన్నారు. అన్ని విషయాలు త్వరలో బయట పెడతామన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నాయన్నారు .దీని వలన యువత ఆరోగ్యం పాడవుతొందన్నారు. గంజాయి ముఠాలను అరెస్ట్ చేయాలన్నారు. ఎపిలో నీటి కుళాయిల కోసం కేంద్రం రూ.4500లు కోట్లు ఇస్తే, జగన్ ఆ నిధులను మళ్లించారన్నారు. కేవలం రూ.4కోట్లు మాత్రమే వ్యయం చేసారన్నారు. చంద్రబాబు,జగన్ ఇద్దరు రాయలసీమ ప్రాంతానికే చెందినవారే అయినప్పటికి,ఆ ప్రాంతం నుంచి ఇప్పటికి ప్రజలు ఉపాధి కోసం వలస పోతున్నారన్నారు. ఎపికి మూడు ఇండస్ట్రియల్ కారిడార్‌లను ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని భారతీయ జనతపార్టీ నేతలు,కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. ఏపీకి ప్రధాని నరేంద్రమోడీ 21లక్షల ఇళ్లను కేటాయించారన్నారు. సిఎం జగన్ ఇంత వరకు వాటిని పేదలకు అప్పగించలేదన్నారు. కడపలోనే ప్రజల సమస్యలను జగన్ పట్టించుకోవడం లేదన్నారు. అటువంటప్పుడు ఇతర ప్రాంతాల సమస్యలను ఎలా పట్టించుకుంటారన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారన్నారు. ఒక్క రాజధాని అమరావతి అభివృద్ధికే డబ్బు లేనప్పుడు మూడు రాజధానులను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. పెట్రోల్‌పై పన్నుల భారాన్ని కుడా జగన్ తగ్గించలేదన్నారు. జగన్‌కు జీఎస్టీ కంటే జెఎస్టీ (జగన్‌ట్యాక్స్)పైనే ఎక్కువ ఆసక్తి ఉందన్నారు. మోడీ పథకాలకు జగన్ ఆయన స్టిక్కరు వేయించుకుని రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఎపి బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ ఎపిలో జగన్‌ను గద్దె దించే దమ్ము బిజెపికి ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎపి అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిపై ప్రభుత్వంతో చర్చకు బిజెపి సిద్ధమన్నారు. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తన పర్యటనల్లో భాగంగా ఇంద్రకిలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వారం - వర్జ్యం

**22-8-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
ఏకాదశి తె.5-21; మృగశిర తె.5-40
వర్జ్యం సా.5-57 ల 7-43
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సంతానాభివృద్ధి బాగుంటుంది.
**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. బ్యాంకు రుణాలు మంజూరు.
**మిథునం:** దంపతుల మధ్య మనస్పర్థలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.
**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది.
**సింహం:** అనుకోని సంఘటనలు జరిగినా ఆత్మస్థైర్యంతో ఎదుర్కొంటారు.
**కన్య:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. వ్యాపారులకు సామాన్యం ఉంటుంది.
**తుల:** దేవాలయాలు సందర్శిస్తారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.
**వృశ్చికం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. నూతన వాహన యోగం.
**ధనుస్సు:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.
**మకరం:** స్వగృహ రుణాలు తీరుస్తారు. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.
**కుంభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. స్థిరాస్తి లభిస్తుంది.
**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:21/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 932567
2nd Prize Rs.7000/- 52093
3rd Prize Rs.3500/-
09462 15956 18127 19223 35420
37491 52909 75791 85245 85697
4th Prize Rs.200/-
0881 0979 1553 2768 2804 5176 6224
8117 8126 9344
5th Prize Rs.100/-
0059 0229 0543 0660 0862 2525 2813
4075 6084 9705
6th Prize Rs.50/-
0136 1695 3171 4648 5819 7703 9040
0240 1771 3487 4735 6002 7776 9046
0267 2066 3544 4926 6314 7806 9130
0611 2271 3600 4976 6575 7963 9185
0624 2292 3861 4998 6581 8078 9260
0629 2543 3863 5264 6614 8147 9266
0664 2652 4029 5306 6916 8185 9435
0844 2669 4077 5316 6979 8196 9475
1106 2704 4102 5327 6986 8436 9556
1340 2731 4240 5434 7038 8674 9854
1399 2760 4256 5466 7097 8740
1501 3084 4414 5615 7134 8779
1609 3089 4439 5706 7272 8947
1649 3111 4485 5731 7446 8958
1674 3115 4510 5793 7487 9027

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 349409
2nd Prize Rs.7000/- 55557
3rd Prize Rs.3500/-
00446 13467 14438 21131 32878
44549 59996 67043 69933 71537
4th Prize Rs.200/-
0752 1844 2242 2449 3752 3793 3967
5030 8624 9549
5th Prize Rs.100/-
0160 1586 2139 2205 2734 3693 4280
6233 8721 9858
6th Prize Rs.50/-
0150 1770 2912 4071 5242 6737 8745
0709 1774 2953 4092 5360 6788 9181
0800 1817 2960 4120 5392 7114 9396
0955 1897 2993 4182 5414 7127 9408
1064 1934 3022 4390 5453 7198 9478
1106 1968 3068 4535 5480 7313 9610
1141 2215 3084 4543 5498 7486 9660
1147 2244 3118 4552 5595 7497 9705
1296 2341 3349 4636 5935 7563 9792
1322 2408 3444 4739 6040 7632 9935
1476 2639 3516 4766 6248 7742
1546 2657 3599 4988 6351 7750
1665 2745 3781 5053 6527 7959
1740 2804 3973 5077 6643 8010
1768 2859 4020 5123 6729 8324

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:21/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 292632
2nd Prize Rs.7000/- 75388
3rd Prize Rs.3500/-
04290 19819 27750 35665 51048
53382 68457 69605 76918 99042
4th Prize Rs.200/-
0697 2316 2526 3130 3938 4035 5557
6953 8378 8889
5th Prize Rs.100/-
0469 0592 1680 2472 3957 5175 6500
8051 8107 8757
6th Prize Rs.50/-
0102 1710 3108 5051 6443 7830 9025
0119 1779 3609 5151 6665 7858 9157
0168 1840 3769 5227 6699 8046 9306
0200 1876 3881 5280 6787 8114 9356
0372 1938 4006 5382 6811 8243 9486
0661 1945 4101 5450 6819 8393 9518
0792 2109 4269 5513 6841 8560 9770
0836 2309 4374 5791 6929 8614 9880
0925 2340 4380 5855 6947 8719 9936
1161 2360 4424 5903 7103 8776 9975
1264 2436 4463 5925 7105 8814
1343 2707 4515 5957 7176 8819
1366 2845 4552 6067 7238 8972
1512 2956 4629 6197 7637 8989
1538 2973 4793 6257 7699 9009

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 434143
2nd Prize Rs.7000/- 19051
3rd Prize Rs.3500/-
01213 03193 08954 23844 27868
58732 60752 78597 78690 88165
4th Prize Rs.200/-
3027 5913 6781 6996 7163 7325 8437
8805 9530 9970
5th Prize Rs.100/-
0419 3077 3167 4464 4527 6459 6820
7066 7944 8835
6th Prize Rs.50/-
0081 1452 2668 3634 5331 7017 8267
0357 1533 2679 3747 5440 7049 8518
0445 1638 2687 4024 5744 7050 8619
0560 1783 2815 4042 5779 7067 9009
0562 1845 2946 4346 6022 7123 9198
0609 2207 2987 4635 6137 7187 9596
0639 2209 3060 4684 6156 7449 9716
0704 2305 3083 4718 6259 7641 9767
0716 2329 3182 4956 6382 7643 9943
0999 2358 3270 5036 6402 7653 9981
1270 2375 3293 5051 6615 7831
1284 2425 3346 5130 6729 7908
1398 2527 3367 5241 6846 7977
1410 2537 3526 5245 6883 8044
1429 2642 3617 5302 6949 8263

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:21/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 872394
2nd Prize Rs.7000/- 51185
3rd Prize Rs.3500/-
15000 16274 22317 24882 33344
84312 84322 89807 90711 94476
4th Prize Rs.200/-
1126 1294 1628 3447 3504 5097 5497
6015 6074 7147
5th Prize Rs.100/-
1377 2252 4619 5063 6161 6300 6373
6713 8553 9392
6th Prize Rs.50/-
0063 2300 3496 5107 6497 7277 9220
0238 2306 3503 5442 6586 7309 9309
0357 2497 3564 5461 6703 7626 9346
0823 2535 3566 5477 6831 7790 9404
0889 2543 3636 5524 6845 8210 9439
1221 2562 3875 5547 6889 8228 9509
1268 2932 3915 5586 6904 8236 9595
1443 2961 4301 5630 6929 8445 9699
1559 3020 4627 5659 7012 8473 9707
1584 3047 4657 5825 7014 8616 9774
1683 3104 4720 6135 7024 8859
2019 3139 4874 6357 7059 8862
2168 3330 4948 6392 7155 8923
2209 3346 4966 6477 7232 9092
2236 3449 5083 6487 7270 9140

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 296978
2nd Prize Rs.7000/- 47864
3rd Prize Rs.3500/-
04442 09937 10116 18031 20704
50138 82115 85254 87528 88203
4th Prize Rs.200/-
0200 0972 2226 4031 4506 5446 7018
7995 8724 9535
5th Prize Rs.100/-
2404 2681 5016 5035 5739 6827 8704
8807 9456 9987
6th Prize Rs.50/-
0066 2022 2847 4355 6234 7658 9011
0205 2025 2851 4429 6273 7738 9049
0448 2056 3154 4686 6414 7991 9208
0473 2228 3171 4970 6582 8008 9305
0717 2245 3295 5008 6618 8079 9493
0731 2278 3355 5186 6688 8088 9494
0903 2367 3362 5219 6701 8158 9668
0905 2413 3431 5224 6785 8361 9757
1027 2432 3433 5378 6791 8432 9794
1071 2456 3450 5441 6807 8477 9914
1088 2505 3817 5565 6829 8616
1202 2682 3989 5645 7169 8733
1212 2687 4217 5683 7412 8788
1626 2775 4295 5726 7451 8789
1889 2799 4349 6047 7476 8943

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:21/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 244990
2nd Prize Rs.7000/- 15208
3rd Prize Rs.3500/-
08882 19248 21914 30716 33724
54524 66030 73364 79135 87176
4th Prize Rs.200/-
0567 1049 3540 3972 6208 6689 6756
7264 7685 9309
5th Prize Rs.100/-
0316 1324 2210 3099 5573 6573 7122
7534 9477 9587
6th Prize Rs.50/-
0084 1219 2601 4117 5554 7211 8959
0132 1384 2684 4215 5659 7342 9026
0154 1400 2723 4341 5694 7472 9138
0374 1441 2726 4425 5738 7482 9185
0469 1519 2762 4448 5940 7599 9346
0555 1526 2770 4535 6047 7636 9364
0645 1707 2859 4627 6472 7711 9536
0657 1809 3027 4671 6482 7712 9564
0914 1899 3058 4804 6789 8079 9796
0948 1942 3100 4906 6792 8187 9857
0953 2232 3115 4962 6916 8242
0963 2416 3716 5297 7020 8277
0979 2421 3746 5298 7107 8409
0995 2518 3816 5327 7117 8651
1117 2541 4036 5419 7206 8707

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 543937
2nd Prize Rs.7000/- 35259
3rd Prize Rs.3500/-
01551 09513 30436 37931 50537
51533 61044 71611 84028 84798
4th Prize Rs.200/-
0410 1512 2388 4372 5138 5248 5336
7136 7641 9345
5th Prize Rs.100/-
0272 0527 0565 1747 2398 2655 3144
6891 7768 8689
6th Prize Rs.50/-
0102 1600 2613 4933 6261 7843 9191
0273 1768 2921 4957 6310 7854 9463
0374 1854 3016 5024 6391 7924 9464
0428 1975 3038 5156 6399 7943 9481
0650 2015 3064 5348 6526 7944 9522
0833 2132 3226 5396 6540 7986 9678
0842 2267 3322 5463 6659 8128 9794
0996 2299 3601 5471 6763 8167 9830
1066 2380 3870 5517 6791 8331 9942
1215 2384 4136 5691 6843 8459 9968
1298 2387 4233 6000 7311 8528
1356 2390 4784 6033 7312 8661
1462 2442 4813 6048 7527 8748
1509 2473 4816 6183 7655 8759
1529 2567 4922 6223 7737 8843

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:21/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 875850
2nd Prize Rs.7000/- 66892
3rd Prize Rs.3500/-
12087 17429 25797 28807 33380
34586 35803 37154 72975 91696
4th Prize Rs.200/-
1214 2604 3292 4697 5330 5497 8045
8244 8682 8952
5th Prize Rs.100/-
0288 0537 2482 2924 3799 4363 4957
5976 7041 8381
6th Prize Rs.50/-
0006 1561 3038 4349 6509 8032 9136
0122 1594 3147 4470 6577 8176 9275
0174 1676 3193 4519 6644 8344 9403
0206 1702 3286 4800 6843 8372 9477
0270 1855 3353 4882 6945 8375 9489
0377 1862 3534 4955 7071 8388 9546
0424 2040 3664 5020 7112 8401 9565
0440 2219 3701 5164 7304 8414 9590
0473 2233 3761 5219 7501 8550 9879
0529 2479 3830 5272 7520 8602 9981
0739 2511 3865 5581 7617 8798
0816 2570 3939 5801 7890 8833
0946 2646 3977 5856 7919 8845
1237 2681 4012 6235 7959 8881
1544 2765 4135 6300 8022 8986

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 364217
2nd Prize Rs.7000/- 83956
3rd Prize Rs.3500/-
00059 08264 17572 35656 39351
61696 83039 88494 89745 98503
4th Prize Rs.200/-
0200 0452 1038 1328 2877 7157 7447
8582 8988 9829
5th Prize Rs.100/-
0380 0539 1251 2013 2850 4691 6869
8040 8689 9572
6th Prize Rs.50/-
0051 0990 3238 4051 5460 7507 9173
0076 1318 3248 4193 5470 7684 9186
0077 1620 3517 4208 5546 7897 9313
0176 1674 3545 4293 5715 8031 9379
0183 1733 3642 4417 6018 8227 9515
0242 1871 3693 4468 6059 8470 9547
0355 1926 3770 4735 6131 8502 9603
0451 1948 3824 5061 6187 8580 9770
0523 1999 3850 5127 6257 8625 9861
0615 2103 3867 5257 6373 8645 9979
0766 2520 3906 5322 6442 8647
0777 2524 3914 5340 6552 8767
0830 2924 3939 5346 6632 8966
0850 2930 3961 5373 7128 8972
0978 3004 4013 5423 7188 8990

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:21/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 824575
2nd Prize Rs.7000/- 35626
3rd Prize Rs.3500/-
13978 24340 35394 46668 57832
68409 68729 79914 81211 92540
4th Prize Rs.200/-
0351 2859 3004 3359 4141 4683 5717
6670 8563 9853
5th Prize Rs.100/-
0444 3010 4888 5076 5333 5517 6982
7810 8221 9619
6th Prize Rs.50/-
0131 1346 3250 4926 6244 7878 9086
0227 1380 3526 4950 6378 7928 9154
0360 1475 3581 5008 6427 7994 9234
0394 1493 3632 5036 6435 8042 9259
0419 1556 3651 5166 6684 8071 9304
0431 1678 3659 5176 6690 8109 9337
0533 1743 3748 5232 6874 8157 9439
0808 1830 3923 5254 6946 8292 9684
0836 2095 4016 5498 6990 8327 9961
0847 2097 4382 5499 7088 8459 9982
0912 2241 4419 5667 7138 8636
0987 2245 4458 5694 7254 8877
1022 2793 4520 5963 7287 9005
1270 3048 4545 6161 7317 9037
1327 3166 4679 6186 7566 9054

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 434331
2nd Prize Rs.7000/- 56917
3rd Prize Rs.3500/-
12416 23547 23726 34943 45697
56152 67890 78833 89561 91464
4th Prize Rs.200/-
3900 4300 4745 5100 5445 5840 6587
7562 9140 9452
5th Prize Rs.100/-
2041 2359 2530 2846 4230 5283 6342
9136 9816 9865
6th Prize Rs.50/-
0151 1701 3122 4290 5802 7489 8710
0309 2002 3146 4351 5805 7511 8764
0528 2008 3298 4380 5969 7621 9084
0545 2011 3483 4438 6527 7668 9178
0572 2060 3513 4514 6555 7705 9268
0593 2193 3548 4617 6567 7775 9290
0747 2298 3636 4651 6576 7859 9292
0816 2491 3711 4658 6602 7954 9410
0853 2499 3885 4774 6886 7995 9599
0871 2642 3980 4872 6971 8149 9992
1051 2711 4007 4886 7118 8265
1073 2779 4014 5122 7151 8312
1258 2810 4040 5135 7295 8505
1363 2941 4042 5737 7441 8669
1646 3109 4240 5769 7478 8700

# 'కల్యాణమస్తు' కొండెక్కినట్లేనా?

## శుభముహూర్తాలకు మరో నాలుగునెలలు!



**తిరుమల, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పేద,మధ్యతరగతి వర్గాల హిందూ కుటుంబాల్లో పెళ్ళి జరిపించడం ఖర్చులు తలకుమించిన భారంగా మారడంతో, యువతీయువకులకు ఉచితంగా 'కల్యాణమస్తు' నిర్వహించాలని ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సదుద్దేశ్యం ఆచరణలో విఫలమవుతూనే ఉంది. ఆగస్టు 7వతేదీ శుభమూహూర్తంగా నిర్ణయించిన టిటిడి అర్చక స్వాములు ఆ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా "కల్యాణమస్తు"కార్యక్రమం జరిపించాలని మూడునెలల ముందే తీర్మానించారు. అయితే ఆ తేదీన ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో వాయిదాపడింది. మళ్లీ ఈ శుభ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నా మరో నాలుగు నెలలు ఎదురుచూడాలని పండితులు చెబుతున్నారు. ఆగస్టునెలలో పెళ్లిళ్ళు జరిపించేందుకు శుభ ఘడియలు ఉండటంతో దేశవ్యాప్తంగా పెళ్లీడుకు వచ్చిన యువతీయువకులు తమతమ స్థోమతలో జరిపించేశారు. అయితే టిటిడి ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లా కేంద్రాల్లో వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమై చివరినిమిషంలో వాయిదావేసింది. కల్యాణమస్తును ఎందుకు వాయిదా వేశారనేది కూడా కనీసం సమాచారం ఇవ్వలేకపోయింది.

గత ఏడాది కల్యాణమస్తుకు నాలుగు ముహూర్తాలు ఖరారుచేసిన టిటిడి చివరకు పూర్తిగా కరోనాతో రద్దుచేశారు. ఈ ఏడాది ఆగస్టు 7న దివ్య ముహూర్తంగా నిర్ణయించి కల్యాణమస్తు జరిపిస్తారని అందరూ భావించినా చివరకు ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వాయిదా వేశామని టిటిడి వర్గాల సమాచారం. ఆగస్టులో శుభ ముహూర్తాల ఘడియలు తారాబలం ఆదివారంతో ముగియడంతో మరో నాలుగు నెలలవరకు ముహూర్తాలు లేవనేది పండితుల సమాచారం.

నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న శ్రీవేంటకేశ్వరస్వామి ఆశీస్సులతో పెళ్లీడుకొచ్చిన యువతీయువకులను స్వామివారి దివ్యముహూర్తంలో నూతన దంపతులు చేస్తే వారి జీవితంలో అన్నీ శుభాలే కలుగుతాయనే విశ్వాసం కూడా ఒకటి. అంతేగాక టిటిడి జరిపించే కల్యాణమస్తు కార్యక్రమంలో ఒక్కటైన జంటలకు టిటిడి తరపున 2గ్రాముల బంగారుతాళిబొట్టు, జత నూతన వస్త్రాలు, అక్షింతలు, వివాహసామాగ్రి, వారిబంధువులకు 50మందికి ఉచిత భోజనం సౌకర్యం సదుపాయం కల్పిస్తారు. ఇదీ కూడా పేద,మధ్యతరగతి వర్గాల్లో ఒకింత ఊరటకలిగించే విషయమే. తొలుత టిటిడిలో 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో ఈ కల్యాణమస్తును స్వామివారి ఆశీస్సులతో నాలుగుసంవత్సరాలు విజయవంతంగా కొనసాగించారు. ఆ తరువాత కొన్ని కారణాలతో నిలిపివేశారు. మళ్లీ గత రెండేళ్లుగా పునరుద్దరణ చేసి కల్యాణమస్తును జరిపించాలని ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడంలేదు.రానున్న రోజుల్లోనైనా టిటిడి కల్యాణమస్తు జరిపిస్తుందా?లేక స్వస్తిపలుకుతుందా !అనేది మాత్రం వేచిచూడాల్సిందే.



# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తారా?

## నగదు రహిత వైద్యానికి రూ.5లక్షలకు పెంపేదీ!

**తిరుమల,ఆగస్టు 21, ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా పాలకమండలి, అధికారులు చొరవచూపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఈ విషయంగా పలు దఫాలుగా టిటిడి పాలకమండలిని, అధికారులను కలిసి విన్నవించినా ఇప్పటికీ సరైన సమాధానం లేదనేది ఉద్యోగవర్గాల ఆవేదన. ప్రపంచవ్యాప్తంగా గత రెండేళ్లలో పట్టిపీడించిన కరోనా వైరస్ మహమ్మారి సమయంలోనూ తిరుమలకు భక్తులను అనుమతించి స్వామివారి దర్శనాలు చేయించడంలో అధికారులకు అన్ని విధాలా ఉద్యోగులు, సిబ్బంది సహకరించారనే వాదన లేకపోలేదు. గత కరోనా సమయంలో వెయ్యిమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు వైరస్ బారిన పడినపుడు వైద్యఖర్చులు ఉద్యోగులు తమ సొంత నిధుల నుంచి వెచ్చించారని పేర్కొన్నారు. అప్పట్లో కొంతవరకు టిటిడి సహకరించినా వైద్యంకోసం ఉద్యోగులు తొలుత తమ జేబుల్లోంచి ఖర్చుపెట్టుకున్నారనేది కొంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఉద్యోగులు కూడా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 10వేల మంది వరకు శాశ్వత ఉద్యోగులు టిటిడిలో వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు. ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్యచికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు.

ఇలా గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. ప్రస్తుత పాలకమండలి, టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని విధాలా సహకారం అందించాలని ఉద్యోగసంఘాలు విజ్ఞప్తి. ఇవన్నీ రానున్న పాలకమండలి సమావేశంలో ఆమోదించేలా చూడాలని కోరుతున్నారు.



## 30న వరాహస్వామి జయంతి

**తిరుమల, ఆగస్టు 21ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదివరాహక్షేత్రం తిరుమలలో కొలువైన వరాహస్వామి జయంతి ఈనెల 30వతేదీ జరగనుంది. ఇందులో భాగంగా ఉదయం కళశస్థాపన, కలశ పూజ, పుణ్యాహవచనం చేస్తారు. ఆ తరువాత పాలు, పెరుగు, తేనె,చందనం, కొబ్బరినీళ్లు, వివిధ రకాల పండ్లతో తయారుచేసిన పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు ఏకాంతంగా అభిషేకం నిర్వహిస్తారు. కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమలలో ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రీవరాహస్వామిజయంతిని టిటిడి ఘనంగా జరుపుకుంటుంది. స్థలమహత్యం ప్రకారం తిరుమలలో తోలిపూజ, తొలి నివేదన వరాహస్వామివారికే చేస్తారు. భక్తులు కూడా ముందుగా శ్రీవరాహస్వామివారినే దర్శించుకోవడం ఆచారం.


# లోకేష్ అక్రమ అరెస్టు దుర్మార్గం

## ప్రతిపక్ష నేతలకు రాష్ట్రంలో తిరిగే హక్కులేదా?: యనమల రామకృష్ణుడు

**మంగళగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలపై పోరాటం చేసేవారి పట్ల,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేవారి పట్ల వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది.నారా లోకేష్ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తంచేశారు.లోకేష్ ఏం తప్పుచేశారని పోలీసులు అరెస్టు చేశారో చెప్పాలి.ఈ రాష్ట్రం ఏమైనా జగన్‌రెడ్డి తాత జాగీరా? లేక రాష్ట్రంలో రోడ్లు జగన్‌రెడ్డి తన దోపుడు సొమ్ముతో వేయించారా? అని గట్టిగా వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు రాష్ట్రంలో తిరిగే హక్కులేదా? జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ఎప్పుడూ పబ్జి ఆడటమే కాకుండా అప్పుడప్పుడు నియంతల చరిత్ర చదివితే తత్వం బోధపడుతుందని అన్నారు. లోకేష్‌ని టిడిపి నేతల్ని వెంటనే విడుదల చేయాలని యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు.

**శ్రీకాకుళంలో పార్టీ నేతల అరెస్టులను ఖండిస్తున్నాం: చంద్రబాబు**

మా పార్టీ లీడర్ల పరామర్శలకు మా నేతలు వెళ్తుంటే కూడా సీఎం ఎందుకు ఇంత తీవ్రంగా భయపడుతున్నాడు? శ్రీకాకుళంలో టిడిపి నేతల అరెస్టులు ఎందుకో,ఆంక్షలు ఎవరికోసమే ఈ ప్రభుత్వం చెప్పాలి? టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్ధరాత్రి కూల్చివేతలు,అక్రమ కేసులపై ప్రజల ప్రశ్నలను మీ ఈ అరెస్టులు అడ్డుకోలేవు అన్నారు. పరామర్శకు వెళ్ళకూడదు అని ఏ చట్టం చెబుతుందని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వం పలాసలో రాజకీయ కక్షలతో తప్పుచేశారు కాబట్టే ప్రభుత్వం



ఈ స్థాయిలో వణికి పోతుందని ఎద్దేవ చేశారు.మీరు వైస్సార్సీ పోలీస్‌కాదు...ఆంధ్రప్రదేశ్ పోలీస్ అని గుర్తు పెట్టుకుంటేనే గౌరవం అని పోలీసులకు హితవు పలికారు.

# రాష్ట్రం నుంచి భారీగా పెరిగిన ఎగుమతులు

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సిఎం జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, చేపట్టిన సంస్కరణల ఫలితంగా 2021-22 సంవత్సరంలో రాష్ట్రం నుంచి ఎగుమతులు భారీగా పెరిగాయని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు విషయాలను ప్రజలకు వివరించారు. 2020-21లో రూ.1.24 లక్షల కోట్లుగా నమోదైన రాష్ట్ర ఎగుమతులు, 2021-22లో 15.31శాతం వృద్ధితో రూ.1.43 లక్షల కోట్లకు పెరిగిందనిఅన్నారు. ఎగుమతులు పెరగడం ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రజల సంపాదన పెరుగుతుందని అన్నారు.

**దేశానికి రోల్ మోడల్ ఎపి**

పిల్లలకు ఇవ్వగలిగిన నిజమైన ఆస్తి చదువు మాత్రమే అని నిమ్మిన వారిలో సిఎం జగన్ దేశంలో ముందుంటారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి విప్లవాత్మక విధానాలను ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన విద్యా విధానాలు, సంస్కరణలు, దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్యాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ఏపీ విద్యా విధానాలను అనేక ఇతర రాష్ట్రాలు ప్రశంసించడంతో పాటు ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయని అన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27న శనివారం హైదరాబాద్ నుంచి నాగర్‌సోల్‌కు బయల్దేరే నెంబర్ 07050 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు హైదరాబాద్ నుంచి సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 9:25 గంటలకు నాగర్‌సోల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 28న నాగర్‌సోల్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07051 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆదివారం రాత్రి 10:00 గంటలకు నాగర్ సోల్ నుంచి బయల్దేరి సోమవారం మధ్యాహ్నం 1:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్, బీదర్, బల్కి, ఉద్గీర్, లాతూర్ రోడ్, పర్ణి వైద్యనాథ్, గంగాఖేర్, పర్భనీ, సేలు పార్టూర్, జాల్నా, ఔరంగబాద్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈనెల 24న బుధవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07489 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రాత్రి 9:25 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి గురువారం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 25న గురువారం తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 5:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 7:10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈరైలు మార్గమధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 27న శనివారం సికింద్రాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07439 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ నుంచి రాత్రి 10:35 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది.

మార్గ మధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, మిజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి. అలాగే ఈ నెల 28న ఆదివారం నర్సాపూర్ నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లు రాత్రి 8:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 10:00 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైలు పాలకొల్లు, బీమవరంటౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, లింగంపల్లి రైల్వే స్టేషన్లలో నిలుస్తుంది.



## అందరూ బాగుండాలి

### శ్రీవారి సేవలో నటుడు బ్రహ్మానందం

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలు అందరూ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉండాలని సినీహాస్యనటుడు బ్రహ్మానందం ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన తన అనుచరులతో కలసి వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన బ్రహ్మానందంను చూసేందుకు అభిమానులు, భక్తులు ఎగబడ్డారు. ఆలయం ముందు కొద్దిసేపు భక్తులతో సందడి సందడిగా మారింది. కొందరు సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు.

# సూక్ష్మసేద్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం

**సచివాలయం. ఆగస్టు 21. ప్రభాతవార్త:** సూక్ష్మసేద్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని అధికారులు తెలిపారు. ఏపీలో 12లక్షలమంది రైతులు 34 లక్షల ఎకరాల్లో బిందు సేద్యం, 12 లక్షల ఎకరాల్లో తుంపర సేద్యం చేస్తున్నారని, మరో 28 లక్షల ఎకరాలు కూడా సూక్ష్మసేదా ్యనికి అనువైనవిగా ప్రభుత్వం గుర్తించిందని, వీటిని కూడా దశల వారిగా విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. 2022-23 సంవత్సరంలో తొలి విడతలో రూ.1395 కోట్లతో 3.70 లక్షల ఎకరాల్లో సూక్ష్మ సేద్యాన్ని విస్తరించడం వలన 1.70 లక్షల మంది రైతులకు లబ్దిచేకురే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సన్న, చిన్నకారు రైతులకు రాయితీతో బిందు, తుంపర సేద్య పరికరాలను ప్రభుత్వం అందిస్తుంది. రైతు భరోసా కేంద్రాల్లో బిందు పరికరాల కోసం దాదాపు 1.13లక్షలమంది రైతులు, తుంపరపరికరాల కోసం దాదాపు 20 వేలమంది రైతులు రికార్డు స్థాయిలో రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్బీకేల్లో అత్యధికంగా అనంతపురం జిల్లాలో 28వేల మందికిపైగా రైతులు, శ్రీసత్య సాయి జిల్లాలో 22 వేలకు పైగా రైతులు, ప్రకాశం జిల్లాలో 12 వేలకు పైగా రైతులు, వైఎస్సార్ జిల్లాలో 11 వేలకు పైగా రైతులు పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ నెల చివరికి పరికరాల అమరిక ప్రక్రీయ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో టెక్నికల్ కమిటీలతోక్షేత్రస్థాయి పరిశీ లనలో అర్హుల గుర్తింపు, అంచనాల తయారీని పూర్తి చేయటానికి అధికారులు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారన్నారు.

# వైభవంగా కాణిపాకం ఆలయ మహాకుంభాభిషేకం

**కాణిపాకం, ఆగస్టు 21 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఆదివారం ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. దాతలు ప్రవాస భారతీయులైన ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌ల సహకారంతో సుమారు 10 కోట్లు రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రధాన ఆలయంను పునర్నిర్మాణ పనులు పూర్తికావడంతో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబుల ఆధ్వర్యంలో ఆదివారం చతుర్వేద హవన సహిత మహా కుంభాభిషేకంను నిర్వహించారు. ఈమేరకు ఈనెల 15 నుండి ఆలయంలో కుంభాభిషేకం పూజలు ప్రారంభం కాగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి 9 గంటల మధ్య శుభ కన్యాలగ్న మందు విమాన గోపురం , ధ్వజస్థంభం, తూర్పు పశ్చిమ రాజగోపురాలకు మహా కుంభాభిషేకంలను నిర్వహించారు. తమిళనాడు వేలూరు శ్రీపురం స్వర్ణ దేవాలయం వ్యవస్థాపకులు శక్తి నారాయణి అమ్మన్ చేతుల మీదుగా కుంభాభిషేకం మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారి మూల విరాట్‌కు యాగశాలలోని కలశాల పవిత్రజలంతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకపూజలు చేసి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి, భూగర్భ గనులు, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ఆర్‌కె.రోజా, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, దేవాదాయశాఖ కమీషనర్ హరి జవహార్‌లాల్, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, జడ్పీ ఛైర్మన్ జి.శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి, విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు ఎంఎస్.బాబు, ఆరణి శ్రీనివాసులు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, ఆలయ పునర్నిర్మాణ దాతలు గాయత్రీదేవి, ఐకా రవి, జానకి, గుత్తికొండ శ్రీనివాస్, పద్మజ, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ దంపతులు, బంగారు ధ్వజస్థంభం నిర్మాణ దాత హైదరాబాద్‌కు చెందిన మణి, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కవరంలో సిసి కెమెరా దుస్థితి ఇంతేనా?

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** మండలంలోని లక్కవరం మేజర్ పంచాయతీలోని ఆటో స్టాండ్ వద్ద పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరా వేలాడుతుండటంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఈ సీసీ కెమెరా ఉన్న ప్రాంతం ఇటు దేవులపల్లి, అటు రాజవరం, మరోవైపు దూబచర్ల వైపు వెళ్లే మూడు రోడ్లకు జంక్షన్‌గా ఉంది. లక్కవరంలో పోలీసు స్టేషన్ కూడా ఉండటంతో ఏనాడో పోలీసు శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. ఒక పక్క కోర్టులు, అన్ని పోలీస్ స్టేషన్లతో సహా ఆ స్టేషన్లు ఉన్న ప్రధాన కూడళ్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా ప్రమాదాలను గుర్తించడం అపరిచితులను గుర్తించడం తదితర కార్యక్రమాలకు పోలీసు శాఖ వారు చర్యలు చేపట్టారు.

### ఎమ్మెల్సీ అనంతబాబుపై

## దాఖలు చేసిన చార్జిషీట్ తిరస్కరణ

### అసంపూర్తిగా ఉందనే కారణంతో వెనక్కి

**కాకినాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త బ్యూరో:** మాజీ డ్రైవర్ హత్య కేసులో ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ (అనంతబాబు)పై కాకినాడ పోలీసులు చార్జీషీట్‌ను కాకినాడ పోలీసులు దాఖలు చేశారు. అయితే ఈ చార్జీషీట్‌ను రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం తిరస్కరించింది. చార్జిషీట్ అసంపూర్తిగా ఉందనే కారణంతో వెనక్కి పంపింది. ఈ ఏడాది మే 19న దళితయువకుడు, ఎమ్మెల్సీ మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఉదంతం జరిగింది. ఆ కేసులో ఎమ్మెల్సీ అనంతబాబును మే 23న పోలీసులు అరెస్టు చేశారు. 90 రోజుల్లోగా పోలీసులు చార్జిషీట్ దాఖలు చెయ్యకుంటే నిందితుడికి బెయిల్ వచ్చే అవకాశం ఉందన్న వాదనల నేపథ్యంలో తాజా పరిణామం చర్చనీయాంశంగా మారింది. ఆయనకు రిమాండ్ విధించి శనివారం నాటికి 90 రోజులు పూర్తయ్యింది. బెయిల్ ఇవ్వాలని కోరుతూ అనంతబాబు మూడోసారి కోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పైఈనెల 22న విచారణ జరగనుంది.

# జగన్ పతనం ప్రారంభమైంది

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి శేషు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జగన్ పతనం ప్రారంభమైందని, పలాసకెళ్లకుండా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబును అడ్డుకోవడం ద్వారా జగన్ ప్రభుత్వం పతనం మొదలైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజాస్వామ్య రాజ్యంలో ఉన్నామా లేక జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వపాలనలో ఉన్నామా? రాజారెడ్డి రాజ్యాంగంలో బతుకుతున్నామా? అని ఆరోపించారు. మొదటి నుంచి లోకేష్ అంటే జగన్ భయపడుతూనే ఉన్నారని, ఆ సంగతి రాష్ట్ర ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోందని తెలిపారు. స్టాన్‌ఫోర్డులో చదువుకున్న లోకేష్‌ను చూసి తెలుగు సరిగా చదవటం రాని జగన్ భయపడటంలో ఆశ్చర్యం లేదన్నారు. పలాసలోనే కాదు మొత్తం రాష్ట్రం మొత్తమ్మీద భూఆక్రమణలకు పాల్పడుతున్న ఏకైక పార్టీ వైఎస్సార్సీ అని తెలిపారు. పలాసలో పశువుల మంత్రి పశువు కన్నా హీనంగా ప్రవర్తిస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారన్నారు. గౌతు కుటుంబంపై కక్ష కట్టిన శీదిరి అప్పలరాజును ప్రజలు చీదరించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. గౌతు కుటుంబం నిజాయితీ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు.

శిరీషమ్మను అవమానించడంఅంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి మహిళలను అవమానించడమేనని అప్పలరాజు తెలుసుకోవాలని శేషు హితవు పలికారు. పలాస తెలుగుదేశం పార్టీ నేతలపై శీదిరి అప్పలరాజు ప్రయోగిస్తున్న రాజకీయ వేధింపులను ప్రశ్నించడానికి లోకేశ్ పలాస వస్తున్నారని, ఆయనను అడ్డుకోవడం జగన్, అప్పలరాజుల అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి భూకబ్జాలను, ఇసుక మాఫియను ప్రశ్నించినందుకు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఇంటిని కూల్చివేత దారుణమన్నారు. ప్రశ్నిస్తే ఈ రకంగా అడ్డుకుంటారా? ఆఖరికి విశాఖలో విలేఖర్ల సమావేశం పెట్టకుండా అడ్డుకున్నారంటే ఎంత ఉన్మాదంతో ఉన్నారో అర్థమవుతుందన్నారు. లోకేష్‌ను అక్రమంగా అడ్డుకున్న ప్రతీ పోలీస్ అధికారి ఒకటి గుర్తు పెట్టుకోండి రాబోయేది టిడిపి ప్రభుత్వమని తెలిపారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోగా అప్పుడు మీరు ఏ అప్పలరాజు ఆదేశాలతో లోకేష్‌ను అడ్డుకున్నారో అదే అప్పలరాజు అక్రమాలను విచారించి మీ చేతులతోనే అరెస్టు చేయిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నా మని రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్రశేషు తెలిపారు.

# కుమారుడిని కడతేర్చిన తండ్రి



**నరసన్నపేట (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 21 ప్రభాతవార్త:** తల్లిపై రోజు లేనిపోని దుర్భాషలాడుతూ దాడులు చేస్తుండడంతో తండ్రి మనసు విసిగిపోయింది. తన తనయుడు తనకు వద్దని నిర్ణయించుకున్న తండ్రి ఇసుపరాడ్‌తో కొట్టి చంపేసాడు. వివరాల్లోకి వెళితే నరసన్నపేట మండలం కిల్లం గ్రామానికి చెందిన గొలివి సూర్యనారాయణ పోలమ్మ దంపతులు కుమారుడు గొలివి రాము ఆర్మీలో విధులు నిర్వహించేవాడు. అయితే ఆయన పోకడలను ఆర్మీ అధికారులు 9 సార్లు సస్పెండ్ చేశారు. దీంతో గ్రామానికి చేరుకుని ఒక సైకోలా మారిపోయాడని స్థానికులు తెలిపారు. కుమారుడు రాము బాధలు పడలేక కట్టుకున్న భార్య దివ్య సైతం ఇల్లు వదిలి కన్నవారి ఇంటికి చేరుకుంది. అయితే ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో సైకోలా మారి తల్లిపై దాడి చేస్తూ తీవ్రంగా గాయపరిచాడు. ఇది చూసిన తండ్రి సూర్యనారాయణ ఆవేశం తట్టుకోలేక అతన్ని ఒక విద్యుత్‌స్తంభానికి కట్టి ఇనుప రాడ్‌తో కొట్టి చంపేసాడు. సంఘటన జరిగిన తర్వాత తన భార్య పోలమ్మను 108 వాహనంలో శ్రీకాకుళం తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని అక్కడ తెలియజేశారు. నేరుగా తండ్రి సూర్యనారాయణ స్థానిక నరసన్నపేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సింహాచలం తెలిపారు.

వార్త

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

-శ్రీ రమణ మహర్షి

# 'హిందూ' జలాల్లోకి చైనా చొరబాట్లు!

హిందూ మహాసముద్రంలో చైనా తన మిలిటరీ స్థావరాలను పెంచుకుంటూ పోతోంది. భారత్‌పైనే కక్షకట్టిన చైనా ఇప్పటికీ భారత్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని శతవిధాలా ప్రయత్నిస్తోంది. మరోపక్క అమెరికాను అధిగమించి ప్రపంచదేశాలపై పట్టుసాధించే తపనతో అడ్డగోలు కార్యక్రమాలకు సైతం ఒడిగడుతున్నదనడానికి ఇటీవలి కాలంలో చైనా అనుసరించిన వ్యూహాలే నిదర్శనం. అటు ఐక్యరాజ్యసమితిలోనూ పాక్,రష్యాలకు మద్దతిస్తూ భారత్ ప్రతిపాదనలను వీగిపోయేలా చేయడంలో చైనాయే కీలకంగా వ్యవహరిస్తోంది. భద్రతా మండలికి అధ్యక్ష స్థానంలో ఉన్న చైనా తాను చెప్పిందే వేదంగా అమలు చేసేందుకు ఎన్ని దారులనైనా అన్వేషిస్తోంది. ఇపుడు హిందూమహాసముద్ర జలాలపై పెత్తనంకోసం అహరహం శ్రమిస్తోంది. దక్షిణ చైనా సముద్రజలాలపై తమకే హక్కులున్నాయని వాదిస్తున్న చైనా ఇప్పటికీ అక్కడ తాను తనవంతుగా ఇప్పటికీ అక్కడ విన్యాసాలు చేపట్టింది. డ్రాగన్ ఆగడాలను అడ్డుకునేందుకు వీలుగానే జపాన్, ఆస్ట్రేలియా, భారత్,అమెరికాలతో కూటమిని ఏర్పాటు చేసాయి. సంయుక్త విన్యాసాలకుసైతం తెరలేపాయి. దీనితో చైనా తీవ్ర ఆగ్రహంతో కుతకుతలాడుతూ ఇపుడు పొరుగుననే ఉన్న ఆగ్నేయాసియా దేశాలపై ఫోకస్ పెట్టింది. అటు శ్రీలంకకు ఆర్థికసాయం చేసి ఫలితంగా 99ఏళ్లకు హంబన్‌తొట్టె ఓడరేవును లీజుకు రాయించుకుంది. ఇక అక్కడ అత్యంత శక్తివంతమైన నౌకకు లంగరువేసి ఇతరదేశాల సమాచారవ్యవస్థలు మొత్తం సంగ్రహిస్తోంది. అలాగే భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు నిరంతరం మద్దతు పలుకుతూనే ఉంది. ఇక నేపాల్ సరిహద్దుల్లో సరేసరి. ఇప్పటికీ భారత్‌లోని తూర్పు లడఖ్‌ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. సరిహద్దుకు సమీపంలోనే పెద్ద గ్రామంకూడా నిర్మించి సైనిక మిలిటరీ రవాణా స్థావరాలు ఏర్పాటు చేస్తోంది. ఇపుడు కొత్తగా ఆఫ్రికా ఖండానికి కీలకంగా ఉన్న డిజిబౌటిలో 570 మిలియన్ డాలర్ల ఖర్చుతో భారీ మిలిటరీస్థావరాన్ని నిర్మించింది. 2016 నుంచే ఇక్కడ మిలిటరీ స్థావరం నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసింది. బాబ్‌ఎల్ మాండెబ్ జలసంధివద్ద ఈ స్థావరాన్ని నిర్మించింది. అందులో కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఈ జలసంధి గల్ఫ్ ఆఫ్ ఏడెన్, రెడ్‌సీ, స్యూయెజ్ కాలువకు వెళ్లే మార్గాలకు కీలకంగా ఉంటుంది. ఈ మూడింటిని వేరుచేసే కీలక ప్రాంతంలోచైనా స్థావరం నిర్మించడం ద్వారా ఇపుడు అంతర్జాతీయ వాణిజ్యంపై కూడా పెత్తనం చెలాయించేందుకు పావులు కదుపుతోంది. సూయెజ్‌కాలువ అంటేనే అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువుగా మారిన సంగతి తెలిసిందే. చైనాకు చెందిన యురుఘావో క్లాస్ లాండింగ్ ఓడను అక్కడ మొహరించింది. ఈ ఓడ320 మీటర్ల పొడవు బెర్తింగ్ ప్రాంతంలో నిలిచింది. హెలికాప్టర్‌లను కూడా పంపించేందుకు వీలుగా ఈ ఓడను నిర్మించింది. బ్రేక్‌వాటర్‌కు రెండువైపులా ఓడలను నిలిపేవిధంగా మిలిటరీస్థావరాన్ని నావికాదళ స్థావరాన్ని నిర్మించింది. జెట్టీ వెడల్పు చిన్నదిగానే ఉన్నా చైనా హెలికాప్టర్ క్యారియర్లకు అనువైనదిగా ఉంటుందని సైనిక నిపుణులు చెపుతున్నారు. 25వేల టన్నుల బరువైన ఛాంగ్‌భాయ్‌షాన్ అనే పేరున్న ఈ నౌకద్వారా 800మంది సైనికులు, ఇతర మిలిటరీ వాహనాలు, యుద్ధవిమానాలు, హెలికాప్టర్లను కూడా రవాణా చేసేందుకు వీలుంటుంది. అలాగే ఇలాంటి నౌకల్లో అనేక ట్యాంకులు, ట్రక్కులు, హోవర్‌క్రాఫ్ట్‌లను కూడా తీసుకెళ్లే వీలుంటుందని మిలిటరీ నిపుణులు చెపుతున్నారు. హిందూ మహాసముద్రజలాల్లో మిలిటరీ స్థావరాలను ఏర్పాటు చేయడంద్వారా చైనా ఇతర దేశాల అంతరిక్ష ప్రయోగాలు, అంతరిక్ష సమాచారం మొత్తం సంగ్రహించేందుకు వీలుంటుంది. ఇప్పటికే శ్రీలంకలోని హంబన్‌తొట్టె ఓడరేవులో చైనా ఒక భారీనౌకను నిలిపిన సంగతి తెలిసిందే.అలాగే పాకిస్థాన్‌లోని గ్వదర్ ఓడరేవులో కూడా తన నౌకను నిలిపి విదేశాల మొత్తం సమాచారాన్ని సంగ్రహించేవిధంగా స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నది. శ్రీలంకలో మొహరించిన నౌక సాయంతో విదేశీ ఉపగ్రహాలు, గగనతలంలో విహరిస్తున్న ఉపగ్రహాలు, క్షిపణి వ్యవస్థలు మొత్తం పసిగడుతుంది. దీనివల్ల చైనా మిలిటరీ కార్యకలాపాలు విదేశాలపై మరింత వేగం చేసేందుకు దోహదంచేస్తుంది. ఎక్కడో విదేశాల్లోని మొత్తం సమాచారం సుదూరంగా ఉన్న చైనా మెయిన్‌ల్యాండ్‌కు సైతం చేరవేస్తుంది. ఇపుడు డిజిబౌటిలో ఏర్పాటుచేసిన స్థావరం వల్ల కూడా కీలకమైన జలసంధుల్లో అంతర్జాతీయ జలరవాణా మొత్తం వ్యవస్థను తన గుప్పెట్లోకి తీసుకునే ప్రమాదం లేకపోలేదు. భారత్ చైనా సరిహద్దు వివాదాలు ముదురుతున్న నేపథ్యంలో శ్రీలంకలో మొహరించిన నౌకద్వారా భారత్‌కు సంబంధించిన మొత్తం అంతరిక్ష సమాచారం సేకరించే ప్రమాదం ఉందని అంచనా. భారత మిలిటరీ రక్షణరంగ వ్యవస్థ సమాచారం, నిఘా వ్యవస్థలు, ఉగ్రవాదుల చొరబాట్లు, భారత్ చేపట్టే ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు మొత్తం సేకరించే ప్రమాదం పొంచి ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. డిజిబౌటికి చైనా భారీ ఎత్తున రుణపరపతిని కల్పించింది. డిజిబౌటి జిడిపిలో 70శాతం బీజింగ్ రుణ భారమే ఉంటుంది. ఇలా అందిన చోటల్లా పెట్టుబడులతో ముందుకుపోతూ చిన్నదేశాలు, ద్వీపకల్ప దేశాలను వశపరుచుకుని ఆపై సమీపంలోనే ఉన్న అగ్రరాజ్యాలు, పెద్ద దేశాలను నిస్తేజపరిచి వ్యవస్థలను స్తంభింపచేయడం ద్వారా చైనా తనపట్టును పెంచుకునే చర్యల్లో భాగంగానే ఈ మిలిటరీ స్థావరాల నిర్మాణాలని చెప్పకపత్పదు. ప్రపంచదేశాలు మేలుకోని పక్షంలో చైనా దూకుడుకు ఇప్పట్లో కళ్లెం వేయలేరన్నది నిస్సందేహంగా చెప్పవచ్చు.

పనిచేయడానికి లంచం అడగడమే అవినీతి కాదు. జీతం తీసుకొని సక్రమంగా పనిచేయకపోవడం కూడా అవినీతే.



హెన్రీఫోర్డ్

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.



రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న అవినీతి

ఇటీవలకాలంలో తెలంగాణ రాష్ట్రంలో లంచావతారుల ఉద్యోగుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన వారికి అక్కడ ఉన్న సిబ్బంది పనిచేసి పెడదామంటూ బహిరంగంగానే లంచాలను డిమాండ్‌చేస్తూ కోట్లరూపాయలకు పడగలెత్తుతున్నారు. తాజాగారాష్ట్రంలో ఒకరోజుఅవినీతి నిరోధకశాఖకు నలుగురు లంచావతారులు పట్టుబడడం సంచలనం సృష్టిస్తుంది.ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు అవినీతి నిరోధకశాఖ లంచావతార్ల భరతం పడుతూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగుల్లో ఎలాంటి మార్పులేదు. ఇకనైనా అవినీతి ఉద్యోగులు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని ప్రజలకు లంచాలు లేకుండా పనలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఖాళీలు భర్తీ చేయాలి

ఎపిలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతిమండలంలోనూ ఉపాధ్యాయుల కొరత ఉంది. సంవత్సరాల తరబడి ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం, ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా ఉండడం, బోధనేతర కార్యక్రమాల వల్ల బోధనకు ఆటంకం కలుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం నాడు-నేడు, విద్యా కానుక వంటి అనేక మంచి కార్యక్రమాలు అమలుపరుస్తున్నా ఉపాధ్యాయుల కొరతతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. వేలాది మంది విద్యార్థులు ఉపాధ్యాయ శిక్షణపూర్తి చేసుకుని నోటిఫికేషన్ కొరకు ఎదురుచూస్తున్నారు. కెజిబివి, మోడల్ స్కూళ్లలో ఖాళీలను భర్తీ చేస్తున్న ప్రభుత్వం స్థానిక సంస్థల పాఠశాలల్లో ఎందుకు చేయడం లేదు.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### స్కావెంజర్లను ఆదుకోవాలి

చెత్త మలమూత్రాలను ఎత్తిపోసే మాన్యువల్ స్కావెంజర్ల వ్యవస్థను 2001లోనే కేంద్ర ప్రభుత్వ రద్దు చేసినా, అవి ఇంకా కొనసాగుతుండడం వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనం. గత ఐదు సంవత్సరాలలో సుమారుగా పన్నెండువేల మంది మాన్యువల్ స్కావెంజర్లు వివిధ ఆరోగ్య సమస్యలతో మరణించారన్న ఎన్‌హెచ్.ఆర్సీ నివేదికపై కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి వ్యవస్థపూర్తిగా రద్దయ్యేలా చర్యలుచేపట్టాలి. తెలంగాణ, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఈ తరహా మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నందున ఈ రాష్ట్ర ప్రభుత్వాలతో మెరుగైన సమన్వయం సాధించాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

### రహదారి ప్రమాదాలను అరికట్టాలి

రహదారి ప్రమాదాల్లో మనదేశం ప్రపంచవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకుంటోంది. ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ, రోజూ కొత్త వాహనాలు కూడా అదనంగా రోడ్లపైకిచేరి ట్రాఫిక్ కిక్కిరిసి పోతున్నా రోడ్ల నిర్మాణం, నిర్వహణలో మాత్రం ఏం మార్పు ఉండటం లేదు.రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకుఅభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలుఎన్నో విస్తృతపరిశోధనలను చేపట్టిరహదారుల నిర్మాణంలో కొత్త పోకడలను అనుసరిస్తుంటే మనదేశంలో మాత్రం పాత చింతకాయపచ్చడి పద్ధతులనే పట్టుకొని వేళ్లాడుతున్నాం. ప్రస్తుత ట్రాఫిక్ అవసరాలతోపాటు వచ్చే 20 సంవత్సరాలకు కావలిసిన వసతులకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాల్సి ఉండగా, మనదేశంలో రహదారుల నిర్మాణం ప్రస్తుతం అవసరాలకు కూడా సరిపోకపోవడం దురదృష్టకరం. ప్రమాదాల్లో తీవ్రంగాగాయపడిన వారికికూడా అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వాల వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### నత్తనడకలో ఫ్లైఓవర్ పనులు

చాలా చోట్ల ఫ్లైఓవర్ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఈ ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అయ్యి చాలా సంవత్సరాలు అయినప్పటికీ, పనులలో మాత్రంపురోగతి అసలు కనబడకపోవడం శోచనీయం.ఫ్లైఓవర్ పనులు నడుస్తున్న కారణంగా దారి మళ్లించడం వల్ల ప్రజలు తమ వాహనాలతో ఇబ్బంది పడుతూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం సైతం ఎక్కడెక్కడ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో వాటి పరిస్థితి ఏంటో సంబంధిత అధికారుల నుంచి నివేదికలు తీసుకోవాలి. ఫ్లై ఓవర్‌ల మిలిగిన పనులు పూర్తి కావడానికి నిధులు కూడా విడుదల చేసి, నిర్మాణాలను పూర్తి చేయాలి.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

### మంత్రులకు తగని పని!

రాష్ట్రమంత్రులు పలువురు తిరుమలలో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించడం సబబు కాదు. లెక్కకు మించి అనుచరులను వెంటబెట్టుకొని స్వామి దర్శనం కోసం అక్కడ వీరంగం సృష్టించడం మం త్రులకు తగదు. మంత్రుల తీరు చూస్తుంటే మంత్రులుగా మళ్లీ అవకాశం వస్తుందో రాదో, ఇదే సువర్ణావకాశం అన్నట్లు తిరుమలపై దండెత్తుతున్నారు. ప్రజలు అసహ్యించుకుంటున్నా మాకేంటి అన్న భావనలో ఉన్నారు. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది.

-కంభంపాటి కోటేశ్వరరావు,విశాఖపట్నం


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆదివాసీలకు స్వయం పాలన సుదూర స్వప్నం!

షెడ్యూల్ ప్రాంతా ల్లో ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టుకోసం భూసేకరణకు ముందు గ్రామ సభలను సంప్రదించాలి. ఆ ప్రాజెక్టు వల్ల భూమి నష్టపోయేవారికి పరిహారం, పునరావాసం కల్పించాలని చట్టం చెబుతోంది. ఆ నిబంధనలను అనేక రాష్ట్రాలు ఇష్టానుసారం అన్వయించుకుని గ్రామసభల తీర్మానాలను లెక్క చేయడం లేదు. గనుల లీజులు, నీటిపారుదల నిర్వహణ, అటవీ ఉత్పత్తుల యాజమాన్యం, ఇలా అనేక అంశాల్లో పీసా స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలు శాసనాల్లో మార్పులు చేసుకుంటున్నాయి. దేశంలో అత్యంత వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాల్లోనే ఆధిపత్య భావజాలం, తీవ్రవాదంఅధికంగా ఉంది. స్థానిక వనరులపై ఆదివాసీలకు హక్కులు కల్పించి, గ్రామ సభల తీర్మానాలతో పరిపాలన సామర్థ్యం పెంచి, పారదర్శకంగా నిధుల వినియోగం, సంక్షేమ ఫలాల పంపిణీసరిగా జరిగినప్పుడే గిరిజన ప్రాంతాల్లో వెలుగురేఖలు విచ్చుకుంటాయి.

**గుమ్మడి లక్ష్మీనారాయణ**

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంలో గిరి ప్రగతిని పరిశీలిస్తే అభివృద్ధిలో ఆశించినంత మార్పు రాలేదు. గిరిజనుల అభ్యున్నతికి ఇంతవరకు పాలకులు చేపట్టిన బృహత్తర ప్రణాళిక అమలులో అలసత్వమే గిరిజన సంక్షేమానికి పెద్ద సంక్షోభం. అందుకే దేశంలోనే అత్యంత వెనుకబడినదీ గిరి జన సమాజం. అక్కడ కన్పించేవన్నీ సమస్యల తోరణాలే. మన్యం లో మలేరియా మరణాలు, పిల్లల పౌష్టికాహార లోపాలు, గర్భి ణీల్లో రక్తహీనత, అవిద్య, అంధకారం, భూమి విస్తాపనం, సామాజిక వివక్ష, అంతర్గతంగా రిజర్వేషన్ల అసమతుల్యత వంటివి ప్రత్యక్ష ఉదాహరణలు. అడవి, భూమి, సహజ వనరులు, ఆచార సంస్కృతులు వంటివి ఆదివాసీల సంప్రదాయ హక్కులు. వీటిని పునరుద్ధరించడానికి ప్రపంచ దేశాలన్నీ నడుంకట్టి, గిరిజనుల సం రక్షణకు కృషి చేయాలన్నదే ఆదివాసీల హక్కులపై ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మాన సారాంశం. ప్రపంచ వేదికల నుండి ప్రాంతీయ స్థాయి వరకు దేశంలో చూసినా, ఆదివాసీల సంప్రదా య హక్కులను పరిరక్షిస్తామని పాలకులు చెబుతున్నా వాస్తవ పరి స్థితి భిన్నంగా ఉంది. అటవీ హక్కుల చట్టాలు యేటేటా సవరణ లకే పరిమితమవుతున్నాయి. ప్రపంచంలోనే ఆదివాసీ సమాజాలు అత్యంత నిరాదరణకు గురవుతున్నాయి. అపారమైన అటవీ వనరులు, ఖనిజాలు, ఔషధాలు, జంతుజాలం, జీవన వైవిధ్యాలకు ఆలవాలమైన ఆదివాసీ ప్రాంతాలలో అభివృద్ధి పేరుతో సాగిస్తున్న పారిశ్రామీకరణ వల్ల అడవి బిడ్డల మనుగడకే ముప్పువాటిల్లే ప్రమాదం ఏర్పడింది. పరోక్షంగా ఇది పర్యావరణ సమతుల్యానికి, ప్రకృతి వైపరీత్యాలకు ప్రత్యేకించి సగటు మానవాళికే పెను సవాలు. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం ప్రపంచంలో 70 దేశాల్లో ఐదువేల తెగలకు చెందిన 37 కోట్ల వరకు ఆదివాసీ జనాభా ఉంది. 6,700 భాషలను ఆదివాసీలు మాట్లాడుతున్నారు. వీటిలో చాలా భాషలు అంతరించిపోతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో 5,6వ షెడ్యూల్లో పేర్కొన్న రాష్ట్రాల్లో ఉన్న 705 తెగలకు చెందిన ఆదివాసీలు దేశ జనాభాలో 8.9శాతం మంది ఉన్నారు. వీరిలో అధిక శాతం వ్యవసాయం (పోడు), అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో 30 తెగల ఆదివాసీలు, మరో ఐదు తెగల మైదానులు కలిపి జనాభాలో 7.9 శాతం మంది భిన్నమైన సంస్కృతులు, జీవనశైలిని కలిగి ఉన్నారు. మనదేశంలోని ఉద్యమాల చరిత్రలో ఆదివాసీల భూపోరాటాలు కీలకమైనవి. 73వ రాజ్యాంగ సవరణతో 1992 నుండి అమలవుతున్న పంచాయతీరాజ్ చట్టాన్ని అందరికీ ఒకేరీతిన అమలు చేయడంతో గిరిజనుల్లో తీవ్రవ్యతిరేకత మొదలైంది. ఎక్కడ ఆనకట్టలు కట్టినా మునిగిపోయేది ఆదివాసీల గ్రామాలే. అడవుల పెంపకానికి, బొగ్గు, లోహనిక్షేపాల వెలికితీతకు వారి భూములే కావాలి. పులుల్ని రక్షించడానికి ఆదివాసులు అభయారణ్యాల నుంచి



బయటికి రావాలి. ఇక గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఏజెన్సీలలో ఏర్పడేది ఎన్నడు? అందుకే వారు ఉద్యమబాట పట్టారు. దీంతో కేంద్రప్రభుత్వం దిలీప్‌సింగ్ భూరియా నేతృత్వంలోని కమిటీ వేసి ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1996 డిసెంబర్ 24న పంచాయతీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణాధికారాల చట్టం రూపొందించింది. రెండున్నర దశాబ్దాల పాటు జరిగిన గిరిజనుల పోరాట ఫలితమే ఈ పీసా చట్టం. కొండ, కోనల్లోని ఆదివాసుల సంప్రదాయ గ్రామసభలకు సముచిత గౌరవం కల్పించినదీ చట్టం. దీని ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామపంచాయతీకి బదులు గ్రామసభను కేంద్రబిందువు చేసి విశేషాధికారాలను కల్పించారు. ఒక ప్రాంతంలో నివసించే గిరిజనులందరూ గ్రామసభ పరిధిలోకి వస్తారు. నివాసిత ప్రాంతాల చుట్టూరగల సహజ వనరులు, అటవీ సంపదపై యాజమాన్య హక్కులు వారివే. ఆ వనరులను గిరిజనులు తమ అవసరాల కోసం వినియోగించుకుంటూ, సంప్రదాయ పరిరక్షణకు కట్టుబడతారు. ఆ ప్రాంతాల్లోని పాఠశాలలు, వైద్యకేంద్రాల పర్యవేక్షణ బాధ్యత ఆ సభలకే ఉంటుంది. అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, నష్టపరిహారం పంపిణీ, గనుల తవ్వకాలకు సంబంధించిన లీజులు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల కొరకు వివిధ ప్రణాళికల రూపకల్పన,ఉపప్రణాళిక నిధుల ఖర్చుకు సైతం గ్రామసభల అనుమతి తీసుకోవాలి. అంతేకాదు ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల గుర్తింపు, చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులు, మద్యం అమ్మకాలు, వడ్డీవ్యాపారులపై నియంత్రణ, నీటి వనరుల నిర్వహణ తదితర విషయాల్లో గ్రామసభలకే సర్వాధికారాలు ఉన్నాయి. రాజ్యాంగంలోని అయిదో షెడ్యూలు జాబితాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, బీహార్‌లోని షెడ్యూల్ ప్రాంతాలకు ఈ చట్టం వర్తిస్తుంది. దాని ప్రకారం నోటిపై చేసిన గ్రామసభలకు ఆ ప్రాంత సహ వనరులపై పూర్తి యాజమాన్యహక్కులు ఉంటాయి. జల, అటవీ వనరులను తమ అవసరాలకు వాడుకుని సంరక్షించుకునే విధంగా గ్రామసభలను సుశిక్షితం చేయాలి. గిరిజన ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనుల కోసం విడుదలయ్యే జమా ఖర్చుల ధ్రువపత్రాలను అధికారులు గ్రామసభల నుంచి తీసుకోవాలి. నిర్దేశిత లక్ష్యాలుగల పీసా చట్టం ప్రభుత్వాల అలక్ష్యం వల్ల ఆలస్యంగా 2011లో నియమ నిబంధనలు రూపొందించబడ్డాయి.ఆ తరువాత 2013లో గిరిజనసంక్షేమ శాఖ జిల్లా,మండల, పంచాయతీల వారీగా గ్రామసభలనుగుర్తించి, జాబితాను నోటిపై చేసింది. రాష్ట్ర విభజన జరిగాక ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో పీసా ప్రకారం గిరిజన గ్రామసభలకు హక్కులు వర్తింపచేసే ప్రయత్నమే జరగలేదు. చట్టానికి పాతికేళ్లయినా ఒక్క గుజరాత్ తప్ప ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశారాష్ట్రాలు ఇప్పటికీ నిబంధనలను రూపొందించుకోలేదు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టుకోసం భూసేకరణకు ముందు గ్రామ సభలను సంప్రదించాలి. ఆ ప్రాజెక్టు వల్ల భూమి నష్టపోయేవారికి పరిహారం, పునరావాసం కల్పించాలని చట్టం చెబుతోంది. ఆ నిబంధనలను అనేక రాష్ట్రాలు ఇష్టానుసారం అన్వయించుకుని గ్రామసభల తీర్మానాలను లెక్క చేయడం లేదు. గనుల లీజులు, నీటిపారుదల నిర్వహణ, అటవీ ఉత్పత్తుల యాజమాన్యం, ఇలా అనేక అంశాల్లో పీసా స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలు శాసనాల్లో మార్పులు చేసుకుంటున్నాయి. దేశంలో అత్యంత వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాల్లోనే ఆధిపత్య భావజాలం, తీవ్రవాదంఅధికంగా ఉంది. స్థానిక వనరులపై ఆదివాసీలకు హక్కులు కల్పించి, గ్రామ సభల తీర్మానాలతో పరిపాలన సామర్థ్యం పెంచి, పారదర్శకంగా నిధుల వినియోగం, సంక్షేమ ఫలాల పంపిణీసరిగా జరిగినప్పుడే గిరిజన ప్రాంతాల్లో వెలుగురేఖలు విచ్చుకుంటాయి. ●

# 'రీయింబర్స్‌మెంట్'లో జాప్యాన్ని నివారించాలి

**గడ్డం శ్యామ్**

ఆగస్టు 12న తెలంగాణ ఎంసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. దాదాపు 2,37,535 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అగ్రికల్చర్‌లో 88శాతం, ఇంజినీరింగ్‌లో 80శాతం క్వాలిఫై అయినట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.అంటే దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆశగా ఉన్నారు. వీరందరూ కౌన్సిలింగ్ ద్వారా తమ ర్యాంకు ఆధారంగా సీట్లను పొందనున్నారు. కౌన్సిలింగ్‌లో 70శాతం, కన్వీనర్ కోటా 30 శాతం మేనేజ్మెంట్ కోటా ద్వారా ప్రైవేట్ యూనివర్సిటీలు, ప్రైవేట్ కాలేజీలు తమ సీట్లను నింపుకోనున్నాయి. కన్వీనర్ కోటా ద్వారా భర్తీ అయిన సీట్లను వారి రిజర్వేషన్, ర్యాంకు ఆధారంగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఆయా కాలేజీలకు ఫీజులను చెల్లిస్తుంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది మొదటి తరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పరిస్థితి నేడు నెలకొని ఉంది. విద్యార్థి త్యాగ ఫలాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్‌ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యపై దృష్టిసారించడం లేదు. అందులో భాగంగానే గత రెండు సంవత్సరాలుగా దాదాపు 15 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు చెల్లించాల్సిన 3,350 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయలేదు. ఈ విద్యాసంవత్సరం కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తి అయి సీట్లు భర్తీ అయితే అది మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ చెల్లించకపో





వడంతో వాటిపైనే ఆధారపడి విద్యను అభ్యసించే పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో ఆ ఫీజులను విద్యార్థులు చెల్లించాలంటూ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నాయి. ఫీజు క్లియర్ అయితేనే సర్టిఫికెట్లు ఇస్తామని హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో కోర్సు కంప్లీట్ అయ్యి, ఉద్యోగ అన్వేషణ చేసి, కుటుంబానికి ఆసరాగా నిలుద్దామనుకున్న విద్యార్థులకు తమ సర్టిఫికెట్లు లేకపోవడంతో మనోవేదనకు, నిరాశకు గురవుతున్నారు. కరోనా కాటు నుంచి ఉపాధి కరవై తల్లిదండ్రులు ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అంతలోనే ఫీజులు చెల్లించాలంటూ కాలేజీ యాజమాన్యాలు పట్టుబడుతున్నాయి. దీంతో మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల పరిస్థితి మారింది.ఇంజినీరింగ్ విద్యార్థులతోపాటు డిగ్రీవిద్యార్థుల పరిస్థితి కూడా అంతేఉంది. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదలలో తీవ్రజాప్యం జరగడంతో చిన్నాచితక కాలేజీలు మూతపడ్డాయి.విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతుంది. మరోవైపు ఫీజులు చెల్లించాలంటూ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. సీట్లసంఖ్య తగ్గడం,సీట్లు పొందిన విద్యార్థులు ఫీజులు చెల్లించకపోవడంతో అటు,ఇటు పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొంచెం ఆర్థికంగా స్తోమత ఉన్న తల్లిదండ్రులు సైతం డొనేషన్ల దోపిడీ భరించలేని స్థితిలోకి నెట్టబడుతున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ చెల్లించాలి. ●

# హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు



వై.వి కృష్ణయ్య

తెలుగు రాష్ట్రాల్లో హరికథ అనే పేరు వింటే శ్రీ నారాయణదాసుగారు, శ్రీ నారాయణదాసుగారు అనే పేరు వింటే హరికథ అని స్ఫురిస్తుంది. హరికథా రచన వల్ల,హరికథా ప్రయోగం వల్ల శ్రీ దాసుగారివలే అఖండ ప్రఖ్యాతిని పొందినవారు గానరారు. దాసుగారు 1864 ఆగస్టు 31న ఆంధ్రప్రదేశ్‌లోని ఇప్పటి విజయనగరం జిల్లా అజ్జాడ గ్రామంలో భారద్వాజస గోత్రమున వెంకటచయన, లక్ష్మీ నరసమాంబలకు జన్మించారు. దాసుగారు వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞుడు. సంగీత, సాహిత్య, కవితా నృత్యవాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణుడు. కళాప్రపూర్ణుడు, సర్వజ్ఞుడు, సర్వస్వతంత్రుడు. రూపురేఖలలో సుందరమూర్తి, శ్యామలగాత్రుడు, సరస్వతీ అంశ సంభవుడు, ఆంధ్రావనియందు అవతరించిన గంధర్వుడు. నారాయణరావు పుంభావ సరస్వతి. హరికథా వాఙ్మయానికి ఆదిభట్టు, కథావధానికి మూలవిరాట్టు, భక్తిపారవశ్యానికి పెన్నిధి, నవరసాలకు కళానిధి, సంగీత సాహిత్యాలకు సరస్వతి, బహుభాషా పాండిత్యానికి పట్టుకొమ్మ, లయబ్రహ్మ, నృత్య సంగీతాది కళలలోనేకాక సంస్కృతం, ఆంధ్రం,ఆంగ్లం, ఇంకా పర్షియన్, ఉర్దూ మొదలైన భాషలను ఆపోసనముగా గ్రహించి పుక్కిటనుంచుకొన్న అగస్త్యుడు, విద్వత్కవి. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మన్ పండితుల మెప్పు పొందినవారు.ఆంగ్లభాష నుండి వివిధ కవుల రచనలు కొన్ని. కొన్నిటిని విశ్లేషించి షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టాలను హృద్యంగా మన భాషలోకి అనువదించారు. దాసుగారు బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. హరికథా పితామహులుగా, కథా వాగ్గేయకారులుగా వారు ప్రఖ్యాతి చెందారు. మన దేశంలో హరికథా రచనకు,ప్రచారానికి మార్గదర్శకులు.పంచముఖి, షణ్ముఖి వంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానం చేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసుడు.దాసుగారు 'ఆట పాట మాట మీటలమేటి'గా ప్రసిద్ధి నొందారు.దాసు గారి నృత్యనాట్య గానములు అద్వితీయములు. నారాయణదాసు ప్రఖ్యాత వైణికుడు.గీత,వాద్య,నృత్య, త్రయ సమ్మేళనమే సంగీత ప్రదర్శనము అనే సంగీత లక్షణమును ప్రమాణీకరించి సత్యమైన సంగీతము నారాధించారు. మైసూరు మహారాజు సంస్థానంలో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పు పొంది సన్మానాలు అందుకొన్నారు. తర్వాత విద్యలకు నిలయమైన విజయనగరంలో ఆనందగజపతి మహారాజుని విద్యాపరీక్షణ వేళలో మెప్పించి తదుపరి విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవినలంకరించి సుమారు 18 సంవత్సరాలు తమ సంగీత పాండితీ విధానమును పలువురు శిష్యులకు పంచిపెట్టిన మహానుభావులు.అనేక మహారాజుల, జమీందారుల, సరోజినీదేవి, రవీంద్రనాథ్ ఠాకూర్ వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న భాగ్యశాలి. దాసుగారు తెలుగున రచించిన హరికథలు పెక్కుగలవు. దాసుగారు నిలబడి హరికథ చెపుతుంటే సర్వశాస్త్రాలు, కళలు నవరస సమ్మేళనం పొంది ఆకాశగంగా, ప్రవాహాన్ని పోలిన గానరసంతో పెల్లుబుకుతూ సాక్షాత్తు పరమాత్ముని విశ్వరూపం తలపుకు తెచ్చేదట.వీరి శిష్యులుగా చరితార్థులై పేరు గడించినవారిలో వాజపేయాజుల సుబ్బయ్యదాసు, నేతి లక్ష్మీనారాయణ భాగవతులు (విజయవాడ). నేమాని వరహాలుదాసు, వడ్లమాని నరసింహదాసు మొదలైనవారు. దాసుగారి అపూర్వ నృత్యకళా కౌశలము కొంచెము సుష్టుగా పట్టుబడినది కొందరికే. దాసుగారి శిష్యవర్గంలో శ్రీ నేతి లక్ష్మీనారాయణ గారిది ఒకవిశిష్ట స్థానం.దాసుగారికి వీరి మీద పుత్రవాత్సల్యం. ఇంటి నుండి సంగీత కళాశాలకు దాసుగారి వెంట రామాయణ కథాగా నము చేస్తూ వీరు,సుబ్బయ్యగారు వెళుతూ మార్గమధ్యంలోనే గురుశుశ్రూష చేయటం పరిపాటి. ఒకరు గొడుకు, ఇంకొకరు పుస్తకం పట్టుకొని వెళుతూవుంటే దాసుగారు ముందు నడిచేవా రట. ఆ సన్నివేశాన్ని తిలకించిన పురజనులు వాల్మీకి వెంట కుశ లవులను చూసిన స్ఫురణగలిగి పులకించి పోయేవారు.శిష్య వాత్సల్యంలో ఈయనకు సాటి ఎవరూ ఉండరనికూడా ప్రఖ్యాతి ఉంది. కొత్తగా తన కడకు విద్యార్థియై వచ్చిన నేతివారిని శిక్షణ పూర్తికాలం సహపంక్తిని భోజనం పెట్టి సత్కరించారు. అలాగే అభిన వాగతులైన శిష్యులందరికీ సర్వసదుపాయములను దాసుగారే సమకూర్చేవారు. శిష్యులకు బిడియం పోగొట్టటానికి హరికథకింత ప్రచారము కల్గించివారికి, ఉపాధి చూపించడానికి నడివీధిలో తాను గజ్జెకట్టి నాట్యముచేస్తూ, వారిని పాడమనుచు, తాను తాళంవేయుచు వారిని ఆడుమనుచు అక్కడికక్కడ శిష్యులకు విద్య నూరిపోసేడివారు.దాసుగారి ఇతర ప్రజ్ఞలన్నీ ఒక ఎత్తు. హరికథా కథన కాలక్షేప సంవిధానం రూపొందించి ప్రచారం చేయడం ఒకఎత్తు. అంత్యతాకర్షణీయమై, రమణీయమై, కళాత్మ కమైన ఈ సాధనం సంగీతాన్ని, సాహిత్యాన్ని, నృత్యాన్ని రంగ రించుకొని నారాయణదాసు కృషి ఫలితంగా రూపుదిద్దుకొంది.అందుచేతనే ఆయన 'హరికథా పితామహుడైనాడు'. కవిగా, పండితుడిగా, వైణికుడిగా హిమాలయ శృంగసదృశమైనప్పటికీ ఈయన 'శంభో' అన్న నాదంతో హరిదాసుగా అందుకొన్న కీర్తి కైలాస శిఖరిలా ఉత్తుంగమైంది. అసంఖ్యాకులైన హరిదాసులకు మార్గదర్శియై వారి భుక్తికి ముక్తికి దారి చూపించిన ఉపదేష్టను చేసింది.తిరుపతి వేంకట కవులు 'దాసు నారాయణునకు నీతండు, వీని దాసులెల్ల రొక్క హరిదాసులేగాదు, నిక్కమితని యెడల నాద్రుతి లేనివాడెవడు బుడమి'. అని ప్రసంగవశంగా, స్వభావోక్తిగా ప్రశంసించారు. మదరాసు హైకోర్టు న్యాయవాది శిరోమణి రాయ్ బహాదూర్ శ్రీ పనప్పాకం ఆనందాచార్యులవారి నివాసంలో (జూన్ 1894లో) దాసుగారు 'అంబరీష చరిత్ర' హరికథా గానం చేసారు.విజయనగర ప్రభువులు 'మా దర్బారులోనీవేమైనా సర్వీసు జేయగొరెదవా?అన్న రాజావారి ప్రశ్నకు 'మర్త్యులను గొల్వనొల్లను' అని దాసుగారు సమాధానమిచ్చారట.1923లో కాకినాడ కాంగ్రెసు సమావేశ సందర్భంలో దాసుగారు రుక్మిణీ కళ్యాణము హరికథ చెప్పినప్పుడు ఆ హరికథ విన్న సరోజినీదేవి 'మీనృత్యం అత్యద్భుతంగా ఉంది' అని శ్లాఘించారట. శ్రీ దాసుగారి 'ఉమర్ ఖయాం' విజయనగర మహారాణి ప్రోత్సాహమున రాసినందువల్ల రాణిగారు ఆగ్రంథం అచ్చువేసి డాక్టర్ ఎస్.రాధాకృష్ణగారికి పంపి వారిచే తొలిపలుకు రాయించారట. శ్రీ నారాయణదాసుగారి భక్తిని, శక్తిని శ్రీ చెళ్లపిళ్ల వేంకట శాస్త్రిగారు ఇలా ప్రసంసించారు.ప్రహ్లాద నారద పరాశర పుండరీక.. అన్న పరమ భక్తులలో పరిగణింప తగ్గవాడు. అంతరంగము బహునిర్మలమైంది. ప్రపేదిరే ప్రాక్తనజన్మ విద్యాః అను కాళిదాసోక్తి ఈతనియందు సమన్వయించినట్లు మరియొకరి యందుసమన్వయించదు. దాసుగారు హరికథా బ్రహ్మ. హరికథకుడు అనుమహాబిరుదానికి ఆయన మకుటహారి.'హరికథా' ప్రక్రియ ద్వారా ఆనందం కల్పిస్తూ పురుషార్థ సాధనకవసరమైన విజ్ఞానాన్ని తెలుగు రాష్ట్రాల్లో నాలుగు చెరగులా పండిత పామరులందరికి సుమారు ఆరు దశాబ్దాలకు పైగా పంచి పెట్టి సహస్రచంద్ర దర్శనముచే చరితార్థుడై సిద్ధినొందిన నారా యణ దాసుగారు మనకు చిరస్మరణీయుడు, సదాస్మరణీయుడు. ఇలాంటి సకల కళావిశారదునకు, వరప్రసాదునకు, పుంభావ సరస్వతికి 158వ జయంతి సందర్భంగా తెలుగు జాతి జోహార్లు అర్పించడం ఎంతో సమంజసం.త్యాగరాజుతో నేస్తం కట్టడానికో, లేక విద్యావివాదానికో అన్నట్లు సరిగ్గాత్యాగరాజా స్తమయ తిథియైన పుష్యబహుళ పంచమినాడే నారాయణదాసు గారు స్వర్గలోక గతులైనారు. ఇలాంటి పుంభావ సరస్వతి 'న భూతో న భవిష్యతి'. ●



నారాయణదాసుగారి జయంతి మహోత్సవాలు

# నిర్ణీత షెడ్యూలు ప్రకారమే కాంగ్రెస్ చీఫ్ ఎన్నిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియ కొనసాగుతోంది. పార్టీ ఎన్నికల అథారిటీ ప్రతినిధులు మాట్లాడుతూ షెడ్యూలు ప్రకారమే కొత్త చీఫ్‌ను సెప్టెంబరు 20 నాటికి ఎన్నుకుంటామని వెల్లడించారు. కేంద్ర ఎన్నికల అథారిటీ ఛైర్మన్ మధుసూధన్ మిస్త్రీ మాట్లాడుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక్కటే కాంగ్రెస్ చీఫ్‌ను ఎన్నుకునేందుకు చివరి తేదీని ప్రకటించాల్సి ఉంటుందని, ఎన్నికల తేదీని కూడా వాయిదా వేయాలంటే వర్కింగ్ కమిటీ మాత్రమే ప్రకటిస్తుందని చెప్పారు. సెప్టెంబరు 20వ తేదీలోపు ఏ తేదీనయినా చీఫ్ ఎన్నిక జరుగుతుందన్నారు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ బ్లాక్ కమిటీల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించింది. బ్లాక్ కమిటీలు, జిల్లా కమిటీలు, పిసిసి చీఫ్‌లు, ఎఐసిసి సభ్యుల ఎంపిక పూర్తి అయినందున ఇక కేవలం చీఫ్ ఎన్నికొక్కటే మిగిలి ఉంది. షెడ్యూలుప్రకారమే ముందుకు వెళతామని, ఇప్పటికే ఎన్నికల షెడ్యూలను పార్టీ నాయకత్వానికి పంపించామని, వర్కింగ్‌కమిటీ అభిప్రాయంకోసం వేచిచూస్తున్నామని, ఆమోదం పొందినతర్వాత ప్రకటన జారీ అవుతుందన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాతోపాటు పార్టీ ఉన్నతస్థాయి నాయకులు కూడా కొత్త అధ్యక్షుడిని సెప్టెంబరు 20వ తేదీలోపు ఎన్నుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే జి.23 గ్రూప్ మాత్రం అధ్యక్ష ఎన్నిక పారదర్శకంగా జరగాలని పట్టుబడుతోంది. ఎన్నికలప్రక్రియను నిశితంగాపరిశీలిస్తోంది. జి23 గ్రూపులో రాజ్యసభ మాజీ నేత గులామ్‌నబీ ఆజాద్, డిప్యూటి ఆనంద్‌శర్మ, భూపీందర్‌సింగ్ హూడా, మనీష్ తివారిలు బ్లాక్‌నుంచి వర్కింగ్ కమిటీ స్థాయి వరకూ ఎన్నికలు సహేతుక ప్రక్రియతో నిర్వహించాలని డిమాండ్‌చేస్తున్నారు. ఇప్పటికిప్పుడుచూస్తే పార్టీ అధ్యక్షుడుగా రాహుల్ గాంధీ కొనసాగేందుకు సమ్మతి తెలియజేయలేదు. ఇప్పటికీ సందిగ్ధంలోనే ఉంది. అయితే 2019 మేనెలలో సోనియా గాంధీ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగేందుకు అంగీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం పార్టీ అధ్యక్షపదవినుంచి రాహుల్ గాంధీ తప్పుకుంటున్నట్లుప్రకటించి రాజీనామాచేసారు. ఆసమయంలో కూడా రాహుల్ గాంధీయే కొనసాగాలని వర్కింగ్‌కమిటీనుంచి అన్ని స్థాయిల్లోని నాయకులు పట్టుబట్టినా రాహుల్ మాత్రం తన నిర్ణయానికే కట్టుబడి ఉన్నారు. సీనియర్‌నాయకులు సోనియా వెంటనే జోక్యం చేసుకోవాలని కూడా కోరారు. గాంధీయేతర నేతలే పార్టీ చీఫ్‌గా నియమితులు కావాలన్న ఒక వర్గం డిమాండ్ ఎంతమేర సఫలీకృతం అవుతుందన్నది చెప్పలేనిపరిస్థితి ఉంది. గాంధీ కుటుంబేతరుల్లో సీనియర్ పార్టీ నాయకులుగా చూస్తే ఒక్క రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లోత్‌మాత్రమే కనిపిస్తున్నారు.



## చర్మ వైద్యుడిపై మిజోరం సిఎం కుమార్తె దాడి

### బహిరంగ క్షమాపణ చెప్పిన ముఖ్యమంత్రి జోరామ్‌తంగా

**గువాహతి, ఆగస్టు 21:** మిజోరమ్ ముఖ్యమంత్రి కుమార్తె మిలారి ఛాంగ్తే వైద్యుడిపై చేయి చేసుకోవడంపై వైద్యుల నుంచి వెల్లువెత్తిన నిరసన మేరకు మిజోరమ్ ముఖ్యమంత్రి జోరామ్‌తంగా బహిరంగ క్షమాపణ చెప్పారు. ముఖ్యమంత్రి కుమార్తె మిజో రాజధాని ఐజ్వాల్‌లో ఒక చర్మవ్యాధుల వైద్యునిపై దౌర్జన్యానికి పాల్పడిన విడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండా చికిత్స చేయలేమని వైద్యుడు చెప్పడంతో అసహనానికి గురైన సిఎం కుమార్తె మిలారీ ఆయనపై చేయిచేసుకున్నట్లు విడియోలో కనిపిస్తోంది. క్లినిక్‌లో చికిత్సకు సంప్రదించేందుకు ముందు అపాయింట్‌మెంట్ తీసుకోవాలని కోరడంతో సిఎం కుమార్తె ఆగ్రహం వ్యక్తంచేసింది. ముఖ్యమంత్రి కుమార్తె వైద్యునివద్దకువెళ్లి ఆతడి మొహంపై కొడుతున్నట్లు కనిపిస్తోంది. ఇతరులు ఆమెను వెనక్కితీసుకువచ్చే ప్రయత్నంకూడా చేస్తున్నారు. రెండురోజులక్రితం ఈ విడియో వైరల్ కావడంతోముఖ్యమంత్రి, ఆయన కుటుంబంపై సోషల్‌మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. భారతీయ వైద్యులసంఘం మిజోరమ్ యూనిట్ నిరసన ప్రదర్శనను నిర్వహించింది. ముందురోజే నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈసంఘటనలు తెలుసుకున్న ముఖ్యమంత్రిజోరామ్‌తంగా బహిరంగక్షమాపణ చెప్పారు. తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌పై జరిగిన సంఘటన పట్ల ఎంతో విచారం వ్యక్తంచేస్తున్నటు ప్రకటించారు. తన కుమార్తె అయినా సరే ఇటువంటి వైఖరిని సహించబోనని స్పష్టంచేసారు.

## కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీకి

# ఆనంద్‌శర్మ గుడ్‌బై



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఆనంద్‌శర్మ హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌పదవికి రాజీనామాచేసారు. ఆయన ఆపదవినుంచి వైదొలుగుతున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి లేఖరాసారు. అంతేకాకుండా తనకు పదవులకంటే ఆత్మగౌరవం ముఖ్యమని అందులో రాజీపడలేనని ఆయన స్పష్టంచేసారు. తనను ఇప్పటివరకూ సీనియర్ నేతగానే గుర్తించలేదని, అలాగే పార్టీపరంగా కీలకమైన, అత్యంతప్రాధాన్యత కలిగిన సమావేశాలకు కూడా తనను పిలవలేదని, సంప్రదించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలోని అభ్యర్థులకోసం తాను ప్రచారంచేస్తానని వెల్లడించారు కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ రాజ్యసభ డిప్యూటీ నేత కూడా అయిన ఆనంద్‌శర్మను హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌గానియమించారు.

జమ్ముకాశ్మీర్ నేత గులాంనబీ ఆజాద్, ఆనంద్‌శర్మ ఇద్దరూ కూడా జి23 గ్రూపు అసమ్మతి నేతల్లో కీలకమైనవారుగా నిలిచిన సంగతి తెలిసిందే. పార్టీ నాయకత్వం, హైకమాండ్ తీసుకుంటున్న నిర్ణయాలపై వారు తరచూ విమర్శలుచేసిన సంగతి తెలిసిందే. ఈగ్రూపులో దాదాపుగా వృద్ధనేతలే ఉన్నారు. భూపిందర్‌సింగ్ హూడా, మనీష్ తివారిలు కూడా బ్లాక్‌నుంచి హైకమాండ్‌వదరకూ ఎన్నికలునిర్వహించాలని కోరుతూ వచ్చారు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకిసైతం ఎన్నికలు నిర్వహించాలనిసూచించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో అత్యున్నత స్థాయి నాయకునిగా ఎదిగిన ఆనంద్‌శర్మ తనకు ఆత్మగౌరవం ముఖ్యమని అందులో రాజీపడలేనని తేల్చిచెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపినుంచి ఎలాగైనా అధికారం చేపట్టాలని కసరత్తులుచేస్తోంది. 1982లో తొలిసారి శర్మ అసెంబ్లీ ఎన్నికల్లోపోటీచేసారు. ఆ తర్వాత రాజ్యసభ టికెట్ పొందారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1984లో ఆయనకు రాజ్యసభ స్థానం కల్పించారు. అప్పటినుంచి ఆయన రాజ్యసభకు నామినేట్ అవుతూనే వచ్చారు. అంతేకాకుండా పార్టీలో అనేక కీలకపదవులు కూడా నిర్వహించారు. ఇపుడు ఏకంగా హైకమాండ్‌పైనే తన నిరసన గళం వినిపించారు.

## గోధుమ దిగుమతుల ప్రతిపాదన ఏదీ లేదు

### అంతర్జాతీయ మీడియా కథనంపై కేంద్రం స్పందన

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** విదేశాలనుంచి భారత్ గోధుమలు దిగుమతిచేసుకునే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్రం ఆదివారం స్పష్టం చేసింది. ఉత్పత్తిలో కోత విధించడం వల్ల ధరలు పెరగడం, ఆపై వేసవి వడగాడ్పుల కారణంగా దిగుమతులకై విదేశాలనుంచి గోధుమలు దిగుమతి చేసుకునేందుకు భారత్ నిర్ణయించిందన్న ఒక అంతర్జాతీయ ఆంగ్లపత్రిక కథనాన్ని ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. గోధుమలు దిగుమతిచేసుకునే ప్రణాళిక ఏదీలేదని దేశీయ అవసరాలకు సరిపడా గోధుమ నిల్వలున్నాయని ఎఫ్‌సిఐలో సరిపడే నిల్వలున్నట్లు కేంద్ర ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖ తన ట్విట్టర్ పోస్టులో ప్రకటించింది. 2022లో భారత్ 106.84మిలియన్ టన్నుల గోధుమలు దిగుబడి సాధించిందని, అంతకుముందు



సంవత్సరం 106.41 మిలియన్ టన్నుల కంటే కొంత పెరిగిందని వెల్లడించింది. అమెరికా వ్యవసాయం విదేశీ వ్యవసాయ సేవల విభాగం కూడా భారత్ 99 మిలియన్ టన్నులు దిగుబడి సాధిస్తుందని అంచనావేసింది. అయితే వేసవి వడ గాడ్పుల కారణంగా 95 మిలియన్ టన్ను లకు తగ్గుతుందని కూడా వెల్లడించింది. దేశీయంగా గోధుమ ధరలు రికార్డుస్థాయిలో ఉన్నాయి. టన్నుకు 24,309 రూపాయలుగా వెల్లడించారు. గత మే 14న గోధుమల ఎగుమతులపై నిషేధం ప్రకటించిన నాటిదరలకంటే 15 శాతం పెరిగాయి. గోధుమల కొనుగోళ్లను ప్రభుత్వం తగ్గించడం, స్థానికంగా ధరలు పెరగడం వంటివాటివల్ల ఉత్పత్తి తగ్గిందని అంతర్జాతీయ సంస్థలు అంచనావేసాయి. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా దిగుబడిలేదని, 95 మిలియన్ టన్నులు మాత్రమ ఉంటుందని ట్రేడర్లు కూడా చెపుతున్నారు. ఏడాదిక్రితం ఉన్న 18.8 మిలియన్ టన్నులనుంచి చూస్తే 57శాతం తగ్గిందని రైతు సంఘాలు చెపుతున్నాయి. గోధుమల దిగుమతులపై 40శాతం విధించే సుంకాన్ని రద్దుచేసింది. అలాగే ట్రేడర్లు తమ వద్ద ఉంచుకునే గోధుమనిల్వలపై కూడా పరిమితులు విధించింది. దీనితో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. ఈ చర్యలతో గోధుమ ధరలు దిగివస్తాయని భావించింది. 2022 పంటసీజన్‌కుగాను ధాన్యం కూడా 130.29 మిలియన్ టన్నులు ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. గత ఏడాది 129.66 మిలియన్ టన్నులనుంచి మరింత దిగుబడి పెరుగుతుందని అంచనావేసింది.

# లోన్‌యాప్‌లతో రూ.500 కోట్లు చైనాకు తరలింపు

## 22 మంది నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** లోన్‌యాప్‌ల సాయంతో 500 కోట్లరూపాయలమేర దోపిడీ రాకెట్ దర్యాప్తులో పోలీసులు ఇప్పటివరకూ 22 మందిని అరెస్టుచేసారు. ఈ రాకెట్‌ను చైనీయులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సుమారు 100కుపైగా అప్లికేషన్లను వినియోగించి కస్టమర్ల కీలక సమాచారాన్ని సైతం సంగ్రహించి ఇతరులకు విక్రయిస్తున్నట్లు తేలింది. చైనా, హాంకాంగ్‌ల్లోని సర్వర్లకు అప్‌లోడ్‌చేస్తున్నట్లు ఒక సీనియర్‌పోలీస్ అధికారి వెల్లడించారు. ఢిల్లీపోలీసులు ఈ ముఠాకు సంబంధించి కొందరుకీలక వ్యక్తులను అరెస్టుచేసారు. ఈ రాకెట్ నెట్‌వర్క్ ఢిల్లీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు సైతం విస్తరించింది. లక్నోకేంద్రంగా ఏర్పాటుచేసుకున్న కాల్ సెంటర్‌ద్వారా ఈ కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ల సాయంతో చిన్నచిన్న మొత్తాలను రుణాలుగా ఇవ్వడం ప్రారంభించింది.

ఒకసారి కస్టమరు ఈ అప్లికేషన్లను డౌన్‌లోడ్‌చేసుకున్న వెంటనే యాప్‌నుంచి అనుమతులు సాధించిన వెంటనే నిమిషాల్లోనే వారి ఖాతాకు రుణమొత్తం జమ అవుతుందని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఈ గ్యాంగ్ కస్టమర్లను వేరువేరు నంబర్లనుంచి ఫోన్లుచేసి రుణాలను బోగస్ ఐడిలసాయంతో పొందారని బెదిరిస్తూ వారినుంచి సొమ్ములు గుంజుతున్నట్లు తేలింది. అంతేకాకుండా మార్ఫింగ్‌చేసిన వారి నగ్నచిత్రాలను బైటపెడతామని, ఇంటర్నెట్‌లో అప్‌లోడ్‌చేస్తామని బెదిరిస్తూ వారినుంచి భారీ మొత్తంలోసొమ్ములు గుంజుతున్నారు. సమాజంలో తలెత్తుకు తిరగలేమన్న భయంతో కస్టమర్లు వారు కోరిన సొమ్మును ఇస్తున్నారని ఆసొమ్మును హవాలా మార్గంలో చైనాకు పంపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. లేదా క్రిప్టోకరెన్సీ రూపంలో తరలిస్తున్నట్లు గుర్తించామని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ గ్యాంగ్ లెక్కకుమించిన ఖాతాలనునిర్వహిస్తూ ఒక్కొక్క ఖాతాకు రోజుకు ఒక కోటి రూపాయలయినా రాబట్టిందని తేలింది. ఈ యాప్‌లు క్యాష్ పోర్ట్, రూపీవే, లోన్ క్యూబ్, వావ్‌రూపీ, స్మార్ట్ వ్యాలెట్, గైంట్ వ్యాలెట్, హిరూపీ, స్విఫ్ట్‌రూపీ, వాలెట్‌విన్, ఫిష్‌క్లబ్, యీకాష్, ఐయామ్‌లోన్; గ్రోట్రీ, మ్యాజిక్ బ్యాలెన్స్, యోక్యాష్; ఫార్చ్యూన్ ట్రీ, సూపర్‌కాయిన్; రెడ్‌మ్యాజిక్ వంటి యాప్‌లున్నాయి. సుమారు 51 మొబైల్‌ఫోన్లు, 25 హార్డ్ డిస్క్‌లు, తొమ్మిది ల్యాప్‌టాప్‌లు, 19 డెబిట్, క్రెడిట్‌కార్డులు, మూడుకార్లు, నాలుగు లక్షల నగదును పోలీసులు రికవరీచేసారు.

చైనీయుల తరపున ఈ రాకెట్‌ను నిర్వహించినట్లు నిందితులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి కొందరు చైనీయులను కూడా పోలీసులు గుర్తించి వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరంచేసారు. పోలీసులు దాడులతో ఈ మాఫికా తమ రికవరీ కాల్‌సెంటర్లను పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు తరలించాయి. ఇప్పటివరకూ 500 కోట్ల వరకూ ఈ విధంగా చైనాకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# యజమానిని హత్యచేసి మృతదేహంతో సెల్ఫీ

### బీహార్ యువకుడు ఢిల్లీలో ఘాతుకం



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఒక ఇంట్లో అద్దెకుంటున్న లీజుదారుడు ఇంటి యజమానిని హత్యచేసి పైగా మృతదేహంతో సెల్ఫీ తీసుకుని మరీ వెళ్లిపోయాడు. బీహార్‌కు చెందిన పంకజ్‌కుమార్ అనే వ్యక్తి ఈనెల ఐదవ తేదీ సురేష్ ఇంట్లో అద్దెకు దిగాడు. ఆతడు రోజూ మద్యంసేవించి ఇంటికి రావడంపై యజమాని సురేష్ ఆగ్రహం వ్యక్తం చేసి తిట్టేవాడు. ఈనెల 9న కూడ ఆ పంకజ్ కుమార్‌మద్యం తాగి ఇంటికి రాగా సురేష్ నిలదీశాడు. దాంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈనేపథ్యంలో పంకజ్‌కుమార్ సురేష్ తలపై సుత్తితో కొట్టి హత్యచేసాడు. అనంతరం మృతదేహంలో సెల్ఫీతీసుకున్నాడు. మృతుడివద్ద ఉన్న మొబైల్‌ఫోన్; ఐడి కార్డు తీసుకుని అక్కడినుంచి పరారయ్యాడు. తర్వాతరోజు పంకజ్‌కుమార్ సురేష్‌కుమారుడు జగదీష్‌కు ఫోన్‌చేసాడు. ఆతడి తండ్రితో రాత్రి గొడవజరిగిందని, ఆయన తనను బూతులు తిట్టడంతో తాను మనస్తాపం చెంది ఇంటిని ఖాళీచేసినట్లు చెప్పాడు. అయితేనాలుగురోజుల్లోనే ఇంటిని ఖాళీచేయడంపై అనుమానించిన జగదీష్ ఇంటి మొదటి అంతస్తులోని అద్దెగదిలోకి వెళ్లిచూస్తే తండ్రిసురేష్ మరణించి ఉండటంచూసి షాక్ అయ్యాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసాడు. దాంతోనిందితుడు పంకజ్‌ను పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్‌చేసి కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జార్ఖండ్ బ్యారేజి నీటివిడుదలతో రెండు ఒడిశా జిల్లాల్లో వరద బీభత్సం

**భువనేశ్వర్, ఆగస్టు 21:** ఒడిశాప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ప్రజలకు హెచ్చరికలు జారీచేసింది. సువర్ణరేఖ నదీబేసిన్‌లో భారీ ఎత్తున వరదలు సంభవిస్తుండటంతో బాలాసోర్, మయూర్‌బంజ్ జిల్లాల్లో వరదనష్టం భారీ ఎత్తున ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



హెచ్చరించింది. అకాల వర్షాలు వరదల కారణంగా ప్రజలు ఈ రెండుజిల్లాల్లోను ఎక్కువ మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటివరకూ వరదలకు పది మంది చనిపోయారు. వీరిలో ఒక గోడకూలిన కారణంగా ఐదుగురు చిన్నారులు కూడా చనిపోయారు. అలాగే జార్ఖండ్ రాష్ట్రంలోకూడా ఆరులక్షల క్యూసెక్కుల నదీజలాలను గాలుదిహి బ్యారేజ్‌లో 16 గేట్లను ఎత్తివేసి బయటకు వదిలారు. జార్ఖండ్, ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలు భారీ వర్షాలను చవిచూసాయి. ఈ కారణంగా జార్ఖండ్ బ్యారేజి గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదిలివేసింది. దీనికితోడు బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో భారీ వర్షాలు సంభవించాయి. 2008లో బాలాసోర్‌జిల్లాలో భారీ వరదలు సంభవించాయి. నాలుగు లక్షల క్యూసెక్కుల నీటిని జార్ఖండ్ వదిలివేయడంతో ఈ జిల్లాలో అపారనష్టం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నంనుంచి మరింత ఉపద్రవంగా మారింది. ఈ రెండుజిల్లాల్లోని లోతట్టుప్రాంతాలప్రజలను సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఆదేశాలతో పునరావాస కమిషనర్ జిల్లా కలెక్టర్లను బాలసోర్‌లోనే ఉండి అత్యవసరపరిస్థితిని సమీక్షించాలని సువర్ణరేఖ నది వరదలనుంచి ప్రజలను సురక్షితప్రాంతాలకు యుద్ధప్రాతిపదికన తరలించాలనికోరారు. విద్యుత్‌మంత్రి ప్రతాప్ కేసరిదేవ్‌ను బాలసోర్‌జిల్లాలోనే ఉండి పరిస్థితిని సమీక్షించాలని సిఎం ఆదేశించారు. జమ్‌సోలా ఘాట్‌లో నీటిమట్టం పెరుగుతోంది. 53.18 మీటర్లకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నదని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని వైతరణినదిపరంగాకూడా ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తోంది. 18.95 మీటర్ల ఎత్తున ఉన్నట్లు అధికారులు తెలిపారు. అఖుపాదా ప్రాంతాల్లో మరింత ఉధృతంగా వరదలున్నట్లు తేలింది. భద్రక్, జైపూర్‌జిల్లాలను కూడా అప్రమత్తంచేసారు. మహానంది నది వ్యవస్థకు సంబంధించి వరదపరిస్థితి అంత ఉధృతంగా లేకపోయినాప్రజలను అప్రమత్తం చేసారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 11,539, మృతులు 43

### దేశవ్యాప్తంగా బాధితుల సంఖ్య 4,43,39,429


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ఆగస్టు 21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,539కేసులు నమోదయ్యాయి. 43మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,39,429కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,12,218మంది కోలుకోగా 99,879మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,332కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,82,551కి చేరగా, 79,22,492మంది వరకు కోలుకున్నారు. 1,48,193మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో పాజిటీవ్ కేసుల సంఖ్య 67,43,298కి చేరగా 66,64,821 మంది కోలుకున్నారు. 70,703మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,40,111కి చేరింది. అందులో 39,89,451మంది కోలుకున్నారు. 40,208మంది మరణించారు. తమిళనాడులో బాధితుల సంఖ్య35,62,719కి చేరగా 35,18,599 మంది కోలుకున్నారు. 38,033 మంది మరణించారు.

# ఒకేరోజు 4.50 లక్షల మందికి కొవిడ్

## ప్రపంచంలో 60.07 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 64.71 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, ఆగస్టు 21:** ప్రపంచ దేశాల్లో కరోనా వ్యాప్తి మరింత తీవ్రతరం అవుతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు వెలుగులోకి వస్తున్నాయి. గడచిన 24 గంటల్లో 4.50లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పది లక్షల జనాభాలో 77,062 మందికి కరోనాసోకి 830 మంది మృతిచెందారు. ఆదివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 60.07కోట్లమందికికరోనాసోకి వారిలో 64.71 లక్షలమంది మృతిచెందారు. మరో 43,933 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 57.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.94 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో



సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.98 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 18.95 లక్షలమంది చనిపోయారు. మరో 9400 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.27 కోట్లకు పైగా నమోదుకాగా మరో 51.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.32కోట్లమందికిపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 15.17 లక్షలమంది మృతిచెందారు. మరో 9659 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 17.98 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో 17.09 లక్షలమంది చనిపోయారు. మరో 74.17 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.32కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.22 లక్షలమంది చనిపోయారు. మరో 10,559 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.11కోట్లవరకూ ఉన్నాయ. మరో 8.68 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 2,57,285 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,02,499 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.19 కోట్లకుపైగా కేసులుంటే వారిలో 18,729 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,89,410 మంది ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నారు.

# ఘాజీపూర్ సరిహద్దులో రైతు నేత తికాయిత్ అడ్డగింత

### ఢిల్లీలోని మధువిహార్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రైతు నాయకుడు రాకేష్ తికాయిత్‌ను ఢిల్లీపోలీసులు ఘాజిపూర్ సరిహద్దులోనే అదుపులోనికితీసుకున్నారు. నిరుద్యోగ ర్యాలీలో పాల్గొనేందుకు ఆయన దేశరాజధానికి వస్తుండటంతో జంతర్‌మంతర్ ర్యాలీలో ఆయన పాల్గొనకుండా పోలీసులుఆంక్షలుప్రకటించారు. భారతీయ కిసాన్‌యూనియన్ ప్రతినిధి సంయుక్త కిసాన్‌మోర్చానేతను ఘాజీపూర్ సరిహద్దుల్లోనే అదుపులోనికి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మధువిహార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడినుంచి వెంటనే వెనక్కి వెళ్లిపోవాలంటూ ప్రత్యేక పోలీస్ కమిషనర్ దీపేంద్ర పాథక్ ఆయనకు సూచించారు. డిసిపి అదుపులో ఉన్న తికాయిత్ పోలీసుల విజ్ఞప్తిని అంగీకరించి పూర్తిస్థాయి ఎస్కార్టుతో వెనక్కివెళ్లిపోయారని తెలిపారు.




అనుమతులు లేకుండా సమూహాలు రావడంపై ఆంక్షలుప్రకటించిన ఢిల్లీపోలీసులు ఇతర రాష్ట్రాలనుంచి వస్తున్న నేతలను అడ్డగించారు. తికాయిత్ ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రం ఆదేశాలను అనుసరించి పోలీసులు కొనసాగుతున్నారని విమర్శించారు. రైతుల వాణిని ప్రభుత్వం అణిచివేయలేదని తన అరెస్టుతో కొత్త విప్లవం వస్తుందన్నారు. తుదిశ్వాసవరకూ పోరాటం కొనసాగిస్తానని అన్నారు. తలొగ్గనని, ఉద్యమం ఆపేది లేదని, అలిసిపోయేది లేదని తికాయత్ హిందీలో ట్వీట్‌చేసారు.

తికాయిత్‌ను అదుపులోనికి తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని ఆప్ నేత గోపాల్‌రాయ్ విమర్శించారు. సోమవారం సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాలు మహాపంచాయత్‌ను జంతర్‌మంతర్‌లోనే నిర్వహిస్తున్నాయి. ఢిల్లీకి టిక్రీ సరిహద్దుల్లోను, ఘాజీపూర్ సరిహద్దుల్లోను భద్రతనిమిత్తం స్థానిక ఇతర రాష్ట్రాల పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు తేలింది.

# కెకె లైన్లో ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెనుప్రమాదం

## తైడా-చిమిడిపల్లి రైల్వేస్టేషన్ల మధ్య విద్యుత్ లైన్‌పై పడిన భారీ వృక్షం

### చీకట్లో పరుగులు తీసిన ప్రయాణికులు



**ప్రభాతవార్త, అరకు :** కొత్తవలస-కిరండోల్ (కెకె) లైన్‌లో విశాఖపట్నం నుంచి కిరండోల్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు పెనుప్రమాదం తప్పింది. అర్ధరాత్రి సమయంలో రైలులో భారీ వృక్షం ఒకటి కూలడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయంతో రైతు దిగి కటిక చీకట్లోనే పరుగులు పెట్టారు. కిరండోల్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం రాత్రి విశాఖ నుంచి బయలుదేరింది. అర్ధరాత్రి అనంతగిరి మండలం తైడా-చిమిడిపల్లి స్టేషన్ల మధ్యలో ప్రయాణిస్తుండగా ఆకస్మికంగా పెద్ద వృక్షం ఒకటి రైలు విద్యుత్ లైన్‌పై కూలిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయాందోళనతో చీకటిలో పరుగులు తీశారు. ఓ వైపు చిమ్మచీకటి, చుట్టూ అడవి కావడంతో ప్రయాణికులు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కిందకి దిగారు. విషయం తెలుసుకున్న రైల్వేశాఖ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, రైలు విద్యుత్‌లైన్‌పై పడిన భారీ చెట్టును తొలగించి విద్యుత్ లైనును పునరుద్ధరించారు. దీంతో మూడు గంటల తరువాత రైలు ముందుకు కదలడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి ఠాకూర్

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మను కేంద్ర క్రీడలు, యువజన, సమాచార శాఖ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు, ప్రసాదాలు, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జ్ఞాపికలను అందజేశారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం**

దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఆగిరిపల్లికి పువ్వాడ నాగ వెంకట సత్యసాయిబాబా, రమాదేవి కుటుంబ సభ్యులు రు.1,00,116లను విరాళంగా అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**మనోహరంగా ధర్మపథం**

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే ధర్మపథంలో భాగంగా దుర్గమ్మను పలు దేవతలను కీర్తిస్తూ సాగిన గానామృతానికి అనుగుణంగా నృత్యకళాకారులు మనోహరంగా నర్తించి ఆహూతులను అలరించారు.



కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్‌కు శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందస్తున్న అధికారులు, అర్చకస్వాములు

## తిరుపతిలో బాలికపై అత్యాచారం

### ఫోక్సో కేసులో ఇద్దరు అరెస్టు

**తిరుపతి, ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో రోజురోజుకూ అమ్మాయిలు, యువతులపై కామాంధులు వికృత చేష్టలకు పాల్పడుతూ, మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు. తిరుపతి నగరంలో బాలిక (14)పై ఇద్దరు యువకులు మద్యం మత్తులో లైంగికంగా వేధించి అత్యాచారం చేశారు. దీంతో ఆ బాలిక ఏడు నెలల గర్భవతి అయింది. ఈ సంఘటనపై తిరుపతి జిల్లా పడమర డిఎస్పి కె.నరసప్ప, ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్రరెడ్డి కేసు నమోదు చేశారు. బాధిత బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఫోక్సో కేసు నమోదుచేసి నిందితులు కె.మధుసూదనరావు, ఎస్.వెంకటేశ్‌లను ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. ఫోక్సో కేసు నమోదు, నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మహిళ కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి డిఎస్పి నరసప్పను కోరారు. ప్రసూతి ఆస్పత్రిలో చికిత్స పొందుతన్న బాలికను పరామర్శించి వివరాలు సేకరించనున్నారు. ఎంఆర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణకు ప్రత్యేక హరితహారం



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణకు ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్ర మాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి హైదరాబాద్‌లోని కొత్తగూడ బొటాని కల్ గార్డెన్‌లో మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, అటవీ శాఖ స్పెషల్ శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియల్, అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, ఎండి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దినోత్స వాలను దేశంలోనే ఇంత ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే నని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణకు హరితహారం నిర్వహిస్తు న్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వాళ్లు ఒక్కరోజే 75 లక్షలు మొక్కలు నాటుతున్నామని చెప్పారు. హరితహారంలో భాగంగా అన్ని పట్టణ ప్రాం తాలలో అర్బన్ ఫారెస్ట్ పార్కులలో మొక్కలు నాటడం జరుగుతుం దన్నారు. గతంలో న్యాయ వివాదంలో ఉన్న బొటానికల్ గార్డెన్ సమస్యను సీఎం కేసీఆర్ చొరవతో పరిష్కరించుకుని ఇప్పుడు దేశంలోనే అద్భుతమైన అర్బన్ ఫారెస్ట్ పార్కుగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. బొటానికల్ గార్డెన్ దగ్గర విజిటర్స్ కోసం ప్రత్యేకంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి వాకింగ్ సిగ్నల్ ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

# జగన్ సర్కార్‌కు విఆర్వో అధికారుల కృతజ్ఞతలు

● రాష్ట్రవ్యాప్తంగా వారి సమస్యల పరిష్కారానికి వినతి

**విజయవాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విఆర్ఓలకు సంబంధించి 154 జిఒ అమలుకు నిర్ణయించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ విఆర్ఓ ఆఫీసర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఓల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పలు సమస్యలను ప్రస్తావించగా సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రమోషన్ జిఒ 154 ప్రకారం అన్ని జిల్లాల్లో విఆర్ఓల నుండి సీనియర్ సహాయకులుగా సుమారు 400 పొందడం, అమెండ్‌మెంట్ జిఒ 64 అమలు తాము చేసిన కృషిని వివరించారు. అలాగే తక్కిన తమసమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతించారు. గ్రేడ్-2 విఆర్ఓలకు ట్రైనింగ్‌తో సంబంధం లేకుండా వెంటనే ప్రొహిబిషన్ డిక్లేర్ చేసి పేస్కేల్ అమలు చేసి బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. మృతి చెందిన విఆర్ఓల కుటుంబ సభ్యులకు వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో జిల్లాలు పెరిగి 26 జిల్లాలయిన తరువాత ఖాళీగా వున్న సీనియర్ సహాయకుల పోస్టులను విఆర్ఓలతో భర్తీ చేయాలన్నారు. విఆర్ఓలకు బయోమెట్రిక్ విధానం తొలగించి అదర్స్‌లో గ్రామ/వార్డు సచివాలయాల్లో మెట్రిక్ విధానం అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలు చేయాలని, ఇంకా పూర్తి చేయని జిల్లా కమిటీ నియామకాలు త్వరగా పూర్తి చేయాలని, పార్ట్‌టైం విఆర్ఓలుగా పదవీ విరమణ చేసిన వారికి రైస్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా వున్న 15వేల మంది విఆర్ఓలకు గ్రేడ్-1, 2 భేదం లేకుండా గ్రేడ్ విధానం తొలగించి అందరిని విఆర్ఓలుగా పరిగణించాలని, విఆర్ఎలుగా పనిచేస్తున్న అర్హులైన వారిని విఆర్ఓలుగా నియమించాలని, విఆర్ఎలకు డిఎ రు.300లను రికవరి లేకుండా ఇవ్వాలని కోరారు. అలాగే బియాండ్ ఎస్ఎల్ఎ లో సర్టిఫికెట్స్ మరియు మ్యుటేషన్స్ ఫైల్స్ వస్తే కనీసం సంజాయిషీ అడగకుండా కొంతమంది అధికారులు విఆర్ఓలను సస్పెండ్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్షులు,, పలు జిల్లాలకు చెందిన గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న బిహెచ్ రవీంద్రరాజు

## హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు గుంటూరులో ఘనస్వాగతం



ఆదివారం విశ్వయోగి విశ్వంజీని కలిసిన హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**గుంటూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు నగరానికి విచ్చేసిన హార్యానా గవ ర్నర్ బండారు దత్తాత్రేయకు ఆదివారం ఇక్కడ ఘన స్వాగతం పలికారు.. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి ప్రభా కర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛా లు అందించి స్వాగతం పలికారు.. అనంతరం హర్యా నా గవర్నర్ బం డారు దత్తాత్రేయ కృష్ణనగర్‌లోని విశ్వమంది రంలో శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్‌ను దర్శించుకుని ఆశీర్వా దం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ నారాయణ, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# షాక్ ఇచ్చిన నిషేధం

విద్యుత్ బకాయిల్లో 80 శాతం వసూళ్లు
రూ.5,100 కోట్ల నుండి రూ.1,037 కోట్లకు తగ్గుదల
బకాయిలు చెల్లింపు, వివాద పరిష్కారంలో డిస్కంలు
ఇంకా 5 రాష్ట్రాలపై కొనసాగుతున్న బ్యాన్

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్లపై నేషనల్ గ్రిడ్‌ను నడుపుతున్న పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (పిఒఎస్ఒసిఒ (పోసోకో)) ఇచ్చిన షాక్‌తో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాం తాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) నుండి 80 శాతం మేర బకాయిలు వసూలు అయ్యాయి. కొన్ని రాష్ట్రాల పంపిణీ సంస్థలు బకాయిల సొమ్మును చెల్లించగా, మరికొన్ని రాష్ట్రాలు వివాద పరిష్కార మార్గాన్ని ఎంచుకోవడంతో పవర్ ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేసిన విద్యుత్‌కు సంబంధించిన బకాయిలు తగ్గిపోయాయి.

గురువారం నాటికి దేశంలోని 13 రాష్ట్రా లకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 5,100 కోట్ల రూపాయల మేర బకాయిలు రావాల్సి ఉండగా, పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ లావాదేవీలు నిర్వహించ కుండా వాటిపై బ్యాన్ విధించడంతో ఆదివారం నాటికి 4,063 కోట్ల రూపాయలు వసూలు అయ్యాయి. ఇంకా 5 రాష్ట్రాల నుండి 1,037 కోట్ల రూపాయల చొప్పున వసూలు కావాల్సి ఉన్నట్లు పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మిజోరం, జార్ఖండ్, బీహార్, రాజస్థాన్, మహా రాష్ట్ర, కర్ణాటక, చత్తీస్‌గఢ్, జమ్ము కశ్మీర్, మణిపూర్ రాష్ట్ర డిస్కంలు కొన్నేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో పవర్ ఎక్స్ఛేంజీల్లో స్వల్ప కాలానికి విద్యుత్ కొనుగోలు చేయ కుండా పిఒఎస్ఒసిఒ నిషేధం విధించింది. ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉంటాయని డిస్కంలు భావించాయి. అంతేకాకుండా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందని భయపడ్డ డిస్కంలు వెంటనే బకాయిలను చెల్లించగా, మరికొన్ని వివాదాలను పరిష్కరించుకున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్, మణిపూర్, జార్ఖండ్, కర్ణాటక వంటి రాష్ట్రాలు బకాయిలను చెల్లించాయి. అలాగే రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాల మేరకు బకాయిలను తీర్చేసినట్లు మహారాష్ట్ర డిస్కంలు తెలిపాయి. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు బకాయిలు చెల్లించినా, ప్రాప్తి పోర్టల్‌లో అప్‌డేట్ కాకపోవడంతో జనరేటర్లకు బకాయిలు ఉన్నట్లు చూపడంతో ఆయా రాష్ట్రాలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశాయి.

చివరకు పిఒఎస్ఒసిఒ అధికారులు పోర్టల్‌ను అప్‌డేట్ చేయించి లెక్కలను సరిచూసుకోగా వాటి మధ్య ఏర్పడిన వివాదం పరిష్కా రం అయింది. అయితే మధ్యప్రదేశ్, జమ్ము కశ్మీర్, రాజస్థాన్, మిజోరాం, తమిళనాడు రాష్ట్రాల డిస్కంలు విద్యుత్ బకాయిలను చెల్లించాల్సి ఉండడంతో వాటిపై నిషేధం కొనసాగుతోంది. కాగా తాజాగా బకాయిలు పద్ద వాటికి సంబంధించి వివిధ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థల నుండి దాదాపు లక్ష కోట్ల రూపాయల వరకూ బకాయిలు చెల్లించాల్సి ఉందని పిఒఎస్ఒసిఒ అధికా రులు వెల్లడించాయి. మరోపక్క 8 రాష్ట్రాల డిస్కంల బకాయి సమస్య పరిష్కారం కావడంతో మూడు పవర్ ఎక్స్ఛేంజీలైనఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజీలో (ఐఈఎక్స్), పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందూస్తాన్ పవర్ ఎక్స్ఛేంజ్ (హెచ్‌పిఎక్స్)లకు సంబంధించి రియల్ టైమ్ మార్కెట్ (ఆర్‌టిఎం)లో విద్యుత్ యూనిట్ ధరలు గరిష్టానికి చేరుకున్నాయి. గురువారం రాత్రి యూనిట్ ధర 7 రూపాయలు ఉం డగా, అది ప్రస్తుతం 12 రూపాయలకు చేరుకుంది. ఈ సెగ్మెంట్లో సగటు యూనిట్ ధర 4.16 రూపాయల నుండి 5.46 రూపాయలకు పెరగడం విశేషం.

# దళితనేత నివాసంలో అమిత్‌షా ఆతిథ్యం



**హైదరాబాద్ (సంజీవరెడ్డి నగర్), ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో అధికారంలోకి రావాలనే ఆలోచనతో బిజెపి అగ్రనాయకత్వం పకడ్బందీగా అడుగులు వేస్తుంది. ఉప ఎన్నికల్లో వరుస విజయాలతో దూకుడు మీదున్న బిజెపి నేతలు మునుగోడు బైపోల్‌ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం మునుగోడులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తుండటంతో పార్టీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి తెలంగాణాలో విచ్చేవారు. ఈ సందర్భంగా మును గోడుతో పాటు పార్టీ శ్రేణుల్ని ఉత్తేజపరిచేందుకు ఆయన ముందుగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మోండా డివిజన్‌లోని శ్యామూర్తి నగర్‌లో నివాసం ఉం టున్న బిజెపి దళిత కార్యకర్త గత 30 సంవత్సరాలుగా బిజెపిలో కొనసాగుతున్న టువంటి సత్యనారాయణ నివాసానికి అమిత్‌షా వెళ్ళి ఆతిథ్యాన్ని స్వీకరించారు. భోజనం చేసిన అమిత్‌షా అనంతరం బ్లాక్ టీ తాగుతూ 20 నిముషాల పాటు సత్యనా రాయణ కుటుంబం గురించి, వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు.

**తెలంగాణలో కెసిఆర్ అబద్ధాలతో పబ్బం గడుపుతున్నాడు : సత్యనారాయణ:** తెలంగాణ సాధించడానికి సబ్బండ వర్గాలు కృషి చేశాయని, తెలంగాణ సాధించిన తరువత దళితుల్ని ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి మాట తప్పారని అన్నారు. తెలంగాణాలో కెసిఆర్ అబద్ధాలతో పబ్బ గడుపుతున్నాడని అన్నారు. అలాగే దళితులకు మూడు ఏకరాల భూమిని ఇస్తానని చెప్పి మాట తప్పారని ప్రస్తుతం కూడా దళితబంధు అనే పథకాన్ని ఆశ చూపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, మహంకాళి జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యామ్ సుందర్‌గౌడ్, మొండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా తదితరులు పాల్గొన్నారు.

## నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థికి ఘనస్వాగతం

**మంగళగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** నోబెల్ బహుమతి గ్రహీత, సామాజిక ఉద్యమ కారుడు కైలాష్ సత్యార్థికి ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.. నీరుకొండలోని ఎపి




ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్, మీడియా కమ్యూనికేషన్స్ విభాగం డైరెక్టర్ నందకుమార్, సిఎల్పీ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 40 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రొఫెసర్లు ఎయిర్‌పోర్టుకు చేరుకుని పుష్పగుచ్ఛాలు అందించి సత్యార్థికి సాదర స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం 11 గంటలకు యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో 'భవిష్యత్ తరాలకు యువ నాయకత్వం' అంశంపై సత్యార్థి ప్రసంగించనున్నారు.

# ఈ యేడాది రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాలు

దేశవ్యాప్తంగా 315.72 మిలియన్ టన్నుల ఉత్పత్తి
130.29 మిలియన్ టన్నులకు చేరుకోనున్న వరి
పత్తి 31.20 మిలియన్ బేళ్ల దిగుబడి
వ్యవసాయ పంటల ఉత్పత్తి అంచనాల విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రస్తుత సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవుతుందని కేంద్రం అంచనా వేసింది. మొత్తం 315.72 మిలియన్ టన్నుల మేర దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతుందని లెక్క కట్టింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వ్యవసాయ పంటల ఉత్పత్తికి సంబంధించి ముందస్తు అంచనా నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం ఇది అంతకుముందు ఏడాది కంటే 4.98 మిలియన్ టన్నులు ఎక్కువ కావడం విశేషం. 2021-22లో ఆహార ధాన్యాల సగటు ఉత్పత్తి గత ఐదేళ్లగా అంటే 2016-17 సంవత్సరం నుండి 2020-21 సంవత్సరం కంటే 25 మిలియన్ టన్నులు ఎక్కువ. ప్రధానంగా వరి, మొక్కజొన్న, మినుము, పప్పు ధాన్యాలు, రాప్ సీడ్, ఆవాలు, నూనె గింజలు, చెరకు ఉత్పత్తిలో కొత్త రికార్డు నెలకొల్పాలని భావిస్తోంది. దేశం మొత్తం మీద ఆహార ధాన్యాలు 315.72 మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, ధాన్యం 130.29 మిలియన్ టన్నులు, గోధుమలు 106.84 మిలియన్ టన్నులు, ముతక తృణ ధాన్యాలు 50.6 మిలియన్ టన్నులు, పప్పు ధాన్యాలు 27.69 మిలియన్ టన్నులు, నూనె గింజలు 37.70 మిలియన్ టన్నులు, వేరుశనగ 10.11 మిలియన్ టన్నులు, సోయాబీన్ 12.99 మిలియన్ టన్నులు, చెరకు 431.81 మిలియన్ టన్నులు, పత్తి ఒక్కొక్కటి 170 కిలోల చొప్పున 31.20 మిలియన్ బేళ్లు, జూట్ ఒక్కొక్కటి 180 కిలోల చొప్పున 10.32 మిలియన్ బేళ్ల ఉత్పత్తి అవుతాయని పేర్కొంది. కాగా వరి ఉత్పత్తి రికార్డు స్థాయిలో 130.29 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా. ఇది ఐదేళ్ల సగటు ఉత్పత్తి 116.44 మిలియన్ టన్నుల కంటే 13.85 మిలియన్ టన్నులు ఎక్కువ. అలాగే గోధుమ ఉత్పత్తి 106.84 మిలియన్ టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది ఐదేళ్ల సగటు గోధుమ ఉత్పత్తి అయిన 103.88 మిలియన్ టన్నుల కంటే 2.96 మిలియన్ టన్నులు అధికం. ఇక ముతక తృణ ధ్యాన్యాల ఉత్పత్తి 50.90 మిలియన్ టన్నులుగా అంచనా వేయబడింది. ఇది మునుపటి ఐదేళ్ల సగటు 46.57 మిలియన్ టన్నుల నుండి 4.32 మిలియన్ టన్నులు అధికం.

ఈ నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమర్థవంతమైన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు అనుకూల విధానాలు సత్ ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. అలాగే రైతులు అలుపెరుగని కృషి, శాస్త్రవేత్తల నిర్విరామ అన్వేషణ ఫలితమే ఇన్ని పంటలు రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవుతున్నాయని వెల్లడించారు.

## సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేయటానికి దిగి ఊపిరాడక ముగ్గురు మృతి

**గుంటూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సత్తెనపల్లిలో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.. సెప్టిక్ ట్యాంకును క్లీన్ చేయటానికి అందులోని దిగిన ముగ్గురు మృత్యువాతపడ్డారు.. వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఓ రెస్టారెంట్‌కు సంబంధించిన సెప్టిక్ ట్యాంకులో క్లీన్ చేస్తూ ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతిచెందారు.. మృతుల్లో కూలీలు అనిల్ (20), పల్లపు బ్రహ్మం (18), హోటల్ నిర్వాహకుడు కందకుంట్ల కొండలరావు (65) మృతిచెందారు. మృతదేహాలను బయటకు తీసి సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించినట్టు పోలీసులు ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

# వైభవంగా స్వాతంత్ర్య వజ్రోత్సవాలు

● అట్టహాసంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ● ఆహ్లాదపరచిన శుభోదయం మార్నింగ్-రాగాస్






**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నది. అందులో భాగంగా ఆదివారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకు హైదరాబాద్‌లోని వివిధ వాయిద్య విద్వాంసులచేత 75 పార్కులలో ఏర్పాటు చేసిన శుభోదయం మార్నింగ్ రాగాస్ ఆహ్లాదపరిచాయి. హైదరాబాద్ మున్సిపల్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి), తత్వ ఆర్ట్స్, హైదరాబాద్, స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు శుభోదయం సంగీత కచేరీలను నిర్వహించాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 75 ప్రాంతాల్లో ఈ కచేరీలు నిర్వహించాయి. హైదరాబాద్‌లోని 150 మంది సంగీత కళాకారులు ఒకే రోజు, అదే సమయంలో హైదరాబాద్‌లోని 75 వేర్వేరు పార్కుల్లో ప్రదర్శించిన హిందుస్థానీ, కర్నాటక శాస్త్రీయ వాయిద్య సంగీత కచేరీలను హైదరాబాద్ పౌరులు ఆస్వాదించారు. అధిక సంఖ్యలో సంగీత అభిమానులు ఈ సంవత్సరం విన్న గొప్ప సంగీత కచేరీలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కమిటీ మార్గదర్శకత్వం, మద్దతుతో శ్రీయొక్క కచ్చితమైన ప్రణాళికతో హైదరాబాద్‌కు చెందిన తత్వ ఆర్ట్స్ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలంగాణ ప్రభుత్వ , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ఐఏఎస్ పార్కులలో ఉదయం కచేరీలు నిర్వహించడం వెనుక ఉద్దేశ్యం సంప్రదాయ శాస్త్రీయ సంగీతాన్ని సామాన్యులకు తీసుకెళ్లడం, శాస్త్రీయ సంగీతకారులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమని పేర్కొన్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, అలాగే వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్ మురళీధర్ భగవత్, జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్లు, కార్పొరేటర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని తమ మాతృభూమికి నివాళులర్పించేందుకు కళాకారులందరూ అటువంటి ఆహ్లాదకరమైన సహజ వాతావరణంలో ఉదయం రాగాలను ప్రదర్శించడం ఆనందంగా ఉంది. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత శాస్త్రీయ సంగీత విద్వాంసులు సారంగి, సితార్, షెహనాయ్, ఫ్లూట్, వీణ వంటి సంప్రదాయ వాయిద్యాలతో అన్ని వయసుల వారి విద్యార్థులతో కలసి ఈ వేడుకలలో ప్రదర్శన ఇచ్చారు. ప్రతిభావంతులైన వర్ధమాన కళాకారిని నయన నిమ్మగడ్డచే వయోలిన్ పఠనాన్ని పేర్కొనడానికి 6వ తరగతి (ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం నుంచి) 10 సంవత్సరాల వయస్సు గల 75 సంవత్సరాల వయస్సు గల శ్రీ. ఈ వేడుకలలో ప్రముఖ వయోలిన్ కళాకారుడు బిఎస్ నారాయణన్ పాల్గొన్నారు. ప్రదర్శనలతో ప్రేక్షకులు ఆకర్షితులయ్యారు. పార్కులో కనీసం నెలకు ఒకసారైనా మ్యూజికల్ థెరపి వంటి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులను అభ్యర్థించారు.

# మూడు 'డి'లు వద్దు.. మూడు 'ఐ'లు ముద్దు

## ట్విట్టర్ వేదికగా టిఎస్ మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా మంత్రి కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ అభివృద్ధి చెందాలంటే మూడు ఐలు కావాలన్నారు. మూడు డీల వల్ల ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ విఫలమవుతుందని మండి పడ్డారు. కలిసికట్టుగా కృషి చేస్తే సరికొత్త ఆవిష్కరణలు (ఇన్నోవేషన్), మౌలిక సదుపాయాలు(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), సమ్మిళిత వృద్ధి(ఇంక్లూసివ్ గ్రోత్)తో దేశం సాధిస్తుందన్నారు. విభజన వాదం(డివిజన్), ఎగతాళి (డెరిషన్), వాగ్దాటి (డెమొగోగరీ)పై అత్యున్నత నాయకత్వం దృష్టి పెడితే దేశం విఫలమవుతుందన్నారు. ఈ కారణాల వల్లే మన దేశ జీడీపీ విలువ పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1987 సంవత్సరం నాటికి చైనా, భారత్ జీడీపీ విలువ దాదాపు సరిసమాన స్థాయిలో వెరో 470 బిలియన్ డాలర్లుగా ఉండేవన్నారు. 2022 సంవత్సరం వచ్చే సరికి లెక్కలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఈయేడాది చైనా జీడీపీ విలువ 16 ట్రిలియన్ డాలర్లు కాగా, భారత జీడీపీ విలువ 3.1 ట్రిలియన్ డాలర్లు మాత్రమే అన్నారు. జీడీపీ విలువలగల గణాంకాలతో నాయిని అనురాగ్‌రెడ్డి అనే వ్యక్తి షేర్‌చేసిన పోస్టును కెటిఆర్ తన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు. కాగా మరో ట్వీట్లో అమిత్ షా పర్యటన దృష్ట్యా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పూర్తిగా మెరిట్ ఆధారంగా ర్యాంకులను సాధించి బిసిసిఐ సెక్రటరీగా ఎదిగిన ఓ కుమారుడు తండ్రి రాష్ట్రంలో పర్యటించనున్నారా రంటూ విమర్శించారు. ఇక ఆ తండ్రి, సామ్యుడికోసం ప్రచారం చేస్తున్నారా నన్నారు. అన్న ఎంపిగా పదవిలో కొనసాగుతుండగా, భార్య ఎమ్మెల్సీగా పోటీ చేసిన వ్యక్తితరుపున ప్రచారంచేస్తూ కుటుంబపాలన రద్దుచేయాల్సిన అవసరం ఉందని ఆ తండ్రి మనకి హితబోధ చేస్తారంటూ కెటిఆర్ హాస్యం జోడించారు.



ఆదివారం బిసి భవన్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య

# 25న కలెక్టరేట్, ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి

## ఫీజులు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి, స్కాలర్‌షిప్‌ల రేట్లు పెంచాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 21, ప్రభాతవార్త :** 15 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్ రేట్లు పెంచాలని, బిసి, ఈబిసి విద్యార్థులకు పూర్తి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25న ఛలో కలెక్టరేట్‌ను-ఆర్డీవో-ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చెప్పారు. ఈ ముట్టడి కార్యక్రమంలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బిసి భవన్‌లో జరిగిన రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముట్టడికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సమావేశానికి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా 15 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు రూ. 3,500 కోట్లు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యాయర్థులను ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారని, తరగతుల నుంచి బయటకు పంపి అవమాన పరుస్తున్నారని మండిపడ్డారు. ఫీజులు చెల్లించకపోవడంతో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ, పిజి డిగ్రీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి గురుకుల సొసైటీకి ఐఎఎస్ అధికారిని నియమించాలని, అలాగే సరైన సిబ్బందిని కూడా నియమించాలని కోరారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచిన ధరలకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల వేతనాలు రెండుసార్లు పెంచిన ప్రభుత్వం, 10సార్లు డిఎను పెంచిందని, కానీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రేట్లు పెంచ లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, కోలా జనార్ధన్, పగిళ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

● జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తాం ● మెడికల్ కాలేజీలో 15 శాతం రిజర్వేషన్లు అడిగాం: సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం



ఏసి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ బలరాం

**నస్పూర్, ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌సిఓఏ క్లబ్ ఆవరణలో 55 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఏసి ఫంక్షన్ హాలన్ను సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం శ్రీరాంపూర్ జియం [illegible] విలేకరులతో మాట్లాడుతూ ఇతర యూనివర్సిటీలు ఇస్తున్నట్లుగానే మెడికల్ కాలేజిలో సింగరేణి ఉద్యోగుల వారసులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం లాభాలు ఎంత అనేది ఇంకా పూర్తి స్పష్టత రాలేదని, గతంలో కంటే మెరుగైన లాభాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవని, వివిధ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు వస్తున్నాయని అన్నారు. సింగరేణి సంస్థ సోలార్ విద్యుత్ ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను అత్యంత పారదర్శంగా, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహిస్తామని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు దళారుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో డైరెక్టర్ బలరాం, జియం, అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, ఎస్వోటు డైరెక్టర్ రవి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్వోటు జియం గోపాల్ సింగ్, క్లబ్ సెక్రెటరీ సంతోష్‌కుమార్, డిజియం (సివిల్) శివరావు, డిజియం (పర్సనల్) పి.గోవిందరాజు, ఐకె ఓసిపి పిఓ రాజేశ్వర్ రెడ్డి, ఏజెంట్ సత్యానారాయణ, ఏజియం (ఫైనాన్స్) మరళీధర్, డిజియం (సిహెచ్‌పి) డివి రావు, క్వాలిటీ ఇంచార్జ్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న పాల్గొన్నారు.



# గాంధీభవన్‌లో హుసాముద్దీన్‌కు రేవంత్‌రెడ్డి ఘనసన్మానం

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ హుసాముద్దిన్ ఇటీవల జరిగిన కామన్‌వెల్త్ క్రీడలలో బాక్సింగ్ పోటీలలో కాంస్యం పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయనను గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, అనిల్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# అన్ని పరిస్థితులను తట్టుకుని నిలబడుతున్న తెలంగాణ

## 'నేషనల్ హ్యాపీనెస్ యూనికార్న్' అవార్డు కార్యక్రమంలో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్ ఆగస్టు 21 ప్రభాతవార్త :** అన్ని పరిస్థితులను తట్టుకుని నిలబడుతున్న రాష్ట్రం తెలంగాణ అని నిజామాబాద్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్ సమీపంలోని హార్ట్‌ఫుల్‌నెస్ ప్రధాన కేంద్రమైన పచ్చని కాన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ( హెచ్‌ఈటి), ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) భాగస్వామ్యంతో నేషనల్ హ్యాపీనెస్ యూనికార్న్ అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మాటాడుతూ అన్నిరకాల పరిస్థితులను తట్టుకుని తెలంగాణ రాష్ట్రం నిలబడుతోంది. ఈ సమయంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తలసరి ఆదాయం అవసరాలను సమర్థించగల బలమైన వ్యవస్థను ఏర్పరచుకోవాలని గుర్తించడం జరిగింది. ఈ దిశగా హార్ట్‌ఫుల్ నెస్ మరియు హ్యాపీనెస్ యొక్క ప్రాముఖ్యతను అవి అందించగల బలమైన పునాదిని కూడా మేము గుర్తించాము. తెలంగాణ హృదయం ఆనంద నాదానికి నాట్యం చేయాలి అని కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ కార్యక్రమాన్ని తాము కేవలం తెలంగాణ వరకే సమర్థించడం లేదని, హెచ్‌ఈటి, ఏఐసిటీఈ , యువర్ న్ లైఫ్ లదితరాల సహకారంతో ఇది భారతదేశం మొత్తాన్ని ప్రభావితం చేయగలదని అని ఎంఎల్‌సి కవిత అన్నారు. అంతకు ముందు తెలంగాణకు చెందిన ముఫకమ్ జా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సెయింట్ మార్టిన్ అండ్ సెయింట్ మేరీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్‌కు హార్ట్‌ఫుల్‌నెస్ అవార్డులు లభించాయి. అవే కాకుండా లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (పంజాబ్ ), మనిపాల్ వర్సిటీ జైపూర్ రాజస్థాన్ , జైపూరియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ రాజస్థాన్, ఆర్యన్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చండీఘడ్ , మణిపూర్ యూనివర్సిటీ ఎస్‌జిటి యూనివర్సిటీ ( హర్యానా)కు హార్ట్‌ఫుల్ నెస్ అవార్డులు లభించాయి. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితతో పాటు శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు హెచ్‌ఈటి వ్యవస్థాపకులు కమలేష్ పటేల్ (దాజీ ), ఏఐసిటిఈ ఛైర్మన్ అనిల్ సహస్రబుద్ధి, ఇంకా యువర్ వన్ లైఫ్ కు సృష్టికర్త యోగి కోచార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ సంస్థల నుండి పలువురు వైస్ ఛాన్సలర్లు, డైరెక్టర్లు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు ఏమయ్యాయి.. టిఆర్ఎస్ సర్కారుపై బిజెపి నేత విజయశాంతి సెటైర్లు

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త పెన్షన్ల ప్రకటనలపై బిజెపి నాయకురాలు విజయశాంతి సెటైర్లు వేశారు. కొత్త పెన్షన్‌దారులు మరో నెల రోజులు ఎదురుచూడక తప్పేలా లేదంటూ సోషల్ మీడియా వేదికగా టిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్లు పంపిణీ చేస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించినా అవి అక్టోబరు ఖాతాలో పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఊరికి ముగ్గురు, నలుగురు చొప్పున మండలానికి 48మందిని ఎంపిక చేసి వారికి మాత్రమే ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేశారన్నారు. కొత్త పెన్షన్‌దారులు మరో నెల రోజులు ఎదురు చూడక తప్పేలాలేదన్నారు. ఎంపిడిఓల లాగిన్‌లో అప్రూవల్ అయిన ఉన్న 3.30లక్షలమంది జాబితాను ఇప్పుడు మరోసారి వెరిఫై చేస్తున్నారన్నారు. 57సంవత్సరాలు నిండినోళ్లందరికి ఆసరా పెన్షన్ల కోసం గతయేడాది, అక్టోబరులో రెండుదరఖాస్తులను తీసుకుందన్నారు. ఆ సమయంలో దాదాపు 10లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. కానీ తీసుకున్న దరఖాస్తులను ఇప్పటి వరకు వాటిని వెరిఫై చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిటీ పోలీసు గస్తీ వ్యవస్థ మరింత పరిపుష్టి

## బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పిఎస్‌లకు అదనపు పెట్రోలింగ్ వాహనాలు

### పరిధులు ఎక్కువగా ఉన్న పిఎస్‌ల గస్తీ వాహనాలకు అదనపు ఇంధనం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సిటీ పోలీసు విభాగంలో గస్తీ పోలీసింగ్‌ను మరింత పటిష్టం చేసేందుకు కమిషనర్ ఆనంద్ నడుం బిగించారు. ఇప్పుడున్న వ్యవస్థను పరిశీలించి దీనిని పటిష్టం చేసేందుకు ఏర్పాటు చేసిన ఉన్నతాధికారులతో కూడిన కమిటీ సిఫార్సులకు ఆయన ఆమోదం తెలిపారు. గస్తీ పోలిసింగ్ ను పటిష్టం చే సే క్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీలు, బస్తీలు వున్న బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లకు అదనంగా మరికొన్ని పెట్రోలింగ్ వాహనాలను కేటాయించారు. ఈ రెండు పోలీసు స్టేషన్లలో కేసుల సంఖ్య ఎక్కువగా వుంటుండడం, కంట్రోల్ రూంకు వస్తున్న 100 కాల్స్‌లో వీటి పరిధిలోనే అధికంగా వుంటుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఈ రెండు పోలీసు స్టేషన్లకు ఇప్పుడున్న గస్తీ వాహనాలతో పాటు కొత్తగా మరికొన్ని వాహనాలు చేరనున్నాయి. కొత్త గస్తీ వాహనాలతో పా టు అదనపు సిబ్బందిని కూడా మంజూరు చేయడంతో ఇక్కడ గస్తీ వ్యవస్థ మరింత పరిపుష్టి కానుంది. ఫిర్యాదులు అందిన వెంటనే నిమిషాల వ్యవధిలోనే గస్తీ పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకునేందుకు ఈ వాహనాలు దోహదం చేయనున్నాయి.

కాగా దీంతో పాటు నగరంలోని మరికొన్ని పోలీసు స్టేషన్లకు పరిధులు ఎక్కువగా వు ండడం తెలిసిందే. ఈ పోలీసు స్టేషన్లలో గస్తీ వాహనాలు వున్నా గస్తీని పెంచేందుకు అదనంగా పెట్రోల్, డీజిల్ అవసరం కావాల్సి వుంది. అయితే ఇప్పటి వరకు అం దుతున్న ఇంధనంతో పరిమితంగానే గస్తీని నిర్వహిస్తూ వచ్చారు. తాజాగా పరిధులు ఎక్కువగా వున్న పోలీసు స్టేషన్ల గస్తీ వాహనాలకు అదనంగా మరింత ఇంధనం ఇ చ్చేందుకు కొత్వాల్ నిర్ణయించారు. సిటీ పోలీసు గస్తీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ఏర్పాటైన కమిటీకి సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయ నేతృత్వం వహించగా ఇందులో సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, టెక్నికల్ విభాగం డిసిపి సతీష్, మోటారు వాహనాల విభాగం అదనపు డిసిపి బుర్హాన్ అలీలు సభ్యులుగా వు న్నారు. గడచిన ఏడాది కాలంగా సిటీ పోలీసు విభాగం గస్తీ వ్యవస్థ తీరు తెన్నులను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు డయల్ 100కు వచ్చిన ఫోన్ కాల్స్, ఈ కాల్స్‌కు పోలీసుల స్పందన, ఎంత సమయంలో ఘటనా స్థలాలకు వెళ్లిందనే వివరాలను తెలుసుకుంది. ఇదే సమయంలో పరిధులు ఎక్కువగా వున్న పోలీసు స్టేషన్లు, ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న పోలీసు స్టేషన్లకు అదనపు సౌకర్యాల ఏర్పాటుపై సిఫార్సులు చేసింది.

# పంట మార్పిడితో 29 లక్షల ఎకరాల్లో వరి పంట నష్టం

## టిఎస్‌లో తగ్గిపోతున్న వరి సాగు విస్తీర్ణం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో పంటల సాగు విధానంలో గణనీయమైన మార్పు చోటు చేసుకోవడంతో ఒక్క దాదిలోన 29 లక్షల ఎకరాల్లో వరిపంట నష్టం వాటిల్ల నుందని అంచనా. గత వానాకాలం సీజనులో 62 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, ప్రస్తుత వానాకాలం సీజనులో దాన్ని 12 లక్షల ఎకరాలకు కోతపెట్టి 50 లక్షల ఎకరాలకు వ్యవసాయ శాఖ పరిమితం చేసింది. అయితే అందులో కూడా 24 లక్షల ఎకరాలకు పైగా వరి సాగు కాలేదు. ఇప్పటి వరకూ కేవలం 26 లక్షల ఎకరాల్లోనే నాట్లు వేయడం జరిగిందని అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇక యాసంగి సీజనులో 17 లక్షల ఎకారాల్లో వరి సాగు విస్తీర్ణం తగ్గింది. మరోపక్క వరి సేకరణ సమస్యలు, ఇతర రాష్ట్రాల్లో బియ్యానికి తక్కువ డిమాండ్ ఉన్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఇతర పంటల సాగుకు రైతులను మళ్లించే ప్రయత్నం చేస్తున్నా దాని ప్రభావం పెద్దగా కన్పించ లేదు. ఇందులో భాగంగా ఈ వానాకాలం సీజనులో కొత్త సాగు ప్రణాళిక ప్రకారం సింహభాగంగా పత్తి 70 నుండి 75 లక్షల ఎకరాల వరకూ సాగు చేయాలని రైతుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించింది. అయితే ఇంత వరకూ 48లక్షల ఎకరాలకే పరిమితమై గత ఏడాది కన్నా 3 లక్షల ఎకరాలకు తగ్గడంవిశేషం. కాగా ముడి బియ్యం కొనుగోళ్లపై కేంద్రం, రాష్ట్రం మధ్య నెలకొన్న వివాదం కారణంగా గత యాసంగి సీజనులో వరి సాగు తగ్గింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు ఒత్తిడికి సైతం గురాయ్యరు. దీంతో వరిని పండించకూడదని పలువురు రైతులు నిర్ణయించుకున్నారు. దీనికి తగినట్లుగా ప్రత్యేకించి ఉడకబెట్టిన బియ్యం సేకరణపై స్పష్టత లేదు. అధికారిక లెక్కల ప్రకారం 2014-2015 మధ్య రాష్ట్రంలో వరి విస్తీర్ణం ఆరు రెట్లు పెరిగింది. ఆ సమయంలో దాదాపు 25 లక్షల టన్నుల వరి ఉత్పత్తి జరిగింది. అదే 2021-22 సీజనులో ఈ సంఖ్య 1.41 కోట్ల టన్నులకు పెరిగింది. ఈ నేపథ్యంలో అధిక వరిని ఉత్పత్తి చేసే రాష్ట్రంలో మొత్తం రెండు మిలియన్ టన్నుల వరి దిగుబడి వచ్చింది. అయితే ఇప్పుడా పరిస్థితులు లేవని, వరి సాగు విస్తీర్ణం రాను రాను తగ్గిపోతోందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

## నేతల మధ్య మళ్లీ ఫ్లెక్సీవార్: బిజెపి వర్సెస్ టిఆర్ఎస్

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కేంద్రమంత్రి అమిత్ షా మునుగోడు పర్యటన నేపథ్యంలో మళ్లీ రెండు పార్టీల మధ్య ఫెక్సీ వార్ మొదలైంది. మరోసారి ఆదివారం టిఆర్ఎస్ వర్సెస్ బిజెపి మరోసారి ఫెక్సీలు రోడ్లపై కనిపించాయి. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సంద ర్భంగా నగరంలో పలుచోట్ల తడిపార్ కౌన్ హై అనే హ్యాష్ ట్యాగ్‌తో పోస్టర్లు కనిపిస్తున్నాయి. వెనక్కి తిరిగిపోతున్న వ్యక్తి ఎవరో గుర్తుపట్టారా? అంటూ వ్యంగ్యంగా పోస్టర్లు కనిపించాయి. మరోవైపు అన్ బ్రేకబుల్ తెలంగాణ పేరుతో సిఎం కెసిఆర్ పేరుతో రూపొందించిన వీడియోలు సైతం సోల్ మీడియాలో దర్శనంఇస్తున్నాయి. వైఎస్ఆర్ పేరుతో ఈ వీడియోలు ప్రద ర్శిస్తున్నారన్నారు. హైదరాబాద్‌కే గర్వకారణంగా చెబుతున్న తీగల వంతెన, టి హబ్, ఇటీవల సిఎం కెసిఆర్ ప్రారంభించిన కమాండ్ కంట్రోల్ కేం ద్రంతో సమాభారీగా నగరంలో సిఎం కెసిఆర్ ఫెక్సీలు, కటౌలు కనిపి స్తున్నాయి. వీటి వద్ద ఓ వ్యక్తి నిల్చుని అన్‌బ్రేకబుల్ తెలంగాణ అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న వీడియోలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

## నేడే పంటల ఎంఎస్పీపై కమిటీ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ ఈ నెల 22వ తేదీన తొలిసారిగా భేటీ అవుతోంది. వివిధ రాష్ట్రాల నుండి 29మంది కలిగిన ఈ కమిటీలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఆర్థిక వేత్తలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారులు, రైతు సంఘాల నేతలు ఈ కమిటీలో ఉన్నారు. తొలిసారిగా భేటీ అవుతున్న ఈ కమిటీ వివిధ రాష్ట్రాల్లో పంటల సరళి, సాగు నిమిత్తం అయ్యే పెట్టుబడి వ్యయం వంటి అంశాలపై చర్చించనుంది. అంతేకాకుండా కనీస మద్దతు ధరలతోపాటు, జీరో బడ్జెట్ వ్యవసాయం, పంటల మార్పిడి వంటి అంశాలు గూర్చి ప్రస్తావనకు రానుంది. కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైసెస్‌కు మరింత స్వయం ప్రతిపత్తి కల్పించేందుకు సూచనలు చేయనుంది. అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసే అంశాలపై కూడా ఈ కమిటీ సలహాలు ఇవ్వనుండి. అలాగే ప్రకృతివ్యవసాయం, పంటల మార్పిడికి కూడాసలహాలు, సూచనలను కేంద్రానికిఈకమిటీ సిఫార్సులను చేయనుంది.

# త్యాగరాయ గానసభ కొత్త పాలకవర్గం

## అధ్యక్షుడుగా కళా విఎస్.జనార్దనమూర్తి ఏకగ్రీవం



ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవిదేశాల్లో ప్రసిద్ధిగాంచిన నగరంలోని త్యాగరాయ గానసభ నూతన పాలక వర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా తిరిగి కళావిఎస్.జనార్దనమూర్తి తిరిగి ఎన్నికయ్యారు. 2027 వరకు పాలకవర్గం కొనసాగుతుంది. పోటీలో ఎవరూ లేకపోవడంతో జనార్దనమూర్తి ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన పేరివెంకటరమణ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదివారం గానసభలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళావిఎస్. జనార్దనమూర్తి మాట్లాడుతూ త్యాగరాయ గానసభ కళలకు నిలయంగా పేరును సంపాదించి మరింత ఉన్నతంగా తీరి చ్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రస్తుతం కళాసంస్థలకు 4 హాల్స్ ఉచితంగా ఇవ్వడం, వివాహాలకు ఆర్థికంగా వెనుకబడిన కులాలకు కల్యాణవేదికను అందించడం, ఉచిత సంగీత, నృత్యశిక్షణలు కొనసాగుతాయని ప్రకటించారు. అన్ని కళా సాంస్కృతిక సంస్థలు, గానసభ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపార. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా కళావిఎస్.జనార్దనమూర్తి, ప్రధాన కార్యదర్శులుగా కళా శారదా దీక్షితులు, కోశాధికారిగా కళావిఎస్ఆర్.మూర్తి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి.విద్యాసాగర్, మేధా, కె.జంగంరావుగౌడ్, కళాశ్రీమహాలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా కళా పద్మజనీలిమ, తాళ్ళపల్లి చక్రపాణి, ఎస్.వి.శ్రీనివాస్‌లు, కార్యవర్గసభ్యులుగా టి.శంకరనారాయణ, జి.గీతాదేవి, కళా కామేశ్వరి, బండి శ్రీనివాస్, కెఎస్ఆర్‌వి.మహేశ్వరి, సుజాతరాణి, కళా వెంకట సాయి పవన్, కళావిఎస్.దత్తాత్రేయ సుబ్బారావు, బండి నాగజ్యోతి, భమిడి ఉష ఎంపికైనవారిలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల పర్యవేక్షణాధికారి పేరి వెంకటరమణ అందించారు. ఇదే కార్యక్రమంలో త్యాగరాయ గానసభలో జరిగే అన్ని కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా యూట్యూబ్ ఛానల్ ను జనార్దనమూర్తి ప్రారంభించారు. జనార్దనమూర్తి ప్యానల్ ఎన్నికకావడం పట్ల తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు హర్షం ప్రకటించారు. కరోనా సమయంలో గానసభ సిబ్బందికి జీతాలు చెల్లించి ఏ ఒక్కరిని తొలగించకపోవడ విశేషమన్నారు. పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు డాక్టర్ వంశీ రామరాజు, కేంద్ర సాహిత్య అకాడమి సభ్యురాలు డాక్టర్ ఎస్‌పి.భారతి, కళాపోషకులు డాక్టర్ అరిగపూడి విజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు.




మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు ఒక రోజు ముందుగానే పుట్టినరోజు వేడుకలుప్రారంభమయ్యాయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న మెగాస్టార్ గాడ్‌ఫాదర్ టీజర్‌ను తెలుగు, హిందీలో విడుదల చేశారు.. టీజర్‌లో చిరంజీవి, సల్మాన్‌ఖాన్, నయనతార, సత్యదేవ్‌తో సహా ఇతర ప్రముఖ పాత్రలను పవర్‌ఫుల్‌గా పరిచయంచేశారు.. ' ఇరవై ఏళ్ల ఎక్కడికి వెళ్లాడో ఎవరికీ తెలియదు.. సడన్‌గా తిరి గొచ్చిన ఆరేళ్లలో జనంలో చాలా మంచి పాపులారిటీ సంపాదించుకున్నాడు' ' ఇక్కడికి ఎవరొచ్చినా రాకపోయినా నేను పట్టించుకోను.. కానీ అతను మాత్రం రాకూడదు' ' డూ యూ నో హూ హి ఇస్‌ఝ'

# 'వెయిట్ ఫర్ మై కమాండ్'

హి ఈజ్ ది బాస్ ఆఫ్ ది బాసస్...' అవర్ వన్ అండ్ ఓన్లీ గాడ్ ఫాదర్.' టీజర్ బ్యాగ్రౌండ్‌లో విన్పించిన ఈ డైలాగులు తర్వాత గాడ్ ఫాదర్‌గా మెగాస్టార్ ఎంట్రీ ఇవ్వటం పవర్‌ప్యాక్డ్‌గా ఫ్యాన్స్‌ను థ్రిల్ చేసింది..తర్వాత బాలీవుడ్ సూపర్‌స్టారన సల్మాన్‌ఖాన్ గాడ్‌ఫాదర్‌కు కుడి భుజంగా భారీ యాక్షన్‌తో ఎంట్రీ ఇవ్వటం మరింత క్యూరియాసిటీని పెంచేసింది.. ' లగ్ రహా హై బడి లంబీ ప్లానింగ్ చల్ రహీ హై... అప్నే ఇస్ చోటే భాయ్ కో భూల్ నా నహీ'.. కహితో ఆజాతా హూ మై. అంటూ గాడ్ ఫాదర్‌కు మద్దతు తెలపగా, 'వెయిట్ ఫర్ మై కమాండ్' అని చెప్పటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. టీజర్‌లోని ప్రతి సీక్వెన్స్ అద్భుతమైన ఎలివేషన్‌తో మెగా థ్రిల్ పంచాయి. మెగాస్టార్ చిరంజీవి గాడ్‌ఫాదర్‌గా అదరగొట్టారు.. మెగాస్టార్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ ఆకట్టుకుంది.. స్టైలిష్‌గా కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ బ్లాక్‌లు బ్రిలియంట్‌గా ఉన్నాయి.. టీజర్ చివరల్లో చిరంజీవి , సల్మాన్‌ఖాన్ జీపులో కలిసి రావటం మెయిన్ హైలెట్.. ముందుగా చెప్పినట్టుగా ఇది చిరంజీవి అభిమానులకు , సినీ అభిమానులకు, అడ్వాన్స్ మెగా బర్త్‌డే ప్రజెంటేషన్..సల్మాన్‌ఖాన్ ప్రజన్స్ ఒక బిగ్గెస్ట్ క్రౌడ్ పుల్లింగ్ ఫాక్టర్ అని అంటున్నారు. ఉన్నత నిర్మాణ విలువలు, నీరవ్‌షా అద్భుతమైన కెమెరా పనితనం, థమన్ బీజీఎం అవుట్‌స్టాండింగ్‌గా ఉన్నాయి.. దర్శకుడు మోహన్ రాజా అన్ని వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకున్నారని టీజర్‌లో స్పష్టంగా తెలుస్తోంది.. టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. ఆర్‌బి చౌదరి, ఎన్వీ ప్రసాద్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రాన్ని కొణిదెల సురేఖ సమర్పిస్తున్నారు. ఈ ఏడాది దసరా కానుకగా గ్రాండ్‌గా విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

న్యూ ఫొటోలుక్ అనన్యపాండే




# 'భోళాశంకర్' రిలీజ్ డేట్




మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళా శంకర్.. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈభారీ చిత్రం విడుదల తేదీని ఖరారు చేశారు.. ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా వచ్చేఏడాది ఏప్రిల్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రిలీజ్ డే శుక్రవారం అంబేద్కర్ జయంతి పబ్లిక్ హాలిడే, దాని తర్వాత వీకెండ్ సెలవులు వస్తాయి అంటే.. బాక్సాఫీసు వద్ద మూడు రోజులపాటు మెగా ర్యాంపేజ్ ఖాయం అంటున్నారు.కాగా ఆగస్టు 22న చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా భోళాశంకర్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేస్తూ ప్రకటనచేశారు. పోస్టర్‌లో చిరంజీవి చాలా స్టైలిష్‌గా నడుస్తూ ట్రైడెంట్ కీచైన్ ను తిప్పుతూ మెగా స్టయిలిష్‌గా కన్పించారు.. హీరోలను స్టైలిష్‌గా ప్రజెంట్ చేయటంలో పేరు తెచ్చుకున్న మెహర్ రమేష్ ట్రెండీ కాస్ట్యూమ్స్, కళ్లద్దాలతో మెగాస్టార్ ఫ్యాన్స్‌న అంచనాలకు తగ్గట్టు మెగాస్టార్‌ను అద్భుతంగా ప్రెజెంట్ చేశారు.. మెగాస్టార్ వింటేజ్ స్వాగ్, మెహర్ రమేష్ స్టైల్, రానున్న సమ్మర్‌లో అభిమానులకు పండగలా ఉంటుందని అంటున్నారు. భోళాశంకర్ ఇప్పటికే 40 శాతం షూటింగ్ పూర్తిచేసుకుంది.. అనిల్ సుంకర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ఈ భారీ బడ్జెట్ చిత్రం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది.. ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లోజాతీయ ఉత్తమ నటి కీర్తిసురేష్ చిరంజీవికి చెల్లెలు పాత్రలో నటిస్తోంది. డాజ్లింగ్ బ్యూటీ తమన్నా మరో ప్రధాన పాత్రలోకన్పించనుంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.

# బాపట్ల ఎంపి సురేష్ బయోపిక్

అతిసామాన్య దళిత కుటుంబంలో పుట్టిన వ్యక్తి తను నమ్మిన సిద్ధాంతాల కోసం నిజాయితీగా పోరాటం చేస్తూ ఒక బలమైన నాయకుఇగా ఎలా ఎదిగారు, అనేదే ఈచిత్రం కథ. సురేఖ ప్రొడక్షన్స్ పతాకంపై అగస్త్య , నక్షత్ర జంటగా సురేఖ ప్రొడక్షన్స్ బ్యానర్పఐ నందిగం వెంకట్ నిర్మాతగా, నానాజీ మిరియాల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం బాపట్ల ఎంపి సురేష్...



చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి బాపట్ల ఎంపి నందిగం సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. పూజాకార్యక్రామల అనంతరం ఆగస్త్య, నక్షత్ర హీరో హీరోయిన్లపై తొలి సన్నివేశానికి ఎంపి నందిగం సురేష్ క్లాప్ ఇచ్చారు.. ఈ చిత్ర నిర్మాతల కుమారులు దేవన్, ప్రిన్స్ కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాత నందిగం వెంకట్ మాట్లాడుతూ, చిన్నపుడు నుంచి తమ్ముడు నాతో చేసి జర్నీ తర్వాత యూత్ ప్రెసిడెంట్‌గా ఎదిగిన వైనం ఆ తర్వాత కొన్ని దుష్టశక్తులు అణిచివేయటం చేయరాని, చేయలేని, చేయకూడని సంఘటనలో మా తమ్ముడిని ఇరికించాలని చూడటం, అక్కడ నుంచి జగన్‌మోహన్‌రెడ్డిగారు మంచి మనసుతో సపోర్ట్ ఇవ్వటం ఆ తర్వాత జగన్‌గారి సపోర్ట్‌తో ఎలా ఎంపి అయ్యారు అనేదే కథాంశమన్నారు. ఈ కథను చెప్పటం కంటే తెరపై చూస్తే బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలోచిత్ర దర్శకుడు నానాజీ మిరియాల, చిత్ర హీరో అగస్త్య, హీరోయిన్ నక్షత్ర తదితరులు మాట్లాడారు.

# 'సామాన్యుడి ధైర్యం' ప్రారంభం



శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా సిహెచ్. నరేష్ హీరోగా రామ్ బొత్స దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం సామాన్యుడి ధైర్యం.. రమణ కొరారు ఓ కీలకపాత్రలో నటిస్తూ నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవం ఆదివారం ఫిలిం ఛాంబర్‌లోజరిగింది.. తెలుగు ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ పాత్రికేయుడు వినయకరావు, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ స్క్రిప్టును అందించారు. సీనియర్ దర్శకుడు సాగర్, వడ్లపట్ల మోహన్, లయన్ సాయి వెంకట్, భాస్కర్ సాగర్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మాత రమణ కొరారి, దర్శకుడ రామ్ బొత్స తదితరులు మాట్లాడారు.



# హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్

కింగ్ నాగార్జున క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ఘోస్ట్'. మునుపెన్నడూ చూడని పాత్రలో పవర్‌ఫుల్ ఇంటర్‌పోల్ ఆఫీసర్‌గా నాగార్జున కన్పించనున్నారు.. ఇప్పటి వరకు విడుదలైన రెండు ప్రోమోలు , ది కిల్లింగ్ మెషిన్, తమహగనే ప్రేక్షకులను అబ్బురపరిచాయి.. మునుపెన్నడూ చూడని యాక్షన్ కంటెంట్, నాగార్జున సూపర్ స్టైలిష్‌గా కన్పించటం సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఇపుడు అందరి దృష్టి ది ఘోస్ట్ ట్రైలర్ పైనే ఉంది.. ఎట్టకేలకు డేట్ ప్రకటన వచ్చింది. ఆగస్టు 25న ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈమేరకు విడుదల చేసిన పోస్టర్‌లో నాగార్జున, సోనాల్ చౌహాన్ శిథిలమైన ఓ పెద్ద భవంతిలో నిలబడి ఉండటం చిత్రంలో హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ను సూచిస్తోంది.. నాగార్జున ఒక చేతిలొ తుపాకీ , మరోచేతితో హీరోయిన్ సోనాల్ చౌహాన్ పట్టుకుని డాషింగ్ అండ్ సూపర్ ఫిట్‌గా కన్పించారు. సోనాల్ చేతిలోకూడ గన్ ఉండటం విశేషం.. నాగార్జున కిల్లర్ లుక్స్, యాక్షన్ సెటప్ అద్భుతంగా ఉంది.. ఈ పోస్టర్ అబి. మానులు, ప్రేక్షకుల అంచనాలను సినిమా ప్రమోషన్స్‌ను మరింత పెంచేసింది..భారీ అంచనాల మధ్య ఈచిత్రం దసరా కానుకగా అక్టోబర్ 5న థియేటర్లలోకి రాబోతోంది.

# లైగర్ కుమ్మేస్తుంది. నేను గ్యారెంటీ

పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సౌత్‌బ్రేకింగ్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టు లైగర్.. ఆగస్టు 25న విడుదల కాబోతోంది.. మైక్ టైసన్ ఈసినిమాతో ఇండియాన్ స్క్రీన్‌పై కన్పించబోతున్నారు.. పూరి కనెక్ట్స్, ధర్మ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి.. తెలుగు, హిందీ, తమిళ,కన్నడ, మలయాళ భాషల్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యం

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ




లో గుంటూరులో లైగర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, నా కెరీర్‌లో బిగ్గెస్ట్ మూవీ లైగర్ అన్నారు.. చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. ఇలాంటి సినిమాను మీ వద్దకు తీసుకురావాలని ఎంతగానో ఎదురుచూశాను అని అన్నారు. ప్రమోషన్స్‌లో రోజుకో సిటీలో ఉంటున్నామన్నారు. ఇండియాలో ఎక్కడికి వెళ్లినా అమితంగా ప్రేమిం చారని, ఆ ప్రేమను మర్చిపోలేనని అన్నారు.. అరవై ఏళ్ల తర్వాత కూడ గత 20 రోజుల్లో జరిగిన ఈవెంట్స్ అందమైన జ్ఞాపకాలుగా గుర్తుండిపోతాయన్నారు.. అంత బలమైన జ్ఞాపకాలు తనకు ఇచ్చారనాను. ఇపుడు నేను మీకు మంచి జ్ఞాపకం ఇవ్వాలి. మీరు గుర్తు పెట్టుకునే సినిమా ఇస్తే నా పర్పస్ నెరవేరినట్టే అన్నారు. అందులో ఒక అడుగు లైగర్ అని బలంగా నమ్ముతున్నానని, పూరి, చార్మిగారు, ఈ కథ చెప్పినపనుడు నా మనసులో వచ్చిన మాట మెంటల్.. ఈసినిమాను ప్రేక్షకులకు త్వరగా చూపించేయాలనే ఎక్స్‌యింట్‌మెంట్ కానీ మూడేళ్లు పట్టిందన్నారు.. ఇపుడు కేవలం 5 రోజులే మిగిలిందన్నారు.. నేను గ్యారెంటీ ఇస్తున్నా. లైగర్ కుమ్మేస్తుంది.. మీరు నా కోసం కొటి చేయాలని ఆగస్టు 25న గుంటూరుని షేక్ చేయాలన్నారు.. ఈ వేదిక నుంచి ఇండియాకు ఒక సందేశం ఇవ్వాలని అనుకుంటున్నానని, 'ఆగస్టు 25 వాట్ లగా దేంగే' అన్నారు. కార్యక్రమంలో పూరి జగన్నాథ్, అనన్య పాండే, చార్మి,విష్ తదితరులు మాట్లాడారు.

# యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్



లేడీ లయన్ క్రియేషన్స్ పతాకంపై విశ్వ కార్తికేయ, రిషికా కపూర్ జంటగా ఆనంద్ కొలగాని దర్శకత్వంలో రాజు గుడిగుంట్ల నిర్మిస్తున్న చిత్రం ఎన్త్ అవర్.. చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి దర్శక, నిర్మాత ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాతలు ఎంఎం రత్నం, అచ్చిరెడ్డి, దామోదర ప్రసాద్ బెక్కం వేణుగోపాల్, ప్రసన్నకుమార్, టిఎస్‌రావు, తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. హీరోహీరోయిన్ల మధ్య తొలి సన్నివేశానికి నిర్మాత దామోదర ప్రసాద్ క్లాప్ ఇచ్చారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు ఎస్‌వి కృష్ణారెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఎం రత్నం ఈచిత్రం పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఎంఎం రత్నం మాట్లాడుతూ, ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న చిత్రం టైటిల్ డిఫరెంట్‌గా ఉందన్నారు. మంచి అడ్వెంచర్ కథతో వస్తున్న ఈసినిమా గొప్ప విజయం సాధించాలన్నారు. చిత్ర నిర్మాత రాజు గుడిగుంట్ల మాట్లాడుతూ, దర్శకుడు నాకు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమా చేస్తున్నానని అన్నారు.. కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.. అందరు ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు బాగా పనిచేశారని అన్నారు.. నెక్స్ మంత్‌లో ఈ మూవీషూటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. మంచి అడ్వెంచర్ కథతో వస్తున్న ఈచిత్రం ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు ఆనంద్ కొలగాని, హీరో విశ్వకార్తికేయ, హీరోయిన్ రిషికా కపూర్, లంకదాసరి ప్రసాద్‌రావు తదితరులు మాట్లాడారు.




# ఫ్యాషన్ ఎంపికలో స్పెషల్ స్టైల్...

రకుల్‌ప్రీత్‌సింగ్.. తాజాగా బాలీవుడ్ కెరీర్‌పై దృష్టిసారించింది.. అంతేకాదు గ్లామర్ గేట్లను మరింత ఓపెన్ చేస్తోం దని అంటున్నారు. ఇటీవల తన మాల్దీవుల్ ట్రిప్‌లో చెలరేగి పోయింది..ఫ్యాషన్ ఎంపికలో తనదైన మార్క్‌తో ఫ్యాన్స్‌కు కునుకు రాకుండా అగ్గిరాజేస్తోంది.. రీసెంట్‌గా ఈ భామ పింక్ డిజైనర్‌లో కన్పిం చింది.. పింక్ స్కర్ట్, అదే రంగు స్కిన్‌టైట్ బ్లౌజులో అందాల విందును అభిమానులకు వడ్డించింది..తనదైన హాట్‌ఫోజులో రచ్చచేసింది.. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అయి కూర్చున్నాయి..ఇక అభిమానులు ఊరుకుంటూ అంతే వేడి కామెంట్లతో అంతర్జాలంలో మరింత హీట్ ను పెంచేస్తున్నాయి. కెరీర్ పరంగా చూస్తే దాదాపు 6 సినిమాలతో బిజీగా ఉంది.. ఆమె నటించిన డాక్టర్ జీ రిలీజ్‌కు రెడీ అయ్యింది.. కోలీవుడ్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఇండియన్2లో నటిస్తోంది.

# వెచ్చటి నీళ్లు ఎంతో శ్రేష్ఠం



మనకు పోషకాహారం ఎంత అవసరమో నీళ్లు కూడా అంతే. ఇతర కాలాల్లో మామూలు నీళ్లే తాగినా.. ఎండాకాలం చల్లటి నీటితో సేదతీరుతాం. ఏ కాలంలోనైనా రోజుకు రెండు లీటర్ల నీళ్ల తాగమని, అవి గోరువెచ్చగా ఉంటే మరింత శ్రేష్ఠమని హితవు చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇదెంత ప్రయోజనమో ఇల్లాలికి అర్థమైతే. ఇక ఇంటిల్లిపాదీ వెచ్చటి నీళ్లు తాగేలా చేడటం తథ్యం.

- నెలసరిలో వచ్చే అనేక సమస్యలు గోరువెచ్చటి నీళ్లతో పరిష్కారమవుతాయి. ఆ సమయంలో కలిగే విసుగూ అలసటా తగ్గుతాయి. మొటిమలు రావు. చుండ్రు రాదు. జుట్టు రాలదు. కుదుళ్లు బలపడతాయి. గోరువెచ్చటి నీళ్లలో నిమ్మరసం వేసుకునా తాగడం వల్ల బరువు తగ్గొచ్చు.
- కొందరికి ముఖంలో ముడతలు వచ్చి ఎక్కువ వయసు వారిలా కనిపిస్తుంటారు. ఉదయాన్నే రెండు గ్లాసుల వెచ్చటి నీళ్ల తాగడం అలవాటు చేసుకుంటే అనేక ప్రయోజనాలుంటాయి.
- పరగడుపు.. అదీ ఒక్కసారిగా ఎక్కువ నీళ్ల తాగడం మంచిది. అలాంటప్పుడు నీళ్ల గోరువెచ్చగా ఉంటే సహించకపోవడం లాంటి ఇబ్బంది లేకుండా సులవుగా తాగేయొచ్చు.
- వాతావరణం చల్లగా ఉన్నప్పుడు గోరువెచ్చటి నీళ్ల తాగితే బద్ధకం తగ్గి ఉల్లాసంగా ఉంటుంది. శరీరం వేడి పుంజుకుంటుంది. ముక్కు, దిబ్బడ, గొంతు పూడుకు పోవడం, మాటలో జీర, శ్వాస ఇబ్బందులు నయమవుతాయి. చలి, వణుకు లాంటి లక్షణాలు ఏమైనా ఉంటే ఇట్టే తగ్గిపోతాయి.
- వెచ్చటి నీళ్లతో అవయవాలన్నీ ఉత్తేజితమవుతాయి. కండరాలు బిగుసుకుపోవు. జీర్ణప్రక్రియను వృద్ధిచేసి మలబద్ధక సమస్యను నివారిస్తాయి.

6. నరాల పనితీరు మెరుగుపడుతుంది. రక్త ప్రసరణ సాఫీగా సాగుతుంది. శరీరంలో మలినాలన్నీ

# ఆవు పేడతో.. రంగుల వ్యాపారం

మట్టి ఇళ్లకు గచ్చులా మారే ఆవుపేడలో సూక్ష్మజీవులను దరిచేరనివ్వని గుణాలున్నాయని తెలుసుకుంది. దాంతో రంగుల తయారీ మొదలు పెట్టిది దుర్గా ప్రియదర్శిని. సహజ సిద్ధమైన వాటితో ఇకో-ఫ్రెండ్లీగా రూపొందిస్తున్న ఈ పెయింట్ తయారీపై అందరికీ అవగాహన కల్పిస్తోంది. గృహిణిగా ఉండే దుర్గ చిరువ్యాపారిగా మారాలనుకుంది. తనకాళ్లపై తాను నిలబడుతూనే మరొకొందరికి ఉపాధి అందించాలనుకునేది. ఒడిశాకు చెందిన ఈమె మొదట ఆవుపాల వ్యాపారం చేస్తే ఎలా ఉంటుందని అనుకుంది. హరియాణా, పంజాబ్ వంటి ప్రాంతాల్లో పశుసంపద ఎక్కువని తెలుసుకొని అక్కడికెళ్లి పశు సంరక్షణ శిక్షణలో చేరింది. జార్ గ్రామంలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో ఆవు పేడ నుంచి పెయింట్ తయారుచేయొచ్చని తెలుసుకుంది. పశుసంరక్షణ కన్నా ఈ పెయింట్ తయారీ నచ్చిందీమెకు. దాంతో అక్కడి నుంచి



జయపురకు వెళ్లి అక్కడ పేడతో పెయింట్ తయారీ నేర్చుకోవడానికి ప్రభుత్వం అందించే శిక్షణలో చేరింది.

**800 రకాలు..** సొంతూరు ఒడిశాకు చేరుకున్న దుర్గ 'గ్రీన్ ఫీల్ పెయింట్స్' పేరుతో 2021లో పేడ నుంచి పెయింట్ తయారీ మొదలుపెట్టింది. శిక్షణ తీసుకోవడం వేరు. దాన్ని ప్రయోగాత్మకంగా కార్యాచరణలో పెట్టడం వేరు. ఈ క్రమంలో చాలా సవాళ్లు ఎదురయ్యాయి దుర్గకు. ప్రభుత్వ సహకారంతో బార్ఘర్ సమీపంలోని ఓ గ్రామంలో 2,500 చదరపుటడుగుల చోటులో ఫ్యాక్టరీ ఏర్పాటు చేశా. స్థానికులు, చుట్టుపక్కల గ్రామస్థుల నుంచి పేడను కెజి రూ.5 చొప్పున కొనుగోలు చేస్తున్నాం. దాన్నుంచి మెషిన్లద్వారా మాకు కావాల్సిన ద్రవపదార్థాన్ని వేరు చేస్తాం. కాల్షియం కలిపి ప్రత్యేక విధానాలతో పెయింట్ తయారుచేస్తాం. ఈ పెయింట్‌లో 30 శాతం పేడ ఉంటుంది. ఆ తర్వాత దీనికి కావాల్సిన రంగులను కలుపుతాం. రంగుల తయారీ కూడా సహజసిద్ధంగానే ఉంటుంది. ఈ రంగులు యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కలిగి ఉంటాయి. దీన్ని ఇంటా, బయట కూడా వినియోగించొచ్చు. ఎటువంటి వాతావరణానికీ పాడవ్వదు. సాధారణ పెయింట్ ఇచ్చే లుక్ దీంతోనూ వస్తుంది. ప్రస్తుతం రంగులన్నింటిలో 800 రకాల షేడ్స్ తయారుచేస్తున్నాం' అని చెబుతోంది దుర్గ.

**మార్కెటింగ్‌లో..** ఒడిశాలో ఇలా పేడతో పెయింట్ తయారుచేయడం తొలిసారి కావడంతో దీనిపై చాలామందికి అవగాహన లేదు. అందరిలోనూ దీనిపై



అవగాహన కలిగించడానికి ప్రయత్నిస్తూనే మరోవైపు మార్కెటింగ్ కూడా చేస్తోంది దుర్గ. ఒడిశాసహా ఛత్తీస్‌గఢ్ నుంచి ప్రస్తుతం ఆర్డర్లు వస్తుండగా దేశవ్యాప్తంగా దీని గురించి తెలియజేయాలనుకుంటోందీమె. అందుకే రాష్ట్రేతర ప్రాంతాల్లో జరిగే సెమినార్లకు హాజరై, ఈ రంగుల గురించి చెబుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాలేజీల్లో పర్యటించి వీటి గురించి వివరిస్తోంది. త్వరలో 'గ్రీన్ ఫీల్ పెయింట్స్' నుంచి 'నేచురల్ వాల్ పుట్టి' లభ్యం కానుంది. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా ఈ పెయింట్లు విక్రయిస్తుండగా, ఈ ఏడాదిలోపు ప్రతి హార్డ్‌వేర్ దుకాణంలోనూ వినియోగదారుడికి వీటిని లభ్యమయ్యేలా చూస్తానంటోంది దుర్గ. ❑

# పూసలు, రాళ్ల నగల సొగసులు



ఆభరణాలను ఇష్టపడని మగువ వుండదంటే అతిశయోక్తి కాదేమో! ఇందులో పూసలు, రాళ్లతో పొదిగిన నగలు చూడచక్కగా ఉండడం మాత్రమే కాదు, నలుగురిలో మీరే ఆకట్టుకునేలా కనిపిస్తారు. కమ్మలు, నెక్లెస్ జతగా కొన్ని అయితే కేవలం చెవి కమ్మలు మాత్రమే ఇప్పుడు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. పండుగల సీజన్ మొదలైంది కదా! మీ స్తోమతకు తగిన నగల్ని సెలెక్ట్ చేసుకోండి..





ఆరోగ్య భాగ్యం

# రక్తదాన ప్రాధాన్యత-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాల్లోని ప్రజలకు రక్తం, రక్త దానం విలువ తెలపాలనే ఉద్దేశ్యంతో రక్త దాతల దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీన నిర్వహించడమైంది. Donating blood is an art of Solidaity అనే థీమ్‌తో 2022వ సంవత్సరం మెక్సికోలో ప్రారంభమవుతుంది. ఇది వలంటరీ ప్రాసెస్ అని చెప్పవచ్చు. దీనికి ఎటువంటి రుసుమ చెల్లించ నక్కరలేదు. ప్రతి రెండు సెకన్లకొకసారి రక్తం అవసరమవుతుంది. అత్యవసర పరిస్థితుల్లో మనిషికి 1-10 పింట్స్ రక్తం అవసరంమవుతుంది. 1 యూనిట్ = 500 ఎం.ఎల్. దాతల నుండి సేకరించిన రక్తాన్ని ఎర్ర రక్త కణాల రూపంలో 42 రోజుల వరకు, ప్లేట్‌లెట్స్ రూపంలో 5 రోజుల వరకు, ప్లాస్మా రూపంలో ఒక సంవత్సరం వరకు బ్లడ్ బ్యాంక్‌లో 4-6 డిగ్రీల సె. వద్ద నిల్వ చేస్తారు. రక్తం గడ్డ కట్టకుండా ఉండడానికి ఆసిడ్ సిట్రేట్ డెక్ట్రోజ్, ఫాస్పెట్ (ఎసిడి అండ్ సిపిడి)ని ఉపయోగిస్తారు. బ్లడ్ డొనేషన్ ప్రాసెస్ అంతా 10-15 నిమిషాల్లో అయిపోతుంది. ఇది సులభమైన, త్వరితమైన, సరక్షితమైన పద్ధతి. ప్లేట్‌లెట్స్ డొనేట్ చేయడానికి 90 నిమిషాలు పడుతుంది. ప్రతి రోజు 38,000 మంది రక్తదాతలు రక్తదానం చేస్తున్నారని అంచనా. ఈ సంవత్సరం వీరి సంఖ్యకు మరింత పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రజలలో అవగాహనని పెంపొందిచడానికి ఆరోగ్య, స్వచ్ఛంద సంస్థలు ముందజ వేస్తున్నాయి. మన దేశంలోని బొంబాయిలో 65 సంవత్స రాల వృద్ధుడు జ్యోతింద్ర మిథానీ గత 40 సంవత్సరాల్లో 151సార్లు బ్లడ్ డొనేట్ చేసి రికార్డ్ సృష్టించాడు. వరల్డ్ బ్లడ్ డొనార్‌గా ఆస్ట్రేలియన్ జేమ్స్ హారిసన్(81 ఓఆలిత) 1,173 సార్లు రక్తదానం చేసి ప్రపంచ రికార్డ్ సృష్టించాడు.



**లాభాలు :** రక్తదానం చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎక్కువ రోజులు జీవన ప్రమాణాల్ని పెంపొందిచవచ్చు. అధిక బరువు పెరగరు. బరువు తగ్గుతారు. శరీరంలోని లివర్, స్ప్లీన్, గుండె, కిడ్నీ వంటి అవయవలు ఆరోగ్యంగా ఉంటాయి. శరీరంలో ఐరన్ లెవల్స్ పెరగడం వల్ల రక్తహీనత వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవు. రక్త దానం వల్ల హార్ట్ ఎటాక్స్, కేన్సర్ వ్యాధులు దరిచేరవు. డిస్‌పోజబుల్ నిడిల్స్ ఉపయోగించడం వల్ల ఇన్ఫెక్షన్స్ దరి చేరవు. 4-6 వారాలకంతా రక్తం రికవరీ అవుతుంది. ఎర్ర రక్త కణాల జీవిత కాలం 120 రోజులే కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా రక్త దానం చేయవచ్చు. రక్తదానం ఇచ్చిన తర్వాత 6-8 గంటల విశ్రాంతి అవసరం. ఎందుకంటే కొందరిలో ఫిజకల్ వీక్‌నెస్, నొప్పి, కళ్ళు తిరిగినట్లుండడం. వికారం, వాంతి వచ్చినట్లుండడం వంటి లక్షణాలుంటాయి. ఎనరీ జరావడానికి ఐరన్ ఉన్న ఆహారాన్ని, పండ్లు, పండ్ల రసాలు, సులభం గా జీర్ణమైన ఆహా రాన్ని తీసుకో వచ్చు. అపరిశుభ్రమైన, అన్‌హెల్తీ ఫుడ్స్, డ్రగ్స్, ఆల్కహాల్ తీసుకోరాదు. రక్తదానం ఇచ్చిన వెంటనే డీ హైడ్రేషన్ లేకుండా నీళ్ళు, గంజ పండ్ల రసాలు. జ్యూస్‌లు తీసుకోవచ్చు. వెంటనే ఎక్సర్‌సైజ్‌లు, అధిక పరిశ్రమ చేయరాదు. ఇన్సులిన్ పేషంట్స్, ఎయిడ్స్, డ్రగ్స్, స్టేరాయిడ్స్, జెనిటిక్, దీర్ఘకాలిక రోగులు రక్తదానం చేయరాదు. ప్రపంచ వ్యాప్తంగా 2% నుంచి 5% మంది రక్తదాతలున్నారు. నేషనల్ లెవల్స్‌లో త్రిపు, తమిళనాడు, వెస్ట్‌బెంగాల్, మహారాష్ట్రలో 93%, తక్కువగా 2% మణిపూర్‌లో వాలంటీ బ్లడ్ డొనార్స్ ఉన్నారు. రోగుల ఆరోగ్య సంరక్షణ,జీవన సరళి మెరుగుపర్చడమే ప్రపంచ రక్తదాతల దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ❑

# వాగ్భూషణం

ఆధ్యాత్మికం

నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది అన్నది నానుడి. ఒంటరిగా ఉన్నప్పుడు ఆలోచనల్నీ, నలుగురిలో ఉన్నప్పుడు నాలుకను అదుపులో ఉంచుకోగలిగితే మన జీవితం అదుపు తప్పకుండా ఉంటుంది. నోటిని అదుపులో పెట్టుకుని అందరితో మర్యాదగా మాట్లాడుతూ పద్ధతిగా నడుచుకుంటూ ఉంటే ఎక్కడైనా, ఎప్పుడైనా మంచే జరుగుతుంది. చెడు మాటలు మాట్లాడకు, తథాస్తు దేవతలుంటారన్నది అందుకే. మంగళకరమైన మాట తీరు మానవుడు సంస్కారానికి గీటురాయి. మితంగా, హితంగా మాట్లాడాలి. మానవుడుకి గౌరవం తెచ్చేవి ఇవే అనేవారు గాంధీజీ. మంచి మాట ద్వారానే లోకాన్ని గెలుచుకోగలం అప్రియమైన మాటల వలనే మానవ సంబాంధాలు క్షీణిస్తాయి. కుటుంబాలు దూరమౌతాయి ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ మాట్లాడుతూ ఉండాలి. మధుర భాషణం వల్ల మర్యాద లభిస్తుంది. మాట విలు అమూల్యం అనంతరం, చెడిపోవడం, బాగుపడడం రెండూ సంభవం.. మనసులను ఆహ్లాద పరిచే లేక దుఖభరితం చేసే శక్తివంతమైన ఆయుధం మాట. ఇతరులకు మనం చేయగలిగే ఒకే ఒక సహాయం ముఖం నిండా చిరునవ్వు అనే ఆభరణాన్ని ధరించి వారికి స్వాంతన కలిగించేలా ఒక చల్లని మాట మాట్లాడడం. దీని వలన అందరికి భయాందోళనలు తగ్గి మనస్సులో ఆహ్లాదం కలుగుతుందని శాస్త్ర వాక్యం. అందుకే మధుర భాషణం అనేది మానవులకు వుండాల్సిన సుగుణం అని పెద్దలు చెబుతారు. అవతలి వారు ఎంత ధుమ ధుమలాడుతున్నా, అసహనంతో అరుస్తున్నా, మాటకు మాట బదులు చెప్పకుండా, చిరునవ్వుతో ఆఖరున ఒక మంచి మాట మాట్లాడి చూడండి. ఎదుటివాడి మనసును గాయపరచేలా మాట్లాడటం. హింస కిందకే వస్తుందని ఉపనిషత్తులు పేర్కొన్నాయి. మనం ఎదుటివారి పలుకరిస్తే పండు వెన్నెల కురిసినట్లుండాలి. ఎపుడు ఎక్కడ మాట్లాడినా అది ప్రియంగా మాట్లాడాలని భారతం కూడా చెబుతుంది. మాట మనిషి విలువను పెంచుతుంది. మంచిమనిషిగా కీర్తి తెచ్చుకోవాలంటే మంచి మాటే దానికి మార్గగామి. ప్రాణం పోయినా ఫరవాలేదు. కానీ ఇచ్చిన మాటను తప్పదని ఆవు పులి కథమనకు చెబుతుంది. తారాహారాలు, సుగంధ జలాభిషేకాలు, ఇతర భూషణాలన్నీ నశించవచ్చు కానీ వాక్కు నశించదు. వ్యక్తిని ఎల్లప్పుడు అలంకరించి ఉండే భూషణం వాక్కు మాత్రమే అందుకే 'వాగ్భూణం భూషణం' అన్నారు.

- సి.హెచ్. ప్రతాప్

చెలి చిట్కా

వంకాయరంగు..కూర పూర్తయ్యేసరికి మారిపోతుంది. అలా కాకూడదంటే రెండు చుక్కల నిమ్మరసం పిండండి. రంగు మారదు, అదనపు రుచి కూడా.



# చిన్నారులు పాఠశాలకువెళుతుంటే..

కొందరు పిల్లలు స్కూల్‌కు ఉత్సాహంగా బయలుదేరితే, కొందరు మాత్రం రోజూ మానేస్తానంటారు. ఇలాంటి వారి విషయంలో ఏం చేయాలో నిపుణులు చెబుతున్నారిలా..

రోజూ నిర్ణీత సమయానికి నిద్రలేపాలి. వారు ఉత్సాహంగా లేవాలంటే రాత్రుళ్లు త్వరగా నిద్రపోయేలా చూడాలి. క్రమశిక్షణగా వారి పనులను వారే చేసుకునేలా అలవాటు చేయాలి. ఆలస్యంగా నిద్రలేవడంతో హోంవర్క్ పూర్తికాదు. దీంతో హడావుడిగా స్కూల్‌కు వెళుతూ ఆల్పాహారం తీసుకోరు. ఇది వారి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. ఎంత త్వరగా నిద్రలేస్తే అంత ప్రశాంతంగా పనులన్నీ పూర్తి చేసుకోవచ్చని పిల్లలకు అవగాహన కలిగించాలి. అల్పాహారం వల్ల ప్రయోజనాలు చెప్పాలి. అలాకాక ఉదయం నుంచి కోప్పడి, దండించడం, ఇలాగైతే చదువు మానిపించేస్తా అంటూ మాట్లాడకూడదు. ఇది వారి లేత మనసుల్లో ఆందోళన ఒత్తిడిని పెంచుతాయి. వారి శారీరక, మానసిక ఎదుగుదల ప్రభావితమవుతుంది. చదువులో వెనకబడతారు.

**ఫోన్‌లో..** సెలవుల్లో పిల్లలెక్కువగా ఫోన్ లేదా టివికి అలవాటుపడి ఉంటారు. ఇప్పుడు ఆకస్మాత్తుగా వాటి నుంచి దూరంగా ఉంచడానికి ప్రయత్నించినా అది చెడు ప్రభావం చూపుతుంది. ఈ అలవాటును క్రమేపీ తగ్గించాలి. స్కూల్‌నుంచి వచ్చాక పిల్లలకు నిర్ణీత సమయాన్ని కేటాయించి ఫోన్ లేదా టివికి అనుమతించాలి. ఆ తర్వాత హోంవర్క్ పూర్తి చేయాలనే నిబంధన ఉంచాలి. స్నేహితులతో కాసేపు ఆడుకునేలా ప్రోత్సహిస్తే, క్రమేపీ స్క్రీన్‌కు దూరమవుతారు. నిద్రపోయే ముందు ఆ రోజు పాఠశాలలో జరిగిన విశేషాలు, పాఠ్యాంశాల గుఇరంచి అడగాలి. వారు చెప్పే ప్రతి విషయాన్నీ శ్రద్ధగా వినాలి. పాఠాలు అర్థమవు తున్నా యో లేదో తెలుసుకోవాలి. కొత్త స్నేహితుల గురించి చెప్ప మనాలి. ఇవన్నీ వారిలో ఉత్సాహాన్ని నింపుతాయి. చదువుపై ఆసక్తిని పెంచుతాయి. అంఏకాక వారానికొకసారి తరగతి ఉపాధ్యాయులను కలిసి పిల్లల ప్రవర్తన, చదువు గురించి వివరాలు సేకరించాలి. అలాగే పిల్లల సమస్యలనూ వారికి చెప్పాలి. ❑




# వ్యాయామంతో మేలు

**స్పాట్ జాగింగ్..** జాగింగ్ తెలుసు కదా! దాన్ని ఒకే ప్రదేశంలో నిల్చొని చేయడమన్న మాట. కాళ్లతోపాటు చేతులనీ కదపాలి. దీన్ని అరగంట చేస్తే 215 కేలరీలు కరుగుతాయట.

**యోగా..** దీంతో శరీరంతోపాటు మానసిక ఆరోగ్యం అదనం. శరీరమూ ఫ్లెక్సిబుల్‌గా తయారవుతుంది. పైగా ఇంట్లోనే చేయొచ్చు. ప్రాణాయామం, సూర్య నమస్కారాలను ప్రయత్నించండి. ఆరోగ్యం, రోజంతా ఉల్లాసం.

**స్ట్రెంత్ ట్రైనింగ్..** రెండు లీటర్ వాటర్ బాటిళ్లను నీటితో నింపేయండి. రెండు చేతుల్లో వాటిని పైకి ఎత్తి ఉంచండి. కుర్చీలో కూర్చున్నట్లుగా ఉండి రెండు చేతులతో రెండు బాటిళ్లను కాళ్లపై పెట్టకుండా 30 సెకన్ల పాటు ఉండండి. ఇవీ ఎముకల్నీ దృఢపరిచేవే! రోజు మొత్తంలో ఎప్పుడు వీలు కుదిరినా చేస్తుంటే 200 కేలరీల వరకూ ఖర్చు అవుతాయట.



**ప్లాంక్ :** బోర్లా పడుకోవాలి. మోచేతులు, అరి కాళ్లను ఆధారంగా చేసుకొని శరీరం మొత్తాన్నీ పైకి లేపి ఉంచాలి. 30 సెకన్లు అలా ఉండటానికి ప్రయత్నించాలి. ఓ పది సెట్లు చేయాలి! రోజులు గడిచేకొద్దీ సమయాన్ని క్రమంగా పెంచుకుంటూ వెళితే సరి. 100 కేలరీలు కరుగుతాయి. అదనంగా పొట్ట వద్ద కొవ్వు కరుగుతుంది. వెన్నెముక గట్టి పడతుంది.

**తాడాట :** ఎముకలకే కాదు.. గుండె ఆరోగ్యానికీ ఇది మేలంటారు నిపుణులు. పిరుదులు, నడము దగ్గర పేరుకున్న కొవ్వునీ కరిగించేస్తుంది. 30 నిమిషాలు చేస్తే 280 కేలరీలు దూరం చేసుకోవచ్చు. ❑



## సుడిగాడు దీపక్‌హుడా!

**ముంబై:** అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించి ఆరునెలలు మాత్రమే గడిచినా దీపక్ హుడా తన పేరిట అరుదైన రికార్డుసాధించాడు. ఇప్పటివరకూ 16 మ్యాచ్‌లు ఆడాడు. అందులో ఏడు వన్డేలు, తొమ్మిది టి20లున్నాయి. దీపక్ హుడా ఆడిన అన్ని మ్యాచ్‌లోను టీమిండియా విజయం సాధించింది. హుడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసినప్పటినుంచి ఒక్కమ్యాచ్‌లోను భారత్ ఓటమి చవిచూడలేదు. తాను ఆడిన 16 మ్యాచ్‌ల్లోను జట్టు గెలవడంతో అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో దీపక్ హుడా అరుదైన రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు రొమేనియా క్రికెటర్ సాత్విక్ నదిగొట్ల అరంగేట్రంచేసిన తర్వాత వరుసగా 15మ్యాచ్‌ల్లో ఆ జట్టు విజయం సాధించింది. దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాడు డేవిడ్ మిల్లర్ 13, రొమేనియా క్రికెటర్‌శంతను వశిష్ట్ 13కూడా ఈ జాబితాలో ఉన్నారు. ప్రస్తుతం దీపక్ హుడా జింబాబ్వేలోపర్యటిస్తున్న భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆగస్టు 27నుంచి ప్రారంభం అయ్యే ఆసియాకప్ టీమ్‌లోనూ చోటుసంపాదించాడు.

# రెండుమార్పులతో 3వ వన్డేకు టీమిండియా

## నేడు భారత్ వర్సెస్ జింబాబ్వే చివరి వన్డే




**హారారే:** జింబాబ్వేతో మూడు వన్డేలసిరీస్‌లో రెండుమ్యాచ్‌లు గెలిచి సిరీస్ కైవసంచేసుకున్న భారత్ మూడో వన్డేలో స్వల్పమార్పులుచేస్తున్నట్లు అంచనా. సోమవారం హారారేలోనే మూడోమ్యాచ్‌కూడా జరగనున్నది. కెఎల్‌రాహుల్ నాయకత్వంలోని టీమిండియా రెండుమార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. సిరీస్ భారత్ ఖాతాలోచేరడంతో ఈ మ్యాచ్‌లో సీనియర్‌ప్లేయర్ శిఖర్‌ధావన్‌తోపాటు యంగ్‌గన్ వుభమన్ గిల్‌కు రెస్ట్ ఇచ్చే అవకాశం ఉంది. వీరి స్థానాల్లో రుతురాజ్ గైక్వాడ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ రాహుల్‌త్రిపాఠిలకు తుదిజట్టులో అవకాశం కల్పించవచ్చని అంచనా. స్పోర్ట్స్ హెర్నియా, కరోనా ఇబ్బందులను అధిగమించిన కెఎల్‌రాహుల్ ఈ ఏడాది ఐపిఎల్ తర్వాత మళ్లీ మైదానంలోకి రాలేదు. జింబాబ్వేతో జరిగిన తొలి వన్డేలో బ్యాటింగ్ ఛాన్స్ రాలేదు. రెండో వన్డేలో ఒకే ఒక్కపరుగుచేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో ఆతడు ఫామ్‌లోకి వచ్చేందుకు మూడో వన్డే ఉపయోగించుకుంటాడని క్రికెట్ పండితులు చెపుతున్నారు.

ఆసియా కప్‌కోసం ప్రకటించిన టీమ్‌లోకూడా పాండ్యా ఉన్నాడు. తన తొలిమ్యాచ్‌లో భారత చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఆసియాకప్‌లో రోహిత్‌కు జోడీగా కెఎల్‌రాహుల్ ఓపెనింగ్‌చేస్తాడని చెపుతున్నారు. ఈనేపథ్యంలో సోమవారం జరిగే మూడో వన్డేలో రాహుల్‌రాణిస్తే పాక్‌తోజరిగే మ్యాచ్‌లో ఆత్మవిశ్వాసంతో టీమ్ బరిలోకి దిగుతుంది.

తొలివన్డేలో పది వికెట్లతో నెగ్గిన భారత్‌కు రెండో వన్డేలో మాత్రం జింబాబ్వేనుంచి గట్టి పోటీ ఎదురయింది. రెండో వన్డేలో తక్కువ స్కోరుకే ఆలౌట్ అయిన జింబాబ్వే బౌలింగ్‌లో మాత్రం టీమిండియాను వణికించింది.సంజూ శాంసన్ రాణించడంతో భారత్ ఆమ్యాచ్‌లో కష్టపడి నెగ్గింది. ఇషాన్‌కిషన్‌కూడా మూడోమ్యాచ్ కీలకం అవుతున్నది.

అంచనాలపరంగా టీమిండియా జట్టులో కెఎల్‌రాహుల్, శిఖర్‌ధావన్, ఛుభమన్‌గిల్; ఇషాన్‌కిషన్, దీపక్‌హుడా, సంజుశాంసన్, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, కుల్దీప్‌యాదవ్, ప్రసిద్,మహ్మద్ సిరాజ్‌లుంటారని చెపుతున్నారు. అయితే ధావన్, గిల్‌లకు రెస్ట్ ఇస్తేనే రుతురాజ్ గైక్వాడ్, రాహుల్‌త్రిపాఠిలకు ఛాన్స్ ఉంటుంది.



## ఆసియా కప్ టోర్నీకి శ్రీలంక జట్టు ఎంపిక

**కొలంబో:** యుఎఇ వేదికగా ఈనెల 27నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్‌కోసం 20 మందితో కూడినజట్టుని శ్రీలంక ఈరోజు ప్రకటించింది. ఈటీమ్‌కి కెప్టెన్‌గా దసున్ శనక ఎంపికయ్యాడు. సెప్టెంబరు 11 వరకూ జరగనున్న ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంకతోపాటు ఒక క్వాలిఫయర్‌టీమ్‌కూడా పోటీపడుతుంది. శ్రీలంక టీమ్‌లో కెప్టెన్‌గా దసున్‌శనక, దనుష్క గుణతిలక, నిశాంక, కుశాల్‌మెండిస్, చిరత అసలంక, భానుక రాజపక్సె, బండార, దనంజయ డిసిల్వా, వనిందు హసరంగ, మహీష్ తీక్షణ, జెఫ్రీ వాండర్‌సే, ప్రవీణ్ జయవిక్రమ, చమిక కరుణరత్నే, దిల్షన్ మధుశంక, మథీష్ పతీరణ, ఫెర్నాండో, దుష్మంత్ చమీరా, దినేశ్ చండీమాల్‌లు సభ్యులుగా ఎంపికయ్యారు. ఆసియాకప్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ అక్కడ నెలకొన్న ఆర్థిక రాజకీయ సంక్షోభం కారణంగా టోర్నీనియుఎఇకి ఆసియా క్రికెట్‌కౌన్సిల్ తరలించింది. ఆసియా కప్‌లో ఇప్పటివరకూ ఐదుసార్లు శ్రీలంక విజేతగా నిలిచింది. భారత్‌కూడా ఏడుసార్లు ఆసియా కప్ టైటిల్ గెలుపొందగా ఆ తర్వాతస్థానంలో శ్రీలంక ఉంది.

## నాకూతుళ్ల ఒత్తిడివల్లే బిబిఎల్ లీగ్‌లోకి ఎంట్రీ

### ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్



**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ బిగ్‌బాష్ లీగ్‌లోకి మళ్లీప్రవేశిస్తున్నాడు. తన కూతుళ్లు అడిగారని బిగ్‌బాష్ లీగ్‌లోకి వస్తున్నట్లుప్రకటించాడు. ఇందుకోసం సిడ్నీథండర్‌జట్టుతో మళ్లీ రెండేళ్ల ఒప్పందం చేసున్నాడు. ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు ఆతడిని సంప్రదించి చర్చలుజరపడంతో మళ్లీ డేవిడ్ వార్నర్ బిగ్‌బాష్ లీగ్ ఆడేందుకు సిద్ధం అయ్యాడు. ఆతడు ఐదు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. వార్నర్ థండర్‌జట్టుకు ప్రాతినిధ్యం ఇది మూడోసారి కావడం గమనార్హం. కెప్టెన్‌గా 2011:12లో ఒక్కమ్యాచ్, 2013:14లో ఒక్కమాచ్ మాత్రమే ఆడాడు. తొలిసారి మెల్‌బోర్న్‌స్టార్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 102 నాటౌట్‌గా నిలిచి సతానఆచూపించాడు. రెండోసారి సిడ్నీ సిక్సర్‌లపై 31 బంతుల్లో అర్థసెంచరీతో అలరించాడు. బిబిఎల్‌లీగ్‌లోకి రావాలన్న తన తపన వెనుక కుటుంబం ఒత్తిడి ఎక్కువ ఉందని, నా బిడ్డలిద్దరూ నేను బిబిఎల్‌లో ఆడితే చూసేందుకు ఇష్టపడతామని చెప్పారని, కుటుంబంతోకలిసి బిబిఎల్‌లో భాగం కావడం నాకు చాలా ఆనందం కలిగిస్తోందని వార్నర్ చెప్పాడు. బిబిఎల్‌కి తిరిగిరావాలనే తన నిర్ణయం ప్రభావితంచేసింది కూడా తన కుమార్తెలేనని చెప్పాడు.

### అతడి బౌన్సర్ ఎలా వస్తుందో

## అంతుచిక్కదు!

### హార్థిక్‌పై స్పిన్‌స్టార్ చాహల్ అంచనాలు



**ముంబయి:** భారత టి20 లీగ్‌సీజన్‌నుంచి బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణిస్తూ పేస్ ఆల్‌రౌండర్‌గా కీలకంగా మారిన టీమిండియా పేసర్ హార్థిక్ పాండ్య ఎదుగుదల అద్భుతంగా ఉందని స్పిన్నర్‌యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. దాదాపు రెండేళ్లపాటు హార్థిక్ గాయం కారణంగా బౌలింగ్‌చేయడానికి ఇబ్బందిపడ్డాడని, అయితే అవరోధాలను దాటుకుని మరీ టీమిండియా తురుపుముక్కగా నిలిచాడన్నాడు. హార్థిక్ పూర్తిస్థాయి ఆటగాడిగా మారిపోయాడని, కెరీర్‌ప్రారంభంలో ఏడోస్థానంలో బ్యాటింగ్ రావడమే చూశామని, ఎప్పుడైతే ముంబయినుంచి గుజరాత్‌ఫ్రాంఛైజీకి మారిపోయాడో తనలోని బ్యాటర్‌ను బయటకు తీసాడని ప్రశంసించాడు. టాపార్డర్‌లోనూ బ్యాటింగ్‌చేస్తానని నిరూపించాడని, క్రీజులో నిలదొక్కుకుని ఆడే బ్యాటర్‌ను అడ్డుకోవడం బౌలర్లకు చాలాకష్టమని, హార్థిక్ పాండ్య పూర్తిస్థాయి బ్యాటింగ్‌చేస్తే మాకు మరింత బలం చేకూరుతుందని అన్నాడు. టి20ల్లో ఆతడు పూర్తి కోటాను వేస్తున్నాడని, జట్టుకు ఎంతోప్రయోజనకరమని, చాలా వేగంగా బౌన్సర్ వేస్తాడని, స్క్వేర్‌పాయింట్‌నుంచి చూస్తే హార్థిక్ బౌన్సర్ బ్యాటర్‌ను మోసంచేసేలా ఉంటుందని, ఇలాంటివి చూసినప్పుడే గాయంనుంచి కోలుకున్నాక హార్థిక్ జట్టులోకి వచ్చేందుకు ఎంతకష్టపడ్డాడో తెలుస్తుందని చాహల్ అన్నాడు.

### యూనిఫైడ్ హెవీవెయిట్ బాక్సింగ్ ఛాంపియన్‌గా ఉక్రెయిన్ బాక్సర్

## ఉసిక్



**జెడ్డా:** ఉక్రెయిన్‌కు చెందిన హెవీవెయిట్ బాక్సర్ ఒలెక్జాండర్ ఉసిక్ మరోసారి యూనిఫైడ్ హెవీవెయిట్ టైటిల్ సాధించాడు. ఆదివారం జెడ్డాలోజరిగిన హోరాహోరీ మ్యాచ్‌లోబ్రిటన్‌కు చెందిన బాక్సర్ ఆంటోని జాషువాపై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. మ్యాచ్ న్యాయనిర్ణేతల అభిప్రాయం ప్రకారం విజేతగా నిలిచాడు. ఇద్దరు జడ్జిలు ఉసిక్‌పక్షాన నిర్ణయం ప్రకటించగా మరో జడ్జిమాత్రం జాషువా పక్షాన తీర్పు వెల్లడించారు. 12 రౌండ్లపాటుజరిగిన ఈప్రొఫెషనల్ బాక్సింగ్ ఫైట్‌లో విజయంతో ఉసిక్ డబ్ల్యుబిఎ, డబ్ల్యుబిఒ, ఐబిఎఫ్ వరల్డ్ హెవీ వెయిట్ టైటిల్స్ నిలబెట్టుకున్నాడు. మ్యాచ్ అనంతరం జాషువా ఆగ్రమం పట్టలేక ఉసిక్‌కు చెందిన రెండు టైటిల్ బెల్ట్‌లను రింగ్ బయటపడేయడం సంచలనం కలిగించింది. అనంతరం జాషువా రింగ్‌లో మాట్లాడుతూ ఉసిక్‌ను పొగడ్తలతో ముంచేసాడు. పరిస్థితులకు అనుగుణంగా ఉసిక్ మంచి పోరు చేసాడని అన్నాడు. తర్వాత ఉసిక్‌ను బాక్సింగ్‌పైనా, ఉక్రెయిన్ సంక్షోభం, కెరీర్‌పైనా అడిగి తెలుసుకున్నాడు. మరోవైపు ఛాంపియన్ ఉసిక్‌కూడా జాషువాను అభినందించాడు. ఈపోరాటం చరిత్రాత్మకమైనదని నన్ను ఓడించేందుకు ఎంతో తీవ్రంగాపోరాడాడని అన్నాడు. ఈ విజయం నా దేశానికి నా బృందానికి, ఉక్రెయిన్ సైన్యానికి అంకితం చేస్తున్నట్లు ఉసిక్ వెల్లడించాడు. ఉసిక్ ఇప్పటికే ఉక్రెయిన్ సైన్యంలో పనిచేసాడు. అప్పట్లో ఆటోమేటిక్ రైఫిల్ తీసకుని కీవ్ వీధుల్లో పెట్రోలింగ్‌కూడా నిర్వహించాడు.

# ఉత్పత్తి రంగానికి నిరంతర సవాళ్లే!

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఎగుమతి వృద్ధి కారణంగా గడచిన ఆర్థిక సంవత్సరం మంచి ఫలితాలను సాధించిన భారతీయ తయారీ రంగం ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రం కొంత వెనక్కి తగ్గే అవకాశాలున్నాయని ఇండియా రేటింగ్స్ అండ్



రిసెర్చ్ తన తాజా నివేదికలో పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో విదేశీ వాణిజ్య కార్యకలాపాల మందగమనం తమ తాజా అంచనాలకు కారణంగా పేర్కొంది. పారిశ్రామిక ఉత్పత్తి, వస్తువుల ఎగుమతులపై రూపొందిన ఈ నివేదికలోని కొన్ని అంశాలు పరిశీలిస్తే, 2021-22లో సరుకుల ఎగుమతుల్లో కనిపించిన అత్యుత్సాహం తయారీ విభాగాలకు తోడ్పాటును అందించింది. అయితే 2022-23లో ఇలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రతికూల ప్రభావం 2022-23 ఎగుమతుల ధోరణిపై ప్రతికూల ప్రభావం చూపే వీలుంది. యుద్ధం, ద్రవ్యోల్బణం వంటి ప్రతికూలతలతో మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటున్న అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల నుంచి డిమాండ్ తగ్గే వీలుంది. ఇది భారత్ ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. దీనికి తోడు చైనాలో కఠిన కొవిడ్-19 నియంత్రణ చర్యలు భారతదేశంలోని వివిధ ఉప రంగాలలో ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయి. ఆయా అంశాలు, ప్రపంచ సరఫరాల వ్యవస్థపై నిరంతరం ప్రతికూలతలు సృష్టించే వీలుంది. 2015-16 నుంచి 2017-2020 ఆర్థిక సంవత్సరాల మధ్య భారతదేశ సగటు వార్షిక సరకుల ఎగుమతులు 297.02 బిలియన్ డాలర్లు. 2018-19లో 330.08 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరగ్గా, 2021-22లో ఈ విలువ 421.89 బిలియన్ డాలర్లకు చేరింది. భారత్ ఎగుమతుల పెరుగుదల్లో తయారీ రంగం కీలక భాగస్వామిగా నిలిచింది. 2021-22లో ఎగుమతుల రంగం ఎంతో పటిష్ఠంగా కనిపించింది. ప్రాథమిక లోహాలు, వస్త్రాలు, ఫార్మాస్యూటికల్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో ఎంతో మెరుగదల కనిపించింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొంది. ఎగుమతులు జులైలో స్వల్ప స్థాయిలో 2.14 శాతం పెరిగి 36.27 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు 0.76 శాతం పడిపోయి 35.24 బిలియన్ డాలర్లుగా నమోదయినట్లు ఆగస్టు మొదట్లో వెలువడిన తొలి గణాంకాలు పేర్కొన్నాఇయ. అయితే తర్వాత వెలువడిన సవరిత గణాంకాలు కొంత ఊరట నిచ్చాయి.

## స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో జోష్

**ముంబై, ఆగస్టు 21:** స్టాక్ మార్కెట్లు ఏప్రిల్ నుంచి నష్టాలను చవిచూసి ఆగస్టులో గాడినపడ్డాయి. ఆగస్టులో ఇప్పటి వరకు రెండు సూచీలు 3.5 శాతం చొప్పున లాభపడ్డాయి. ఈవారం మార్కెట్లు సానుకూలంగా ముగిసాయి. అయితే శుక్రవారం జరిగిన కరెక్షన్ లాభాలను తగ్గించింది. బిఎస్ఇ మిడ్ క్యాప్, బిఎస్ఇ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు, బిఎస్ఇ-30, నిఫ్టీ 50 ఇండెక్స్‌లను అధిగమించాయని మార్కెట్ నిపుణులు తెలిపారు. చమురు ధరలు తగ్గడం, మొదటి త్రైమాసిక ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం, విదేశీ ఫండ్ ఫ్లోలు కూడా అనుకూలంగా మారడంతో మార్కెట్ సెంటిమెంట్ పెరిగిందని అన్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వారంలో రూ.3,128.96 కోట్ల ఈక్విటీలను కొను గోలు చేశారు. దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు 1,808.89 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, మిడ్‌క్యాప్ 0.81, లార్జ్‌క్యాప్ ఇండెక్స్ 0.65శాతం లాభపడ్డాయి. సెక్టోరల్‌లో బిఎస్ఇ పవర్ 3శాతం, టెలికం 2శాతం, బిఎస్ఇ కేపిటల్ గూడ్స్ ఇండెక్స్ 1.8శాతం చొప్పున పెరిగాయి. కమోడిటీలు ఒత్తిడిలో కొనసాగుతున్నందున బిఎస్ఇ



మెటల్ ఇండెక్స్ దాదాపు రెండు శాతం పడిపోయింది. ఆగస్టులో ఇప్పటి వరకు ఎఫ్ఐఐలు రూ.17,970.62 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. డిఐఐలు రూ.6,052.67 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఫోర్బ్స్ గోకాక్, రెప్కో హోమ్ ఫైనాన్స్, డిఎఫ్ఎం ఫుడ్స్, సంఘీ ఇండస్ట్రీస్, రానే హోల్డింగ్స్, వావా బిల్డింగ్స్, సహా 50 కంటే ఎక్కువ స్మాల్‌క్యాప్ స్టాక్‌లు మంచి వృద్ధిని నమోదు చేశాయి. యారీ డిజిటల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్, బ్రైట్‌కామ్ గ్రూప్, జులిలెంట్ ఇండస్ట్రీస్ అండ్ బ్యాంకో ప్రొడక్ట్స్ 10-61శాతం పెరిగాయి. మరోవైపు నవ్‌కర్ కార్పొరేషన్, వోల్టాంప్ ట్రాన్స్‌ఫార్మర్స్, హిమత్ సింకా సెయిడ్, గాయత్రీ ప్రాజెక్ట్స్, జాగ్రన్ ప్రకాశన్, టిసిఎన్ఎస్ క్లోతింగ్ కో, డిబి రియాల్టీ, ఐనాక్స్ లీజర్, పివిఆర్ 10-20 శాతం మధ్య నష్టపోయాయి. బ్రైట్‌కామ్ గ్రూప్ మద్దతుతో బిఎస్ఇ 500 ఇండెక్స్ 0.7శాతం పెరిగింది. హికాల్, అదానీ పవర్, ఇండియా బుల్స్ రియల్ ఎస్టేట్, గుజరాత్ ఆల్కలీస్ అండ్ కెమికల్స్, హ్యాపీయెస్ట్ మైండ్స్ టెక్నాలజీస్, హ్యాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్, వోకార్ట్, మిశ్రా ధాతు నిగమ్ వృద్ధి నమోదు చేసింది.

## ఎన్‌బిఎఫ్‌సిలతో బహుపరాక్

**ముంబై, ఆగస్టు 21:** కఠిన ద్రవ్యపరపతి విధానం బాటలో ఎకానమీ నడుస్తున్న నేపథ్యంలో బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి) తమ రుణ వ్యయం పెరగకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ బులిటెన్‌లో జారీఅయిన ఆర్టికల్ అభిప్రాయపడింది. ఆర్‌బిఐ అభిప్రాయాలుగా భావించాల్సిన పనిలేని ఈ ఆర్టికల్‌ను ఎన్‌బిఎఫ్‌సిలకు సంబంధించి పరిశోధనా విభాగంలో పనిచేస్తున్న వారు రూపొందించారు. వీరి అభి ప్రాయాల ప్రకారం, నాన్-బ్యాంకింగ్ రుణదాతలు




బలమైన మూలధన బఫర్‌లు, మొండి బకాయిలకు తగిన కేటాయింపులతో విస్తరణకు సిద్ధంగా ఉన్నారు. ఎకానమీ రికవరీ దారిలో ఉన్నప్పటికీ, ప్రస్తుత ఆర్థిక అనిశ్చితి ధోరణుల పట్ల అప్రమత్తంగా ఉండా ల్సిన అవసరం ఉంది. బకా ఎన్‌బిఎఫ్‌సిలు తమ విస్తరణకు వ్యాపార నమూనాలను మార్చుకుంటూ, డిజిటల్ మార్గాలను వినియోగించుకుంటున్నప్పటికీ చిన్నస్థాయి ఎన్‌బిఎఫ్‌సిలకు ఇది కొంత సవాలుగామారవచ్చు. ఆయాసంస్థలు సాంకేతిక సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 87 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 109 |
| విత్ స్కిన్ | (with skin) | 158 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 180 |

## వాణిజ్యం

## మహిళల కోసం ఎల్ఐసి నయా ప్లాన్


**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) దేశంలోని తన కస్టమర్ల కోసం ఎప్ప టికప్పుడు అద్భుతమైన ప్లాన్‌లను అందిస్తూనే ఉంటుంది. మహిళలను స్వావలం బనగా తీర్చిదిద్దేందుకు ఎల్ఐసిమరో పథకా న్ని ప్రవేశపెట్టింది. అదే ఎల్ఐసి ఆధార్ శిలాప్లాన్. ఎల్ఐసి ఈ పథకం కింద 8 నుంచి 55 యేళ్ల వయసు గల మహిళలు పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ఎల్ఐసిఆధార్ శిలా ప్లాన్ తన కస్టమర్లకు భద్రత, పొదుపు రెండింటినీ అందిస్తుంది. ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే ఆధార్ కార్డు తప్పనిసరి. మెచ్యూరిటీ సమయంలో పాలసీదారు డబ్బును పొందుతారు. ఈప్లాన్‌లో పాలసీదారు ఆమె మరణం తర్వాత కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తుంది ఎల్ఐసి. ఎల్ఐసి ఆధార్ శిలీ ప్లాన్ కింద రూ.7500, గరిష్ఠంగా రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పాలసీ మెచ్యూరిటీ వ్యవధికనిష్ఠంగా 10సంవత్సరాలు. గరిష్ఠంగా 20 సంవత్సరాలు. 8 నుంచి 55 సంవత్సరాల వయస్సుగల స్త్రీ ఎల్ఐసి ప్లాన్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ఠ మెచ్యూరిటీ వయసు 70 సంవత్సరాలు. అదే సమయంలో ఈ ప్లాన్ ప్రీమియం చెల్లింపు నెలవారీ, త్రైమాసికం, అర్ధ సంవత్సరం లేదా వార్షిక ప్రాతిపదికన ఎంచుకోవచ్చు.

## పోస్టాఫీస్‌కు వెళ్లకుండానే సేవింగ్స్ అకౌంట్ ఓపెన్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ పోస్టాఫీస్ బ్యాంకింగ్ సేవల ను అందిస్తోన్న విషయం విదితమే. ఖాతాదారుల కోసం రకరకాల ఆఫర్లను, ఇన్వెస్టిమెంట్ ప్లాన్స్ తీసుకొస్తోంది ఇండియా పోస్ట్ పేమెంట్స్‌బ్యాంకు. ఈ క్రమంలోనే వినియోగదారులను పెంచుకునే క్రమంలో టెక్నాలజీని కూడా వినియోగించుకుంటోంది. ఇంట్లోనే కూర్చొని పోస్ట్ పేమెంట్స్ బ్యాంకులో డిజిటల్ ఖాతా ఓపెన్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. స్మార్ట్‌ఫోన్‌లో ఒక్క యాప్‌తోనే బ్యాంకింగ్ సేవలను పొందే అవకాశం కనిపించింది. పోస్టాఫీస్‌లో ఎంతో ప్రాము ఖ్యత దక్కించుకున్న సుకన్య సమృద్ధి ఖాతా, పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వంటి పథకాలకు యాప్ ద్వారానే నగదు చెల్లించుకోవచ్చు. ముందుగా స్మార్ట్‌ఫక్షన్‌లో ఐపిపిబి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం యాప్ ఓపెన్ చేసిన తర్వాత 'ఓపెన్ అకౌంట్' పై క్లిక్ చేయాలి. తర్వాత పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్ వివరాలను ఎంటర్ చేయాలి. ఆధార్ కార్డ్‌తో లింక్ అయిన మొబైల్‌కు ఒటిపి వస్తుంది. దానిని ఎంటర్ చేయాలి.

## 37 లక్షల సేల్స్‌తో పిసి మార్కెట్ జోరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత్‌లో పర్సనల్ కంప్యూటర్స్ (పిసి) విపణి జోరు మీద ఉంది. ఏప్రిల్-జూన్‌లో 37 లక్షల యూనిట్ల డెస్క్‌టాప్స్, నోట్‌బుక్స్, వర్క్ స్టేషన్స్ అమ్ముడయ్యాయి. 2021తో పోలిస్తే ఇది 17.8శాతం అధికమని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) వెల్లడించింది. ఐడిసి ప్రకారం, మొత్తం విక్రయాల్లో 26లక్షల యూనిట్లతో నోట్‌బుక్స్ విభాగం తన హవాను కొనసాగిస్తోంది. అయితే గడచిన మూడు త్రైమాసికాల్లో నోట్‌బుక్స్ సగటున 30శాతం వృద్ధి చెందితే 2022 ఏప్రిల్-జూన్‌లో ఇది 7.3శాతానికే పరిమితం అయింది. 10 లక్షలకుపైగా డెస్క్‌టాప్స్ కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. ఒక మిలియన్ యూనిట్లు దాటడం వరుసగా ఇది రెండవ త్రైమాసికం. ప్రభుత్వ విభాగాల నుంచి ఆర్డర్లు రావడం ఈ స్థాయి అమ్మకాలకు కారణంగా చెప్పవచ్చు. డెస్క్‌టాప్ విక్రయాల విషయంలో గడచిన మూడు త్రైమాసికాలతో పోలిస్తే ఎంటర్‌ప్రైస్ విభాగం తక్కువగా 14.9 శాతం వృద్ధి చెందింది. చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల నుంచి ఆర్డర్లు రెండు త్రైమాసికాల కంటే తక్కువగా నమోదైంది.



అధిక ద్రవ్యోల్బణం, మాంద్యం భయం, డాలర్ ధర హెచ్చుతగ్గులు ముఖ్యంగా స్టార్టప్‌లలో పిసిల సేకరణను నెమ్మదించాయి. పెద్ద సంస్థలు ఆలస్యంగా కొనుగోలు చేస్తున్నాయి. రాబోయే ఆన్‌లైన్ బిగ్ సేల్స్ వినియోగదారుల విభాగంలో ఆశాకిరణంగా ఉండవచ్చు. అయితే వాణిజ్య విభాగంలో ప్రభుత్వ సంస్థల నుంచి బలమైన ఊపు, ఎంటర్‌ప్రైజెస్ నుంచి ఇప్పటికే ఉన్న ఆర్డర్లు సానుకూల అంశం. కొన్ని త్రైమాసికాలుగా ఆన్‌లైన్ అమ్మకాలు క్రమంగా తగ్గుతున్నాయి. ఆఫ్‌లైన్ స్టోర్లకు కస్టమర్ల రాక గణనీయంగా పెరుగుతోంది. పాఠశాలలు తెరవడం ప్రారంభించడంతో పిసి మార్కెట్ వృద్ధి తగ్గింది. తద్వారా రిమోట్ లెర్నింగ్ డిమాండ్ తగ్గిందని ఐడిసి ఇండియా పిసి డివైసెస్ సీనియర్ మార్కెట్ అనలిస్ట్ భరత్ షెనాయ్ తెలిపారు. పిసిల అమ్మకాల్లో హెచ్‌పి ముందంజలో ఉంది. ఏప్రిల్-జూన్ కాలంలో 30.8 శాతం మార్కెట్ వాటాతో 11.53 లక్షల యూనిట్లను ఈ సంస్థ విక్రయించింది. రెండవ స్థానంలో ఉన్న డెల్ వాటా 21.6శాతంగా ఉంది. ఈ కంపెనీ 8.07 లక్షల యూనిట్ల అమ్మకాలను సాధించింది. లెనోవో 19.6 శాతం వాటాతో 7.34 లక్షల యూనిట్లను విక్రయించింది. ఏసర్ గ్రూప్ 8.9శాతం వాటాతో 3.32 లక్షలు, ఆసస్ 6.1శాతం వాటాతో 4.86 లక్షల యూనిట్ల అమ్మకాలను సాధించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.